## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

مَاکَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنۡ رِّجَالِکُمۡ
وَلٰکِنۡ رَّسُوۡلَ اللّٰہِ وَخَاتَمَ النَّبِیّٖنَ ؕ
وَکَانَ اللّٰہُ بِکُلِّ شَیۡءٍ عَلِیۡمًا ﴿۴۱﴾

**అనువాదం:** ముహమ్మద్ మీ (వలెనున్న) పురుషులలో ఎవరికి తండ్రి కాదు. అతడు అల్లాహ్ ప్రవక్త, సందేశహరులందరిని ధృవపరచునట్టి వాడు. అల్లాహు సర్వజ్ఞుడు.

**(అహ్‌జాబ్:41)**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **10**

సంచిక : **26-27**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

**26 జూన్- 03 జులై 2025 క్రీ, శ. 26 ఎహసాన్ - 03 వఫా 1404 హి, శ.**

**29 జుల్ హజ్ 1446 - 07 ముహర్రం 1447 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**నేడు కూడ ఎవరైనా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినచో అతడు నిస్సందేహముగా సమాధిలో నుండి లేప బడుతాడు. మరియు అతనికి ఒక ఆధ్యాత్మిక జీవితం అందించబడుతుంది. కేవలం కల్పికముగా గాకుండా, నిజానికి సత్యనిదర్శన సంకేతాలతో అది బహిరంగముగానే కనిపిస్తుంది. పైగా దైవ సహాయం, దైవ శుభములు, పవిత్రమైన ఆత్మ, అద్భుతాలతో కూడిన సహకారాలు తోడుగా ఉంటాయి.**

**సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశం.**

ఒకవేళ ఈ మార్పులు, చేర్పులు కల్గినటు వంటి మరియు క్రైస్తవుల చేతిలో ఉన్నటు వంటి బైబిల్‌ను గూర్చి మౌనం వహిస్తూ అందులో ఉన్నటు వంటి ఈ వాక్యము అనగా " జీవితం మరియు ప్రళయము రెండు నేనే అని హజ్రత్ మసీహ్ ఖచ్చితముగా వాగ్దానం చేశాడు " ను సరైనదిగా భావించినా కూడ దానిని నుండి ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఎందుకనగా అధారం లేనటు వంటి ఇలాంటి వాగ్దానాలు ఎవరిపై కూడ ప్రాధాన్యతను కల్గియుండవు. ఒకవేళ ఏ మానవుడైన ఏదేని అద్భుతంను గూర్చి ఎలాంటి వాగ్దానం చేయకున్నను, అట్టి అద్భుతాన్ని చూపించినచో అతడు, వాగ్దానం చేసి అధారంను చూపించలేని వ్యక్తులందరి కంటే ఎన్నో రెట్లు గొప్పవాడు అవుతాడు. బైబిలు ఇచ్చు సాక్ష్యమును చూసినచో హజ్రత్ మసీహ్ వాగ్దానాలు ఇతరులకు చెందుతాయనే విషయాన్ని ప్రక్కకు పెట్టినచో చివరికి వారి శిష్యుల పరిస్థితులను చూసినచో ఒక విమర్శకుడి దృష్టిలో అవి ఆరోపణగానే మిగిలి పోవును. పైగా హజ్రత్ మసీహ్ స్వయముగా తమ శిష్యులను వాంచిత సమాధులలో విడిచి వెళ్ళారని నిరూపితమవుతుంది. మనం ఒకవేళ హజ్రత్ మసీహ్ వాగ్దానములను హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాగ్దానాలతో పోల్చి చూసినచో ఆ వాగ్దానం మరియు ఈ వాగ్దానంలలో అంధాకారం మరియు తేజస్సుకు ఉన్నంత వ్యత్యాసాన్ని మనం చూడవచ్చును. హజ్రత్ మసీహ్ వాగ్దానం నిరాధారముగా ఉన్నందున అది ఒక ఇరుకైన, అంధాకారపు గుంతలో పడిన దానితో సమానమై ఉండును. ఎలాంటి తేజస్సును అవి తమలో కల్గియుండవు. కాని మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాగ్దానం సూర్యుడి వలే ప్రకాశిస్తుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అశేష జీవితంపై కూడ ఒక గొప్ప ఆధారముగా నిలుస్తుంది. అనగా హుజూర్ (స) గారి అనుగ్రహపు చెలిమా ఇంకా కొనసాగుతూనే ఉంది. నేడు కూడ ఎవరైనా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినచో అతడు నిస్సందేహముగా సమాధిలో నుండి లేప బడుతాడు. మరియు అతనికి ఒక ఆధ్యాత్మిక జీవితం అందించబడుతుంది. కేవలం కల్పికముగా గాకుండా, నిజానికి సత్యనిదర్శన సంకేతాలతో అది బహిరంగముగానే కనిపిస్తుంది. పైగా దైవ సహాయం, దైవ శుభములు, పవిత్రమైన ఆత్మ, అద్భుతాలతో కూడిన సహకారాలు తోడుగా ఉంటాయి. అతడు ప్రపంచంలో ఉన్న మానవులందరిలో ఒక ప్రత్యేక మానవుడిగా మారిపోతుంటాడు. చివరికి అల్లాహ్ తాలా కూడ అతనితో సంభాషణల పరంపర కొనసాగిస్తుంటాడు. తన గోపత్యలను కూడ అతనిపై బహిర్గతం చేస్తాడు. తన విజ్ఞానంను, వివేకంను అతనికి అనుగ్రహిస్తాడు. తన ప్రేమాభిమానాల ప్రకాశవంతమైన సంకేతాలు బహిర్గతం చేస్తుంటాడు. తన సహాయ సహకారాలను అతనిపై అవతరింప జేస్తుంటాడు. తన శుభములను అతనిలో కల్పిస్తాడు. తన సంరక్షణ విశిష్టతకు అతనిని ప్రతిరూపంగా మార్చుతాడు. అతని నోటి నుండి వివేకత జాలువారుతుంది. అతని హృదయం నుండి విజ్ఞతతో కూడిన నూతనాంశాల చెలిమా బయలు పడుతుంది. కనుమరుగైన ఆంతర్యాలన్ని అతని ద్వారా వెలుగులోకి వస్తాయి. అల్లాహ్ తాలా అతనికి ఒక గొప్ప వైభవశక్తిని అనుగ్రహిస్తాడు. అతనికి అతి సమీపంనకు చేరుతాడు. ఫలితముగా అతడు దుఆల ఆమోదిత రూపంలో, ఆమోదిత దుఆ ప్రతిఫలములలో, వివేక వంతమైన విజయం రూపంలో, గోప్య ఆంతర్యాల వెలుగులలో, శుభముల అవతరణలో అందరి కంటే ఎక్కువగా, అందరిపై ఆధిక్యతను సాధిస్తాడు. ఈ క్రమంలోనే ఈ భవదీయుడు అల్లాహ్ తాలా నుండి అవతరింపబడి, ఈ ఆంశాలలోనే మరియు సత్యనిదర్శన బహిర్గతం కోసం కొన్ని వేలాది రిజిష్టర్ లేఖలను ఆసియా, ఐరోపా, అమెరికా కు చెందిన ప్రముఖుల పేర్లపై "ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండానే శాశ్వితమైన జీవితం లభిస్తుందని ఒకవేళ ఎవరైన వాగ్దానం చేసినచో వారు ఈ భవదీయుడితో పోటి పడవచ్చును. ఒకవేళ పోటి పడలేక పోవుచున్నచో కనీసం సత్యాన్వేషకుడిగా ఏకదాటిగా కురుస్తున్న శుభములను, సంకేతాలను, నిదర్శనాలను చూడడానికైన రావచ్చును" అని పంపాను. కాని ఎవరు కూడ స్వచ్ఛతతో, సత్యసంకల్పంతో ఇటువైపు కన్నెత్తి కూడ చూడలేదు. ఇలా వారు దూరం ఉంటూ " మేమందరం అంధాకారంలోనే పడి ఉన్నాము " అని నిరూపించారు. ప్రస్తుతం కొంత మంది, ముసల్మానులుగా పిలువబడే మా మత సోదరులు, నిజానికి వారు ఈ తేజస్సును వ్యతిరేకిస్తున్నారు, తిరస్కరిస్తున్నారు. స్వచ్ఛమైన మనస్సుతో నా వద్దకు రాకుండానే వారు నన్ను ధర్మభ్రష్టుడని ప్రచారం చేయడానికి సిద్ధమైనారు. వీరు ఇలా వ్యవహరించడానికి గల ముఖ్య కారణం వారి అంధత్వం, లోభితనం, తీవ్రమైన అసూయ. ఇలాంటి వారు ఇస్లాంలో ఉ ండడం వలన వారు ఇస్లాం నిందించబడుటకు కారకులు కాజాలరు. ఇలాంటి వారిని గూర్చి వారు ఆధ్యాత్మిక జబ్బుల నుండి ఎందుకు స్వస్థత పొందలేక పోతున్నారు, వారు సమాధుల నుండి ఎందుకు బయటికి రాలేక పోతున్నారు అని ఆరోపణలు చేయకూడదు. ఎందుకనగా ఒకవేళ ఎవరైన సూర్యకిరణాలు తన ఇంట్లోకి ప్రవేశించ కూడదని తమ తలపులను, ద్వారాలను అన్నింటిని మూసివేసి అంధాకారంలో కూర్చున్నచో, ఫలితముగా అతని ఇంట్లోకి సూర్యకిరణాలు చేరకున్నచో ఇందులో సూర్యుని తప్పిదమేముంటుంది. నిజానికి అలా మూసివేసినందుకు ఇది అతని తప్పిదము. వీటి అన్నింటిని ప్రక్కకు పెట్టినచో, ఒకవేళ ఈ ముసల్మానులు వాస్తవికత నుండి ఎంతో దూరంలో పడి ఉన్నా, ముసుగులో ఉన్నా చివరికి వీరందరు బహిరంగముగా ఏకేశ్వరత్వం పై నిలబడి ఉన్నారు. ఏ మానవున్ని కూడ దేవుడిగా స్వీకరించరు. వారు ఏకేశ్వరత్వపు శుభముల వలన తమలో తేజస్సును కల్గి యున్నారు. వారిలో ఎంతో కొంత జీవితపు ఆనవాళ్ళు మిగిలి ఉన్నాయి. అందువలన వారు పూర్తిగా మరణించారని మనం చెప్పలేము. కాని భయంకరమైన స్థితిలో ఉన్నారని చెప్పవచ్చును. ఒకవేళ ఏ క్రైస్తవుడైనా, హైందవుడైనా మా నుండి ముఖమును త్రిప్పుకొని, ఇలాంటి ఆరోపణలు చేసినచో అతడు తీవ్రమైన అసూయపరుడు, అవివేకుడు అనబడుతాడు. తోటలో ముళ్ళ చెట్టు ఉండడం కూడ తప్పనిసరి. పూలు ఉన్నచోట ముళ్ళు కూడ ఉంటాయి. కాని వ్యతిరేక వర్గీయులలో కేవలం ముళ్ళ కంపలే కనిపిస్తుంటాయి. మసీహ్ (అ) ఆధ్యాత్మిక ప్రళయం అని, మసీహ్‌లో లీనమై మేము పునర్జీవనం పొందామని పేర్కొనడం నిజంగా మూర్ఖత్వమే అవుతుంది. కావున క్రైస్తవ సోదరులారా! బాగా గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, మసీహ్ అలైహిస్సలాం ప్రళయం అనడానికి సరైన ఆధారమే లేదు. క్రైస్తవులు పునర్జీవనమే పొందలేదు. అందరు మృతులుగానే, అత్యంత అధమ స్థాయి మృతులుగా ఇరుకైన, చీకటిమయమైన సమాధులలో పడి ఉన్నారు. విగ్రహారాధనలో పడి ఉన్నారు. వారిలో విశ్వాసపు స్ఫూర్తిగాని, విశ్వాసపు స్ఫూర్తి శుభములు గాని లేవు. నిజానికి చూసినచో మానవ పూజను వ్యతిరేకించునట్టి అత్యంత అల్పస్థాయి దైవవిశ్వాసం కూడ వారిలో లేదు. ప్రతి ఒక్కరు తమ లాంటి ఒక బలహీనున్ని, నిస్సహాయుడిని సృష్టికర్తగా భావించుకొని అతనిని ఆరాధిస్తున్నారు.

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్, సంపుటి 5, పేజి 221-222)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## ఖత్మే నబువ్వత్ యొక్క వాస్తవికత

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాల ఆధారంగా.**

అల్లాహ్ తాలా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు ఆదేశించిరి. ముస్లిముల హృదయములు పరస్పరం **ఖులూబిహిం షత్తా** స్థితి ఏర్పడినప్పుడు, ముస్లిం మరో ముస్లిం గొంతు కోసినప్పుడు, ముస్లిం ఉలమాల వద్ద మార్గదర్శనము యున్నదని మార్గదర్శనము కొరకు ప్రజలు పోయినప్పుడు ఆ ఉలమాలు కూడ అల్లాహ్ తాలా నుండి దూరము చేయునటువంటి పనులలో నిమగ్నమై యుందురు. సామాన్య ప్రజల కంటే హీనమైన స్థితిలో వారుందురు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. **ఉలమాహుం షర్రు మిన్ తహతి అదీముస్సమాయి.** అనగా ఆకాశం క్రింద అతి నీచమైన ప్రాణులుగా ఉలమాలుందురు. ( అల్ జామియా షోఅబుల్ ఈమాన్ సంపుటి3, పుట 317-318, హదీస్ సంఖ్య 1763) ఎందుకనగా వారు కుట్రలు చేయుదురు. వారి నుండే కుట్రలు వెలువడును. ఈ స్థితిని వివరించుచూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ స్థితిలో ఇస్లాం సానుభూతి గల వారు నిరాశ చెందకూడదు. ఇటువంటి సమయంలో మసీహ్ మౌవూద్, మహ్దీ మవూద్ అవతరింతురు. వారు తమ యజమాని, విధేయతార్పుని సంపూర్ణ బానిసగా ముస్లిములకు కూడ, ముస్లిమేతరులకు కూడ ఇస్లాం నిజమైన బోధనను తెలుపును. ఇస్లాం అందమైన, ప్రకాశవంతమైన బోధనను ప్రపంచానికి తెలియజేయును. అనంతరం ఒకే సమాజముగా మార్చును.

ఒక సందర్భమున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మరే ప్రవక్త అవతరించనిచో ఈ సమాజంలో అబుబకర్ అందరి కన్న గొప్ప వ్యక్తి అగును.

(కంజీలుల్ ఆమాల్ సంపుటి 11, పుట 251 కితాబ్ ఫజాయిల్ వ జిక్‌రూ)

కావున వారు ప్రవక్తృత్వ ద్వారమును మూసివేయలేదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిధిని దాటి ఎవరు ప్రవక్తగా కాలేరు. మరే క్రొత్త శాసనము రాదు. మేము హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాంను మసీహ్ మహ్దీ స్థాయిలో ప్రవక్తగా నమ్మినచో వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ బానిసత్వంలోనే అని భావించుతూ నమ్ముతాము. గత విద్యావంతుల అభిప్రాయం కూడ ఇలాగే యుండెను.

కావున షా వలి ఉల్లా దిహల్వి గారు " తఫ్హీమాతే ఇలాయి" లో ఈ విధముగా వ్రాసిరి. " నాపై ప్రవక్తుత్వం అంతమొందించబడినది" అని తెల్పిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పదమునకు అర్థం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తరువాత ప్రజల కొరకు అల్లాహ్ సుబుహానహు వతాలా ఒక నూతన శాసనముతో మరొకరిని పంపించడని అర్థం. అంతేగాని పూర్తిగా పంపించడని కాదు. శాసనము లేకుండా అవతరించెదరు.

(తఫీమాతే ఇలాహి షా వలియుల్లా (రహ) సంపుటి 2, పుట 85)

ఆదే విధముగా హజ్రత్ ఆయిషా (ర) కూడ ఈ విషయంలో ఇట్లు తెల్పిరి: "హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబీయ్యాన్ అని ప్రచారం చేయుము, కాని వారి (స) తరువాత ప్రవక్త అవతరించడని ప్రచారం చేయకుము."

( దారుల్ మన్షూర్ సంపుటి 5, పుట 204 తఫ్సీర్ సూత అహజాబ్ )

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియీన్‌గా మనము విశ్వసించడం లేదనే ఆరోపణను ఖండిస్తూ వారు (అ) ఇట్లు తెల్పిరి:

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతము న్నబియీన్‌గా విశ్వసించడం లేదని నా పై, నా జమాఅత్‌పై నిందలు వేయుచున్నారు. ఇది ఎంతో ఘోరమైన ఆరోపణయని గుర్తుంచుకోవలెను. మేము ఎంతటి పటిష్ట విశ్వాసముతో, విజ్ఞానముతో, వివేకముతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియీన్‌గా విశ్వసిస్తున్నామో, నమ్ముచున్నామో అందులో ఒక లక్షవ వంతు కూడ వారు నమ్మరు, విశ్వసించరు. వారి కింత అవగాహనయే లేదు. ఖాతముల్ అన్బియాలోని ఖతమే నబువ్వత్‌లో గల వాస్తవమును, రహస్యమును వారు అసలే అర్థము చేసుకోలేరు. వారు కేవలం తమ తాత ముత్తాతలతో ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు. ఖత్మేనబువ్వత్ అనగా ఏమిటో కూడ తెలియదు. దానిని ఎందుకు విశ్వసించవలసి ఉంటుందో కూడ తెలియదు. కాని మేము సంపూర్ణ విశ్వాసముతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా విశ్వసించుచున్నామని అల్లాహ్ కు తెలియును. అల్లాహ్ తాలా ఖత్మేనబువ్వత్ వాస్తవికతను ఎంతగా మాపై బహిర్గతం చేసాడనగా, దాని విజ్ఞాన పానీయం మాకు త్రాగించబడెను. మేమొక ప్రత్యేక అభిరుచిని పొందుచున్నాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప మరెవ్వరు దాని అభిరుచిని అంచనా వేయలేరు."

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 342, ప్రచురణ 1985)**

కావున మమ్ములను ఖత్మే నబువ్వత్ వ్యతిరేకులుగా భావించువారు నిజముగా అంధులే. వారి హృదయములు ఖాళీగా యున్నవి. కేవలం నినాదాలు, కుట్రలు , కుతంత్రాలు, విధ్వంసము తప్ప మరేమియు వారి వద్ద లేదు. నేడు అహ్మదియ్య జమాఅత్ అందించుచున్న ఇస్లాం సందేశమును చూసినచో, హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం కొరకు చేసిన దుఆలతో కేవలం మసీహ్ మౌవూద్ జమాఅత్ మాత్రమే భాగ్యము పొందుతున్నదనుటకు పై నిదర్శనము సరిపోదా?.

ఖత్మే నబువ్వత్ వాస్తవమును తెలుపుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: సర్వోన్నత విశ్వాసి, అత్యుత్తమ జ్ఞాని, ప్రవక్తల నాయకులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా మనకు ప్రసాదించెను. సంపూర్ణ, మహాగొప్ప పుస్తకమును వారిపై అవతరింప జేసెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యాన్. వారిపై ప్రవక్తుత్వం అంతమైనదనగా ఎవరో గొంతు పిసికి అంతము చేసినట్లని దాని అర్థం కాదు. ఇలాంటి ముగింపు గర్వించదగినది కాదు. ఆ మహా ప్రవక్త పైన నబువ్వత్ ముగిసినదనగా వారి (స) పైన సహజ సిద్ధమైన విశిష్టతలన్నియు అంతమైనవని అర్థం. అనగా ఆదమ్ (అ) నుండి మరియమ్మ కుమారుడైన ఏసు వరకు వివిధ ప్రవక్తలకు ఒకరికి ఒకటి, మరొకరికి మరొకటిగా నొసంగబడిన విశిష్టతలన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో సమకూర్చబడినవి. కావున ఈ సహజ సిద్ధమైన విశిష్టతల వలన వారు ఖాతమున్నబియ్యాన్ అయినారు. ఇలాగే విభిన్న పుస్తకాలలో అవతరించిన సకల బోధనలు , ఆదేశములు , విజ్ఞానము లన్నియు పవిత్ర ఖురాన్‌పై అంతమైనవి. కావున పవిత్ర ఖుర్ఆన్ కూడ సర్వోన్నత గ్రంథముగా చెప్పుకోవచ్చును."

( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 341-342, ఎడిషన్ 1985)

ఎల్లప్పుడు సజీవుడై యుండు, జీవన యోగ్యుడైన ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారేనని, వారి (స) గౌరవ, మర్యాదలను గూర్చి తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి:

"బని ఇస్రాయీల్‌లో మిగిలిన యూదులు లేదా హజ్రత్ ఏసు క్రీస్తు ను దేవుని తరువాత దేవునిగా పిలుచుకునే క్రైస్తవులలో ఎవరైన ఈ సంకేతముల విషయంలో నాతో పోటీ పడుటకు సిద్ధముగా యున్నారా?. ఎవరు లేరని, ఒక్కరు కూడ లేరని నేను ఎలుగెత్తి చాటెదను. ఇది కేవలం మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి అధికారపు అద్భుతమైన శక్తికి ఇది నిదర్శనమే కదా!. ఎందుకనగా ఆధరనీయుడైన ఒక ప్రవక్త అద్భుతాలు, అతనిని అనుసరించే వారి హస్తముల ద్వారా బహిర్గతమైనప్పుడే అవి అసలైన అద్భుతాలుగా గుర్తించబడుతాయి. కావున నా ద్వార బహిర్గతమైన మహత్యములు, నా కాలంను గూర్చి చేయబడిన అత్యంత వైభవోపేతమైన భవిష్యవాణులన్నియు వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహత్యముల సజీవ సంకేతము. తాను అనుసరించే ప్రవక్త యొక్క దివ్యశక్తిని తనలో పొందుపర్చుకొని, ఇతరులకు ఛాలెంజ్ చేస్తూ ఆ అధరనీయ ప్రవక్త అద్భుతములను ప్రదర్శించు ఘనత నేడు మరే ప్రవక్తకు లభించలేదు. ఆ ఘనత కేవలం ఇస్లాంను స్థాపించిన మహా ప్రవక్తకే గలదు. కావున చిరకాలం కీర్తింపబడు సజీవ ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమేనని ఈ ఒక్క విషయము ద్వారనే తెలుస్తుంది. వారి పావనమైన ఆత్మ, దివ్య శక్తి వలన ప్రతి యుగంలో ఒక దైవ సంపన్నుడు అవతరించి దైవత్వపు నిదర్శనము నిచ్చును." **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 413-414, ఎడిషన్ 1985)**

**(24వ పేజీలో చదువుము)**

విషయ సూచిక:-


| విషయ సూచిక | పేజి |
|---|---|
| మల్ఫూజాత్ | 1 |
| ఖత్మే నబువ్వత్ యొక్క వాస్తవికత | 2 |
| జుమా ప్రసంగం | 3 |
| ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విశిష్ట సుగుణాలు | 9 |
| జుమా ప్రసంగం | 10 |
| ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర | 15 |
| హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స) ప్రవక్తల నాయకుడు | 20 |
| కుటుంబ జీవనం మరియు బాధ్యతలు, హక్కులు. | 22 |

# జుమా ప్రసంగము

**అల్లాహ్ తాలా ఇలా అన్నాడు. 'ఓ ఆదాము కుమారుడా!. నీ సంపదలను నా దగ్గర జమ చేయుము మరియు శాంతితో ఉండు. నిప్పు అంటుకునే భయం లేదు, నీటిలో మునిగిపోయే ప్రమాదం లేదు, లేదా దొంగలు దొంగిలించే భయం లేదు. నాకు అప్పగించబడిన మొత్తం సంపదను నీవు ఎక్కువగా కోరుకునే రోజున నేను నీకు ఇస్తాను.'"**

---

**అల్లాహ్ తాలా ప్రీతిని పొందడానికి ప్రయత్నించే నిజమైన విశ్వాసి, సత్కార్యముల అత్యున్నత ప్రమాణికాన్ని సాధించడానికి ప్రయత్నిస్తాడు. అతడిని అల్లాహ్ సామిప్యంనకు తీసుకువచ్చునట్టి అట్టి ప్రయత్నమును అతడు చేయవలెను.**

---

**వస్తవం ఏమిటనగా, తాత్కాలిక బాధలను భరించనంత వరకు శాశ్వితమైన ఆనందంను ఇచ్చునట్టి అల్లాహ్ యొక్క ప్రీతిని పొందలేము.**

---

**హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా అన్నారు, "ప్రతి ఉదయం ఇద్దరు దేవదూతలు స్వర్గం నుండి దిగివస్తారు, మరియు వారిలో ఒకరు, 'ఓ అల్లాహ్! నీ మార్గంలో ఖర్చు చేసే ఉదార వ్యక్తికి మరింత ప్రసాదించు మరియు వారి అడుగుజాడలను అనుసరించే వారిని జనింపజేయుము అని అంటారు. మరియు మరొకరు దేవదూత 'ఓ అల్లాహ్! పిసినారిని మరియు తన ధనమును దాచుకునే వారి ఆస్తులను నాశనం చేయుము' అని అంటారు."**

---

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక సందర్భాలలో ఆర్థిక త్యాగాలు చేయడం వైపు చాలా ఎక్కువగా ప్రోత్సహించేవారు.**

---

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తాలా నేను నీకు సంపదను అనుగ్రహిస్తాను అని వాగ్దానం చేశాడు. నేడు అదే విధముగా అనుగ్రహిస్తు వస్తున్నాడు. ఆ సంపదను ఎల్లప్పుడు సరైన మార్గంలో ఖర్చు చేయు భాగ్యమును జమాఅత్ సభ్యులకు కల్పించుగాకా!. సరైన విధముగా ఖర్చు చేయుదురు గాకా!. ఎన్నడు ఆ సంపదలో ఎలాంటి వృధా ఖర్చులు కాకుండా చూడును గాకా!.**

---

**అల్లాహ్ దయవల్ల, వక్ఫ్-ఎ-జాదిద్ యొక్క అరవై ఏడవ సంవత్సరం డిసెంబర్ 31న ముగిసింది మరియు ప్రపంచవ్యాప్తంగా అహ్మదీయ ముస్లిం సమాజం నుండి మొత్తం ఆర్థిక సహకారం 13,608,000, దాదాపు పద్నాలుగు మిలియన్ పౌండ్లు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 736,000 పెరుగుదల, అల్ హందులిల్లాహ్.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 జనవరి 2025, ( 03 సులహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

**లన్ తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్ వమా తున్‌ఫిఖూ మిన్ షైయిన్ ఫ ఇన్నల్లల్లాహ బిహి అలీమ్. (ఆలే ఇమ్రాన్:93)**

ఈ వచనం యొక్క అనువాదం ఇలా ఉంది: "మీరు ఇష్టపడే దాని నుండి ఖర్చు చేయకపోతే మీరు ఎన్నటికీ సద్గుణాన్ని పొందలేరు మరియు మీరు ఏది ఖర్చు చేసినా, దానిని గూర్చి అల్లాహ్‌కు బాగా తెలుసు."

'బిర్ర్' అనే పదం అద్భుతమైన మరియు పరిపూర్ణమైన సత్కార్యమును సూచిస్తుంది మరియు అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో చెప్పినట్లుగా, మీరు అల్లాహ్ ప్రసన్నతను పొందడానికి మీ విలువైన ఆస్తులను త్యాగస్ఫూర్తితో ఖర్చు చేయనంత వరకు మీరు పరిపూర్ణమైన సత్కార్యమైన ఫలమును పొందలేరు. కాబట్టి, అల్లాహ్ ప్రసన్నతను పొందడానికి మరియు అల్లాహ్‌కు దగ్గరగా తీసుకువెళ్లే ఆ ధర్మ ప్రమాణాలను పొందేందుకు నిరంతరం కృషి చేసేవాడు నిజమైన విశ్వాసి.

పవిత్ర ఖురాన్‌లో, అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందాలని మనకు అనేక సందర్భాలలో మరియు వివిధ పద్ధతులలో ఉద్బోధించబడింది. అనేక రకాల సత్కార్యముల ప్రస్తావన గలదు. అల్లాహ్ తాలా మార్గంలో మీ సంపదను ఖర్చు చేయడం కూడా ఒక సత్కార్యముగా పరిగణించబడుతుంది. ఈ వచనంలో కూడా, అల్లాహ్ ప్రసన్నత కొరకు ఖర్చు చేయడంను అతిగొప్ప సత్కార్యముగా పరిగణించ బడుతుంది. మీరు ప్రేమించే సంపద నుండి లేదా మీ విలువైన ఆస్తుల నుండి, సర్వశక్తిమంతుడైన దేవుని మార్గంలో ఖర్చు చేసినప్పుడు, అది గొప్ప పుణ్యంగా పరిగణించబడుతుంది అని అల్లాహ్ చెబుతున్నాడు. తన ఆనందాన్ని పొందడానికి చేసే ప్రతి పుణ్యకార్యానికి ప్రతిఫలం ఇస్తానని అల్లాహ్ చెప్పడంలో సందేహం లేదు. అయితే, మానవులకు సంపదపై ప్రేమ ఉంటుంది కాబట్టి, దీని వైపు ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరిగింది. అందువల్ల, అల్లాహ్ తాలా విశ్వాసం, సత్కార్యము మరియు త్యాగస్ఫూర్తి యొక్క అత్యున్నత ప్రమాణాలలో దీనిని ఒకటిగా పరిగణించాడు. అంటే అల్లాహ్ చెప్పినట్లుగా, మీరు ఇష్టపడేదాన్ని త్యాగం చేయడం. కావున మీరు ఇష్టపడే దాని నుండి అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసి, ఆయన సంతృప్తిని పొందడం కోసం త్యాగం చేయడం నిజమైన సత్యార్యమనబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని గూర్చి అనేక సందర్భాల్లో విశదీకరించారు. ఒక సందర్భంలో, వారు (అ) ఇలా పేర్కొన్నారు: "మీరు సంపదను ప్రేమించకూడదు." ఇది చాలా కష్టం, ముఖ్యంగా ప్రస్తుత యుగంలో. వారు (అ) ఇలా కొనసాగిస్తున్నారు: మీరు సంపదను ప్రేమించకూడదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా తెల్పుచున్నాడు: **లన్ తనాఆలుల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** . "'మీరు ఇష్టపడే దానిలో నుండి అల్లాహ్ మార్గంలో మీరు ఖర్చు చేయనంత వరకు మీరు ఎప్పటికీ సత్కార్యఫలమును పొందలేరు.'

ఒకవేళ నేటి పరిస్థితులను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటి పరిస్థితులతో పోల్చినట్లయితే, ప్రస్తుత పరిస్థితులను చూసినచో మనకు జాలి వేస్తుంది. ఎందుకంటే ఒకరి ప్రాణం కంటే ప్రియమైనది ఏదీ లేదు మరియు ఆ సమయంలో, (ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కాలంలో), సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో విశ్వాసులకు తమ ప్రణాలను త్యాగం చేయాల్సి వచ్చింది." మరల ఇలా చెబుతున్నారు: "మీలాగే, వారికి కూడా భార్యలు మరియు పిల్లలు ఉన్నారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాన్ని చాలా ప్రియమైనదిగా భావిస్తారు. అయినప్పటికీ, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో త్యాగాలు చేసే అవకాశం కోసం ఎల్లప్పుడూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉండేవారు."

మరల వారు (అ) ఇలా తెలిపారు. :"పనికిరానిది మరియు పని చేయని వాటిని ఖర్చు చేయడం ద్వారా ఎవరూ పుణ్యకార్యం చేశారని చెప్పుకోలేరు. ధార్మిక మార్గం చాలా ఇరుకైనది. కాబట్టి వ్యర్థమైన మరియు పనికిరాని వస్తువులను ఖర్చు చేయడం ద్వారా ఎవరూ దానిలోకి ప్రవేశించలేరని గుర్తుంచుకోండి. ఎందుకంటే దైవ గ్రంథములో ఇలా గలదు. **లన్ తనాఆలుల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా**

**తుహిబ్బూన్** ఎప్పటి వరకైతే మీకు ఇష్టమైన, మీకు ప్రియమైన వాటిని దైవ మార్గంలో ఖర్చు చేయరో అప్పటి వరకు మీరు సాన్నిహిత్యము, ప్రేమతత్వపు స్థాయి లభించదు. ఒకవేళ మీరు బాధలను భరించడానికి మరియు నిజమైన భక్తిని పొందడానికి సిద్ధంగా లేకుంటే, మీరు ఎలా విజయం సాధించగలరని ఆశించెదరు?" మరల వారు (అ) ఇలా తెలిపారు. " అనుచరులు ఏమీ చేయకుండానే ఈ స్థాయిని పొందారా? ప్రాపంచిక స్థానాన్ని పొందడానికి కూడా ఒకరు తమ వనరులను మరియు శ్రమను ఎంతగా ఖర్చు పెట్టాల్సి వస్తుందో చూడండి. అయినప్పటికీ ఈ సాధారణ స్థాయి ఖ్యాతి వలన నిజమైన శాంతి మరియు సంతృప్తి లభించదు. అలాంటప్పుడు నిజమైన శాంతి మరియు సంతృప్తిని ప్రసాదించే మరియు దేవుని ఆనందానికి సంకేతంగా ఉండే 'అల్లాహ్ వారి పట్ల చాలా సంతృప్తిగా ఉన్నాడు' అనే బిరుదును అంత సులభంగా ఎలా పొందగలం?" మరల వారు (అ) ఇలా తెలిపారు. "నిజం ఏమిటంటే, తాత్కాలిక కష్టాలను భరించనంత వరకు నిజమైన ఆనందానికి మూలమైన అల్లాహ్ ఆనందాన్ని పొందడం సాధ్యం కాదు. "

మరల ఇలా తెలిపారు. "అల్లాహ్‌ను మోసం చేయలేము. అల్లాహ్ ఆనందాన్ని పొందడానికి బాధను పట్టించుకోని వారు ధన్యులు, ఎందుకంటే తాత్కాలిక బాధ తర్వాత మాత్రమే విశ్వాసికి శాశ్వత ఆనందం మరియు శాశ్వత ఓదార్పు యొక్క కాంతి లభిస్తుంది." **(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ), వాల్యూమ్. 3, పేజీలు. 177-178)**

మరల ఇలా తెలిపారు. "ప్రపంచంలో, ప్రజలు సంపదపై అపారమైన ప్రేమను కలిగి ఉంటారు. అందుకే కలల వివరణ శాస్త్రానికి సంబంధించిన పుస్తకాలలో ఎవరైనా (కలలో) తమ హృదయాన్ని తీసి ఎవరికైనా ఇచ్చినట్లు చూస్తే, అది సంపదను సూచిస్తుందని వ్రాయబడింది. అందుకే, నిజమైన ధర్మం మరియు విశ్వాసాన్ని పొందడానికి, అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: **లన్ తనాఆలుల్ బిర్ర హత్తా తున్ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** అంటే, మీరు ఎక్కువగా ఇష్టపడేదాన్ని ఖర్చు చేయకపోతే మీరు నిజమైన ధర్మాన్ని ఎప్పటికీ పొందలేరు, ఎందుకంటే దేవుని సృష్టి పట్ల సానుభూతి మరియు మంచి వ్యవహార శైలిల అధిక భాగం సంపద ఖర్చుపై ఆధారపడి ఉంటుంది. మానవత్వం " అనగా తమ జాతి ప్రజలు " మరియు దేవుని ప్రాణుల పట్ల సానుభూతి అనేవి విశ్వాసం యొక్క రెండవ అంశం, అది లేకుండా ఒకరి విశ్వాసం సంపూర్ణం మరియు దృఢంగా ఉండదు. ఒక వ్యక్తి ఇతరుల కోసం త్యాగం చేయనంత వరకు, అతడు వారికి ఎలా ప్రయోజనం చేకూర్చగలడు?" ప్రయోజనం చేకూర్చడం కోసం త్యాగం చేయవలసి ఉంటుంది. "ఇతరులకు ప్రయోజనం చేకూర్చడం మరియు ఇతరులపై సానుభూతి చూపడం కొరకు తప్పకుండా త్యాగస్ఫూర్తి అవసరం. కావున ఇట్టి త్యాగం యొక్క మార్గదర్శనంకు చెందిన బోధనే **లన్ తనాఆలుల్ బిర్ర హత్తా తున్ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** అనే సూక్తిలో ఇవ్వబడింది. "కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో సంపదను ఖర్చు చేయడం అనేది మానవుని యొక్క మంచి స్వభావం మరియు ధర్మాన్ని నిర్ధారించడానికి ఒక ప్రమాణికం మరియు గీటురాయి."

మరల వారు (అ) ఇలా తెలిపారు: "అబూ బకర్ రజియల్లాహు తాలా జీవితంలో దైవ అంకిత స్ఫూర్తి యొక్క ప్రామాణికం, గీటురాయి ఎంతగొప్పగా ఉండేదనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అవసరాన్ని గూర్చి తెలియజేయగా, వారు రజి తమ సర్వస్వంను తీసుకొచ్చి సమర్పించడం జరిగింది. " **(మల్ఫూజత్ వాల్యూమ్. 2, పేజీలు 95-96, ఎడిషన్ 1984)** ఇంటి నుండి తన సంపద, సామాగ్రి మొత్తాన్ని తీసుకువచ్చారు.

మరల వారు (అ) సలహా ఇస్తూ ఇలా తెలిపారు. "సంపదపై ప్రేమను పెంచుకోవద్దు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: **లన్ తనాఆలుల్ బిర్ర హత్తా తున్ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** "అంటే, మీకు అత్యంత ప్రీతికరమైన సంపదను ఖర్చు చేయనంత దరకు మీరు ఎప్పటికీ సత్కార్య ఫలమును, (అంటే నిజమైన మరియు పరిపూర్ణమైన సత్కార్య ఫలము) పొందలేరు."

**(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ), వాల్యూమ్. 3, పేజీ. 180)**

నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, "బిర్" అనేది అత్యున్నతమైన మరియు పరిపూర్ణమైన దైవభక్తి. అందువల్ల, అహ్మదీయ జమాత్ సభ్యులు ఈ రోజు నిజంగా ఈ వాస్తవికతను అర్థం చేసుకున్నారు. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలతు వస్సలాం గారి శిక్షణ ప్రభావం ద్వారానే మనం ఈ రోజు వరకు త్యాగం యొక్క ప్రమాణాన్ని చూస్తున్నాము. ఇది సహచరులు స్థాపించిన ప్రమాణికం. దానిని మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కాలంలో హుజూర్ (స)కు అత్యంత సమీపంలో ఉన్నవారు, మరియు హుజూర్ (అ) గారి అనుచరులు ఇట్టి ప్రామాణికాన్ని స్థాపించారు. తరువాత, ఖిలాఫత్ యొక్క ప్రతి కాలంలో, ప్రతి సమయంలో మనము ఈ త్యాగాలను చూస్తూనే ఉన్నాము మరియు నేటికీ మనము ఈ త్యాగాలను చూస్తున్నాము.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆర్థిక త్యాగంనకు గొప్ప ప్రాధాన్యతనిచ్చారు మరియు హుజూర్ (స) సహచరులు దీనిని అర్థం చేసుకున్నారు మరియు దానిపై పూర్తిగా ఆచరించారు. ఒక కథనంలో హజ్రత్ ఇబ్న్ మసూద్ రజి ఇలా తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఇద్దరు వ్యక్తులను మినహాయించి మరెవరిపై కూడ అసూయ పడకూడదు. వారిలో ఒకరు అల్లాహ్ తన సంపదను అనుగ్రహించిన వ్యక్తి. మరియు అతను దానిని దైవ మార్గం ఖర్చు చేయును. రెండవ వ్యక్తి, అవగాహన, వివేకం, విజ్ఞానం మరియు అనుభవంను అల్లాహ్‌ను నుండి పొందిన వ్యక్తి, దాని సహాయంతో అతను ప్రజల మధ్య తీర్మాణాలు చేస్తుంటాడు మరియు ఇతరులకు బోధిస్తాడు." **(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-ఇల్మ్, హదీసులు 73)**

కాబట్టి, ఈ ప్రమాణికాన్ని స్థాపించడానికే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులకు సలహా ఇచ్చారు మరియు వాస్తవానికి ఇది స్థాపించబడింది. హజ్రత్ అబూ మసూద్ అన్సారీరా కథనంలో ఇలా ప్రస్తావించబడింది, "దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానం చేయమని మాకు సూచించినప్పుడల్లా, మాలో కొందరు మార్కెట్‌కి వెళ్లి, కొంత శ్రమ చేసి, ఆధాయంగా వారు ఒక ముద్ ధాన్యంను పొందేవారు. (ముద్ అనేది కొన్ని కిలోగ్రాములకు సమానమైన కొలత యూనిట్.) లేదా వారు సంపాదించినా దానిని, దానధర్మాలుగా ఇచ్చేవారు." దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన పథకంలో పాల్గొనానే మరియు తాము సంపాదించి అందులో పాలుపంచుకోవాలనే ఆకాంక్ష వారికి ఉండేది. అంతేగాని ఎవరినైనా అడిగి అందులో పాల్గొనేవారు కాదు. వారు కష్టపడి పనిచేసి, వచ్చిన డబ్బుతో పాల్గొనేవారు. కథకుడు మరల ఇలా తెలిపాడు. వారిలో కొంతమంది స్థితి ఎలా ఉందనగా, అల్లాహ్ వారి త్యాగాలకు ఎంతగా ప్రతిఫలమిచ్చాడనగా, వారి వద్ద లక్షలాది దిర్హామ్‌లు ఉన్నాయి. కూలిపని చేసి చందాలు చెల్లించిన వారు నేడు లక్షలాది రూపాయలకు యజమానులైనారు.

**(సహీ-బుఖారీ, కితాబ్ జ్జకాత్........ హదీస్ 1416)**

త్యాగం వల్ల కలిగే ఆశీర్వాదాలు ఇలా ఉంటాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు సూచించిన అతిగోప్యమైన అంశం ఇది. పవిత్ర ఖురాన్‌లో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు ఇలా ఆదేశించాడు. అనగా, మీకు ఇష్టమైన దానిలో నుండి మీరు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయండి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులను దానధర్మాలు చేయమని ప్రోత్సహించేవారని, సహచరులు తమ ఇళ్లలో ఉన్నవన్నీ తెచ్చి, వివిధ వస్తువులను కుప్పలుగా పోసేవారని కూడా కథనాలలో ప్రస్తావించబడింది.

కావున జమాఅత్ అవసరాల కోసం, ఆర్థిక విరాళాలు, ధనము మరియు వివిధ వస్తువులు అవసరం ఉంటుంది. ప్రవక్తల సమాజాలు ఎల్లప్పుడూ ఈ విషయాన్ని అర్థం చేసుకున్నాయి. అందుకే ప్రతి ఒక్కరు తమతమ స్థాయికి అనుగుణంగా త్యాగాలు చేశారు.

ఆర్థిక త్యాగం చేయడం వలన ఎంతటి అపారమైన ఆశీర్వాదాలు లభిస్తాయి? అనే ఆంశంను గూర్చి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ వదిన హజ్రత్ అస్మా రజికు ఒక సందర్భంలో ఇలా సలహా ఇచ్చారు, "అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తున్నప్పుడు లెక్కించవద్దు. అలా చేసినచో అల్లాహ్ తాలా కూడా తిరిగి లెక్కపెట్టియే ఇస్తాడు. మీ ధనపు మూటల మూతులను గట్టిగా కట్టివేసి లోభత్వంతో కూర్చోకండి పోకూడదు. అలా చేసినచో ఆ మూతులు అలాగే కట్టబడి ఉంటాయి. తమ సామర్థ్యం మేరకు బహిరంగంగా ఖర్చు చేయాలి మరియు అల్లాహ్‌పై నమ్మకం ఉంచాలి. అప్పుడే అల్లాహ్ కూడా ప్రతిఫలం ఇస్తూనే ఉంటాడు."

**(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ జ్జకాత్...... హదీస్ 1433)**

మరొక సందర్భంలో, దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా అన్నారు, "ప్రతి ఉదయం ఇద్దరు దేవదూతలు స్వర్గం నుండి దిగివస్తారు, మరియు వారిలో ఒకరు, 'ఓ అల్లాహ్! నీ మార్గంలో ఖర్చు చేసే ఉదార వ్యక్తికి మరింత ప్రసాదించు మరియు వారి అడుగుజాడలను అనుసరించే వారిని జనింపజేయుము అని అంటారు. మరియు మరొకరు దేవదూత 'ఓ అల్లాహ్! పిసినారిని మరియు తన ధనమును దాచుకునే వారి ఆస్తులను నాశనం చేయుము' అని అంటారు." **(సహీహ్ అల్-బుఖారీ, కితాబుజ్జకాత్ .... హదీస్ 1442)**

ఏదేమైనా, నేడు, ఈ విషయాన్ని అహ్మదీయులే అర్థం చేసుకున్నారు. ఇందుకు లెక్కలేనన్ని ఉదాహరణలు ఉన్నాయి మరియు వారితో అహ్మదీయత్ చరిత్రనిండి ఉంది. అల్లాహ్ మార్గంలో ఉదారంగా ఖర్చు చేసే వ్యక్తి యొక్క ప్రాముఖ్యత ప్రతి రోజు పెరుగుతూనే ఉంది.

ఒక వ్యక్తి ఇలా వ్రాశాడు "నా దగ్గర చాలా తక్కువ డబ్బు మాత్రమే ఉంది, దానితో నేను కొంత వ్యాపారం చేయబోతున్నాను. నేను కొన్ని ముఖ్యమైన వస్తువులను కొనవలసి వచ్చింది. నా పరిస్థితులు చాలా కష్టంగా ఉన్నాయి మరియు ఈ వ్యాపారాన్ని నిర్వహించడం సాధ్యమేనా లేదా అని నాకు తెలియడం లేదు. నా తండ్రి నాకు ఎంత డబ్బు ఉన్నా ముందు చందా ఇచ్చి అల్లాహ్ మార్గంలో త్యాగం చేయాలని చెప్పాడు. ఆ విధంగా, నేను దానిని చందాలో ఇచ్చాను, మరియు అల్లాహ్ నాకు గతంలో ఉన్న దానికంటే చాలా రెట్లు ఎక్కువ మొత్తాన్ని మంజూరు

చేసే ఆజ్ఞను అందుకున్న విధంగా సదుపాయాలను ప్రసాదించాడు. అప్పుడు, నేను వ్యాపారం చేయడం ప్రారంభించాను మరియు అల్లాహ్ దానిలో చాలా శుభములను కల్పించాడు. తద్వారా నేను లెక్కలేనంత సంపదను పొందడం ప్రారంభించాను."

ఆ విధంగా, ఈ యుగంలో కూడా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అంగీకరించిన మరియు అతని నిజమైన సేవకులుగా ఉన్న వారికి వారి విశ్వాసాన్ని పెంచడానికి అల్లాహ్ ఇలాంటి సంకేతాలను చూపుతూనే ఉన్నాడు.

అనేక సందర్భాలలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆర్థిక త్యాగం చేయడంపై గొప్ప ప్రాధాన్యతనిచ్చారు.

హజ్రత్ హసన్ రజి ఒక కథనమును తెలియజేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇది ఒక హదీసు-ఎ-ఖుద్సీ. అనగా అల్లాహ్ తాలాను ఆధారం చేసుకోని చెప్పినటు వంటి కథనము. అల్లాహ్ తాలా ఇలా అన్నాడు. 'ఓ ఆదాము కుమారుడా!. నీ సంపదలను నా దగ్గర జమ చేయు మరియు శాంతితో ఉండు. నిప్పు అంటుకునే భయం లేదు, నీటిలో మునిగిపోయే ప్రమాదం లేదు, లేదా దొంగలు దొంగిలించే భయం లేదు. నాకు అప్పగించబడిన మొత్తం సంపదను నీవు ఎక్కువగా కోరుకునే రోజున నేను నీకు ఇస్తాను.'" అనగా ఇది పరలోక జీవితాన్ని సూచిస్తుంది, మనిషికి ఎలా వ్యవహరించబడుతుంటాడో తెలియదు, లేదా అతని మంచి పనుల గురించి అతనికి తెలియదు. ఆ సమయంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా అంటాడు, "నేను మీ త్యాగాలకు ప్రతిఫలం ఇస్తాను మరియు దీని ద్వారా, మీరు క్షమాపణలను పొందుతారు." **(అల్-జామి లి షిఅబ్ అల్-ఇమాన్ లి అల్-బైహికి, వాల్యూమ్. 5, మక్తబా అల్-రుష్ద్, హదీసులు 3071, పేజీ. 45)**

ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ విశ్వాసితో చేసుకునే ఒప్పందం.

ఒక చోట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొంటున్నారు, "లోభితనం మరియు విశ్వాసం ఒకే హృదయంలో కలిసి ఉండలేవని నేను నిజంగా నమ్ముతున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను మనస్ఫూర్తిగా విశ్వసించే వ్యక్తి తన సంపదను తన డబ్బు పెట్టెలో దాచడానికే పరిమితం చేయడు, కానీ సర్వశక్తిమంతుడైన దేవుని అన్ని సంపదలను తనవిగా భావిస్తాడు. చీకటిని కాంతి ద్వారా తొలగించినట్లే లోభితనం వారి నుండి తొలగిపోతుంది (అంటే అతని నుండి లోభితనం తొలగిపోతుంది). **(మజ్మూ'ఆ-ఎ-ఇష్తిహారత్ 1989, సంపుటి 3, పేజీ. 498)**

మరొక చోట హుజూర్ (అ) ఇలా తెలిపారు: "సభ్యులు ఈ జమాఅత్‌కు అన్ని విధాలుగా సేవ చేయాలి. ఆర్థిక బాధ్యతలను నెరవేర్చడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండకూడదు. ఆలోచించండి, ఈ ప్రపంచంలో ఏ ఉద్యమం కూడా ఆర్థిక విరాళాలు లేకుండా ముందుకు సాగదు. మహా ప్రవక్త, ప్రవక్త మోషే, ప్రవక్త యేసు ఇలా ప్రతి ప్రవక్త కాలంలో నిధులు సేకరించబడ్డాయి. కాబట్టి, మన జమాత్ సభ్యులు కూడా దీనిని గుర్తుంచుకోవాలి. ప్రజలు ఏడాది పొడవునా క్రమం తప్పకుండా కనీస మొత్తాన్ని ఇచ్చినా, చాలా సాధించవచ్చు."

**(మల్ఫూజత్ 1984, వాల్యూమ్. 6, పేజీలు 38-39)**

ఈ విషయంలో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి అద్భుతమైన ఉదాహరణను గమనించండి. వారు ఏ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పిలుపు మేరకు ఆచరిస్తూ, హుజూర్ (అ) గారి దైవ కార్యమును నెరవేర్చడంలో త్యాగాలు చేశారో తెలుస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గురించి ఇలా రాశారు, "నేను అనుమతిస్తే, అతను తన ఆధ్యాత్మిక సహవాసం వలె - బాహ్యమైన సహవాసం యొక్క హక్కును నెరవేర్చడానికి మరియు ఎల్లప్పుడూ నా సహవాసంలో ఉండటానికి సిద్ధముగా ఉండేవారు." మరల ఇలా అన్నారు. "నేను వారు రాసిన కొన్ని లేఖల నుండి కొన్ని పంక్తులను ఉదాహరణగా చెబుతాను." హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి లేఖలు వ్రాసారు. ""నేను మీ లక్ష్యంలో త్యాగం చేయబడ్డాను. నా దగ్గర ఉన్నది నాది కాదు, అది మీది. ఓ గౌరవనీయ నాయకుడా మరియు మార్గదర్శి! నా మొత్తం సంపద మరియు ఆస్తి మత ప్రచారంలో వినియోగించబడితే, నేను నా అంతిమ లక్ష్యాన్ని సాధించానని నేను పూర్తి నిజాయితీతో వినయంగా సమర్పించుకుంటున్నాను. బరాహిన్-ఎ-అహ్మదియ్య కొనుగోలుదారులు పుస్తకం ప్రచురణలో జాప్యంపై ఆందోళన చెందుతుంటే (అంటే కొనుగోలుదారుల కొరత కారణంగా లేదా వారు ఆ మొత్తాన్ని చెల్లించకపోవడం వల్ల దానిని ప్రచురించడంలో సమస్య ఉంటే), మీరు నాకు అనుమతి ఇచ్చినచో ఆ ఖర్చు మొత్తాన్ని నేను నా తరుపున చెల్లిస్తాను. దీనిని ఒక చిన్న సేవగా భావిస్తాను. " వచ్చిన నగదును కూడ తిరిగి ఇచ్చివేయుదును. ఎంతో ఆవేదనతో వారు ఇలా వ్రాసారు. " దీనిని నేనొక అదృష్టముగా భావిస్తాను. " వాస్తవానికి వారు రజి ఇలా వ్రాసారు. " నా ఆకాంక్ష ఇది" హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఇలా విన్నవించుకున్నారు. " ....బరాహిన్ అహ్మదియ్య ముద్రణ ఖర్చులన్నింటినీ భరించడం నా కోరిక" **(ఇస్లాం విజయం,(ఫతహ్ ఇస్లాం) రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పేజీలు 35-36)**

ఇది హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి త్యాగం యొక్క ప్రమాణికం.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు గారు వక్ఫ్-ఎ-జాదిద్ మరియు తహ్రిక్-ఎ-జాదిద్ పథకాలను స్థాపించినప్పుడు, లెక్కలేనంత మంది పేదలు ముందుకు వచ్చి ఆర్థిక విరాళంగా చిన్న మొత్తాలను అందించడం ప్రారంభించారు. కొందరు కోళ్లను తెచ్చారు, మరికొందరు గుడ్లు తెచ్చారు. మరియు వారు, "మేము మా వద్ద ఉన్నవన్నీ త్యాగం చేసాము" అని అన్నారు. ఆ సమయంలో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఈ పేద ప్రజల త్యాగాల ఉదాహరణను ప్రస్తావిస్తూ, జమాత్‌లోని కొంతమంది పెద్దల ఉదాహరణను కూడా ఇచ్చేవారు.

దీనికి సంబంధించి, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి తమ శ్రీమతి హజ్రత్ ఉమ్మె నసీర్ రజి గారి తండ్రి అయిన హజ్రత్ డాక్టర్ ఖలీఫా రషీదుద్దీన్ సాహిబ్ రజి ఉదాహరణను తెలియజేశారు. ఈ విధంగా చూసినచో వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారికి తాతగారు అవుతారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాసారు. " వారు అనగా హజ్రత్ డాక్టర్ ఖలీఫా రషీదుద్దీన్ సాహిబ్ రజి గారు తన ఒక స్నేహితుడి నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దానంను గురించి విన్నప్పుడు, వెంటనే ఇలా అన్నాడు, "ఇంత గొప్ప వాగ్దానం చేయునట్టి వ్యక్తి అబద్ధాలకోరు కాడు." అంటే అతను ఎటువంటి ఆధారాలు కోరలేదు. ఈ వాగ్దానం చాలా గొప్పది, అతను వేరే రుజువును కోరలేదు మరియు అతను నిజంగా మసీహ్ మౌవూద్‌యే అని నేను అంగీకరిస్తాను అని అన్నారు. "అలా వారు త్వరలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి బైఅత్ చేశారు. హుజూర్ (అ) గారు వారి పేరును తమ 12 మంది శిష్యులలో ఒకరిగా వ్రాసుకున్నారు. వారు చేసిన ఆర్థిక విరాళాలు చాలా అధికం.. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వారికి ఒక వ్రాతపూర్వక ధృవీకరణ పత్రాన్ని ఇచ్చారు. అదేమనగా, మీరు ఇకపై జమాఅత్ కోసం ఆర్థిక త్యాగాలు చేయవలసిన అవసరం లేదు. అయినప్పటికీ, వారు ఆర్థిక త్యాగాలు చేస్తూనే ఉండేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఈ విధంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాస్తున్నారు, " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపై గురుదాస్‌పూర్‌లో ఒక కేసు కొనసాగుతున్న కాలం నాకు చాలా గుర్తున్నది. ఆ సమయంలో డబ్బుల అవసరం ఎక్కువగా ఉండెను. హుజూర్ (అ) కొంత మంది మిత్రులకు ఇలా వ్రాసారు. ప్రస్తుతం ఖర్చులు పెరుగుతున్నాయి. లంగర్ ఖానా ఇప్పుడు ఖాదియన్ మరియు గురుదాస్‌పూర్‌లలో కొనసాగుతుంది." గురుదాస్‌పూర్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉన్నందున, ప్రజలు అక్కడ కూడా వారిని సందర్శించడానికి వచ్చేవారు మరియు వారికి ఆహారం కూడా వడ్డించేవారు. మరల ఇలా వ్రాసారు. "ఇదియే కాకుండా కొనసాగుతున్న వ్యాజ్యాలకు కూడ ఖర్చులు ఉన్నాయి. కాబట్టి, మన స్నేహితులు ఆర్థిక విరాళాలు ఇవ్వడం (అంటే పెరుగుతున్న భారాన్ని తీర్చడానికి ఆర్థిక త్యాగాలు చేయడం) వైపు దృష్టి పెట్టాలి."అనగా ఖర్చుల కోసం చందాలు చెల్లించండి. " హుజూర్ (అ) గారి లేఖ డాక్టర్ సాహిబ్‌కు చేరినప్పుడు,అదే రోజున, డాక్టర్ సాహిబ్ దాదాపు 450 రూపాయల జీతం అందుకున్నాడు (ఆ రోజుల్లో ఇది గణనీయమైన మొత్తం). మరియు వారు వెంటనే మొత్తం నగదును హుజూర్ (అ) కు పంపించారు. డాక్టర్ సాహిబ్ స్నేహితుడు తమ ఇంటి అవసరాల కోసం కొంత డబ్బు తీసుకొని ఉంచుకోవాలని సలహా ఇచ్చాడు. అందుకు డాక్టర్ సాహిబ్ ఇలా సమాధానమిచ్చాడు, 'దేవుని మసీహ్ ధర్మం కొరకు సేవ చేయాల్సిన అవసరం ఉందని వ్రాస్తే, నేను ఆ డబ్బును వేరే ఖర్చుల కోసం ఎలా దాచుకోగలను?' అని సమాధానం ఇచ్చారు. డాక్టర్ సాహిబ్ ధర్మం కోసం ఆర్థిక త్యాగం చేయడానికి చాలా మక్కువ చూపించేవారు. అందుకే హుజూర్ (అ) గారు, ఇకపై మీరు మరిన్ని ఆర్థిక త్యాగాలు చేయవలసిన అవసరం లేదని చెప్పాల్సిన అవసరం ఉందని భావించారు." **(జల్సా సలానా ప్రసంగాలు 1926, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 9, పేజీ. 23)**

కాబట్టి, హుజూర్ (అ) సహచరులు చూపించిన ప్రకాశవంతమైన ఉదాహరణలు ఇవి. అప్పుడు, ప్రతి ఖిలాఫత్ యుగంలో కూడా ఇటువంటి ఉదాహరణలు కనిపిస్తాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితకాలం నాటి మరికొన్ని సంఘటనలను నేను పంచుకుంటాను. హజ్రత్ సూఫీ నబీ బక్ష్ ముహాజిర్ రజి ఖాదియన్ ఇలా తెలిపారు, "ఒకసారి నేను వార్షిక సమావేశానికి వచ్చినప్పుడు , హుజూర్ (అ) గారికి వ్యక్తిగతంగా ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను అని అభ్యర్థించాను. హుజూర్ (అ) నన్ను లోపలికి ప్రవేశించడానికి అనుమతించారు.

నేను లోపలికి వచ్చిన ద్వారం తెరిచి ఉంది, కాబట్టి మరికొందరు నన్ను లోపలికి అనుసరించారు. "నా తండ్రి గారు, నేను నా కుమారుడికి అద్భుతమైన ఉన్నత విద్యను అందించాను. కాని, కానీ ఉద్యోగంలో చేరినప్పటి నుండి మాకు ఎలాంటి సేవ చేయడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. వారి తండ్రిగారు ఆందోళనకు గురైనారు. (అతనికి మంచి విద్యను అందించినప్పటికీ, అతను వారికి ఆర్థికంగా సహాయం చేయడం లేదని అతని తండ్రి ఫిర్యాదు చేశాడు. అతను ఇలా అంటాడు :) నా తండ్రి నాకు మంచి విద్యను ఇచ్చినప్పటికీ నేను వారికి సహాయం చేయడం లేదని బాధపడుతున్నారని నేను హుజూర్ (అ)కు చెప్పాను మరియు నా భార్య కూడా 'చాలా మంచి అహ్మదీయుడివి. నా ఆభరణాలన్నీ ఈ కారణం చేత అమ్ముడయ్యాయి అని అంటుంది. అతను మన దగ్గర ఆభరాణాలను చందాగా చెల్లించేవాడు. బహుశా ఇంటి ఖర్చులను తీర్చడానికి, వారు ఆభరణాలను అమ్మవచ్చు లేదా ఏదైనా ప్రత్యేక అవసరం విషయంలో వారు ఆభరణాలను అమ్మవలసి వచ్చి ఉండవచ్చును. అతని భార్య ఫిర్యాదు చేస్తుంది. తండ్రి ఫిర్యాదు చేస్తున్నాడు, భార్య ఫిర్యాదు చేస్తున్నది. మరల వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇలా విన్నవించుకున్నారు. ఇప్పుడు నేను ఖాడియన్‌కు వచ్చాను, ఈ మిషన్ కోసం, వేలాది రూపాయలు త్యాగం చేసే తీవ్రమైన భక్తులు ఉన్నారని నేను చూస్తున్నాను." ఆ సర్వశక్తిమంతుడైన దేవుడు నా ఆదాయాన్ని రెట్టింపు లేదా మూడు రెట్లు పెంచి, నేను కూడా మీకు సేవ చేయగలిగేలా ప్రార్థించండి." తన కుటుంబ సభ్యుల ఫిర్యాదులను తెలియజేసిన తర్వాత, అతడు మరల ఇలా విన్నవించుకున్నాడు. "ఇతర ప్రజల త్యాగాల యొక్క ప్రకాశవంతమైన ఉదాహరణలను నేను చూసినప్పుడు, నా హృదయం దీనికంటే ఎక్కువ ఇవ్వడానికి ఆరాటపడుతుంది." ఆ తరువాత అతనిపై కరుణించాడు. అతనికి వేరే దేశంలో ఎక్కువ జీతంతో కొత్త ఉద్యోగం లభించింది. ఫలితంగా, అతను ఆర్థిక విరాళాలతో సహాయం చేయగలిగాడు మరియు అతని కుటుంబ అవసరాలను కూడా తీర్చగలిగాడు. **(రిజిస్టర్ రివాయత్ సహాబా, రిజిస్టర్ నంబర్ 15, రివాయత్ హజ్రత్ సూఫీ నబీ బక్ష్ సాహిబ్ రజి, పేజీ 105)**

ఆ పుణ్యాత్ములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆధ్యాత్మిక ప్రభావం ఫలితంగా, వారి యుగంలో, అది కూడా భౌతికవాద కాలంలో, అనేక త్యాగాలు చేశారు. మరియు నేడు, భౌతికవాదం మునుపటి కంటే ఎక్కువగా ఉన్న సమయంలో, మనం ఇప్పటికీ అలాంటి ఉదాహరణలను చూస్తున్నాము. ప్రజలు దేవుని మార్గంలో ఖర్చు చేస్తూనే ఉన్నారు. పేదలు త్యాగం చేసే విధానం, నేటికీ ఇందుకు ఉదాహరణలు. మనం చూస్తాము. కొన్నిసార్లు ఆఫ్రికా ప్రజలు వారి పరిస్థితులను గూర్చి వ్రాసి నాకు పంపుతారు. కానీ అంతకు ముందు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో పేద ప్రజల ఆదర్శప్రాయ ఉదాహరణలను నేను ప్రస్తావించుతాను.

హజ్రత్ ఖాజీ కమర్-ఉద్-దిన్ సాహిబ్ రజి గారు సాయిc దీవాన్ షా సాహిబ్ గురించి ఒక సంఘటనను ప్రస్తావించారు. వారు ఇలా తెలిపారు. "సాయిc సాహిబ్, నువ్వు ఖాడియన్ వెళ్ళడానికి ఏదైనా ప్రత్యేక కారణం ఉందా?" అని నేను అప్పుడప్పుడు అతనిని అడిగేవాడిని. అతను తరచుగా ఖాడియన్ ని సందర్శించేవాడు మరియు సాయిన్ సాహిబ్ గారు ఖాజీ సాహిబ్ గ్రామం దాటి వెళ్ళేవారు కాబట్టి, రాత్రి తన గ్రామంలోనే బస చేసేవాడు. సాయిన్ దీవాన్ షా నరోవాల్ నివాసి అని, ఖాడియన్ కు కాలినడకన ప్రయాణించేవాడని ఖాజీ సాహిబ్ వివరించాడు. ఇది నరోవాల్ నుండి ఖాడియన్ కు అతను చేసిన అనేక మైళ్ల ప్రయాణం. మీరు షార్ట్ కట్ ఉపయోగించినా, అది ఇప్పటికీ అతను కాలినడకన చేసే దాదాపు 100 మైళ్ల ప్రయాణం అని అతను వివరించాడు. కాబట్టి అతను సాయిన్ సాహిబ్ ని, "మీరు ఈ ప్రయాణం పదే పదే చేయడానికి ఏదైనా ప్రత్యేక కారణం ఉందా లేదా మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కలవడానికి మాత్రమే వెళుతున్నారా" అని అడిగాను. అందుకు సాయిc సాహెబ్ ఇలా సమాధానం ఇచ్చారు. "నేను పేదవాడిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలవాలనే లోతైన కోరిక ఒక కారణం. రెండవ కారణం ఏమిటంటే, నేను పేదవాడిని మరియు ధనవంతులైన వారిలాగా లక్షలాది రూపాయల ఆర్థిక విరాళాలు ఇవ్వలేను. కాబట్టి, నేను అతిథుల పడకలను నా విరాళంగా తయారు చేయడానికి అక్కడికి వెళ్తాను. **(రిజిస్టర్ రివాయత్ సహాబా, రిజిస్టర్ నంబర్ 2, రివాయత్ హజ్రత్ ఖాజీ ఖమర్-ఉద్-దిన్ సాహిబ్రా, పేజీ 96)**

అంటే అతను ఉచితంగా ఒక సేవగా పడకలను తయారు చేస్తాడు మరియు ఈ విధంగా ఆర్థికంగా సహకరించలేకపోవడం వల్ల నేను మోస్తున్న అపరాధభావాన్ని తొలగించడానికి. పడకలను తయారు చేసే ఈ సేవ నాకు ఓదార్పునిస్తుంది. కాబట్టి నేను లంగర్ ఖానాలో పడకలను తయారు చేస్తాను మరియు ఇది నా ఆర్థిక సహకారం అనే వాస్తవంలో ఓదార్పునిస్తాను.

ఆ కాలంలో పేదవారిలో ఉన్న స్ఫూర్తి అలాంటిది. నేటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ స్ఫూర్తిని ప్రజలలో ఎలా నింపాడో మనం గమనిస్తున్నాము. కొన్ని సంవత్సరాల క్రితం అహ్మదీయత్ ప్రవేశపెట్టబడిన సుదూర దేశాల ప్రజలు ఇస్లాంను స్వీకరించి అహ్మదీయ జమాత్‌లో చేరారు. ఆర్థిక త్యాగాల పట్ల వారి ఆసక్తిని మనం అద్భుతంగా ప్రదర్శిస్తున్నాము. పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం ఉన్న అదే అభిరుచిని మనం వారిలో చూస్తున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన కాలంలో వారి ఉదాహరణలను ఇచ్చిన వ్యక్తులలో ఉన్న అదే స్ఫూర్తిని మనం వీరిలో గమనించవచ్చు. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బైఅత్ చేసిన తర్వాత విశ్వాసం యొక్క పునరుజ్జీవనం కారణంగా నేడు అహ్మదీయ సమాజంలో ఈ స్ఫూర్తి ఉద్భవించినది.

మార్షల్ దీవులకు చెందిన మిషనరీ ఇలా రాశారు, "లాద్రీ అయిజాక్ సాహిబా జమాత్‌ల లంగర్ కోసం అవిశ్రాంతంగా పనిచేసే అంకితభావం కలిగిన సభ్యురాలు. అక్కడ రోజుకు రెండుసార్లు భోజనం వండడం జరుగుతుంది. ఆమే వస్తుంది. వంటలు వండిపోతుంది. ఇలా సేవ చేస్తుంది. అయితే, ఆమెకు జీతం వచ్చిన ప్రతిసారి, ఆమె తన తరపున మరియు ఆమె ఐదుగురు మనవళ్ల తరపున ఆర్థిక త్యాగం చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. వక్ఫ్-ఎ-జాదిద్‌కు ఆమె సహకారం జమాత్‌లో అత్యున్నతమైనది." "వీరి ఇళ్ళు చాలా నిరాడంబరంగా ఉంటాయి. వీరి ఇళ్ళను చూసినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఆశీర్వాద మాటలు 'దైవభక్తిగల వ్యక్తి ఒక వినయ పూర్వకమైన గుడిసెలో నిజమైన మనశ్శాంతిని పొందగలడు, కాని దురాశ కల్గిన లౌకిక వ్యక్తి అద్భుతమైన రాజభవనంలో ఉన్నా కూడా మనశ్శాంతిని పొందలేడు. '" మనకు గుర్తుకు వస్తాయి.

అదేవిధంగా, మార్షల్ దీవులకు చెందిన లోరీన్ సాహిబా అనే మరో మహిళ కూడా ఉంది, ఆమె జమాత్ యొక్క లంగర్ ఖానాలో పనిచేస్తుంది. మిషనరీ ఇలా తెలిపాడు, "సంవత్సరం ముగుస్తోందని మరియు వారి విరాళాలు మునుపటి సంవత్సరం కంటే తక్కువగా ఉన్నాయని గమనించి, వక్ఫ్-ఎ-జాదిద్ విరాళాల గురించి నేను వారికి గుర్తు చేసినప్పుడు, లోరీన్ సాహిబా జుమా నమాజ్ తర్వాత కార్యాలయానికి వచ్చి తన వక్ఫ్-ఎ-జాదిద్ విరాళాన్ని సమర్పించింది, తద్వారా వారు గత సంవత్సరం లక్ష్యాన్ని చేరుకోవచ్చు లేదా అధిగమించవచ్చు అని భావించారు."

కజకిస్తాన్ నుండి వచ్చిన మిషనరీ గారు, అయాన్ ఇబ్రయేవ్ గారి విరాళాల గురించి మాట్లాడుతూ ఇలా వ్రాసారు, "అయాన్ ఇబ్రయేవ్ సాహిబ్ ఒకసారి నాతో ఇలా అన్నాడు, 'ఒకప్పుడు నా దగ్గర రొట్టె కొనడానికి డబ్బు లేదు. ఆహారం మరియు పానీయాల కోసం నేను డబ్బు అప్పుగా తీసుకోవలసి వచ్చింది, మరియు మేము ఎలా బ్రతుకుతామో అని నా భార్య ఆందోళన చెందింది. కానీ ఆ పరిస్థితులలో కూడా, నేను నా ఆర్థిక విరాళాలను చెల్లించడం ప్రారంభించాను మరియు ఇప్పుడు కూడా నా సూత్రం ఏమిటంటే, నాకు డబ్బు వచ్చినప్పుడల్లా, నేను ముందుగా నా ఆర్థిక విరాళాలను చెల్లిస్తాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాకు చాలా గొప్ప అనుగ్రహం చూపించాడు, నేను నా విరాళం చెల్లించినప్పుడల్లా, అతను నన్ను మెరుగైన ఆర్థిక వనరులతో ఆశీర్వదిస్తాడు. కొన్నిసార్లు నా భార్య ఈ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని అడిగినప్పుడు, ఇదంతా చందా ఇవ్వడం వల్ల కలిగే ఆశీర్వాదం అని నేను ఆమెకు చెబుతాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రుణం ఉంచుకోడు మరియు అతను, 'నా కోసం సంపద ఖర్చు చేసినప్పుడు, నేను మీకు ఇంకా ఎక్కువ ఇస్తాను' అని అంటాడు మరియు అల్లాహ్ ఈ వాగ్దానాన్ని నెరవేరుస్తాడు."

కామెరూన్‌లోని మారౌవా నగరానికి సమీపంలో, ఒక జమాత్ ఉంది, అక్కడ ముహమ్మద్ యూసున్ సాహిబ్ అనే సభ్యుడు ఇలా అంటాడు, "నేను చాలా పేదవాడిని. నేను ప్రజల పొలాల్లో పనిచేసేవాడిని, కానీ అహ్మదీ అయిన తర్వాత, నేను చందాలు చెల్లించడం ప్రారంభించాను. చందా ఆశీర్వాదం ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నా ఆర్థిక విరాళాలను అంగీకరించడమే కాకుండా, ఇప్పుడు నేను నా స్వంత పొలాన్ని కలిగి ఉన్నాను. నన్ను ఎంతగానో ఆశీర్వదించాడు. ఇది నాకు సంతృప్తిని ఇస్తుంది ఎందుకంటే ఆయన నన్ను లెక్కలేనన్ని సార్లు ఆశీర్వదించి, నాకు ఒక పొలానికి యాజమాన్యాన్ని మంజూరు చేసి, నన్ను కార్మికుడి నుండి యజమానిగా పెంచాడు."

నైజిరియాలో ఒక పేద జమాత్ ఉంది. వారి మిషనరీ గారు టైగర్ నట్ గింజలను పండించే అహ్మదీ, లవాలి సాహిబ్ గురించి రాశారు. "నేను ఎవరికీ చెప్పలేదు, కానీ నా మనసులో పదోవంతు ఆర్థిక విరాళాలు ఇవ్వాలని అనుకున్నాను. సాగు తర్వాత, అధిక వర్షాలు కురిశాయి, పంటలకు అంత నీరు అవసరం లేదు కాబట్టి అవి నాశనమయ్యే ప్రమాదం ఉంది. పొరుగువారి పంటలు దెబ్బతిన్నాయి మరియు చాలా తక్కువ దిగుబడి వచ్చింది, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నా పంటను ఎంతగానో ఆశీర్వదించాడు, పెద్ద భూములు ఉన్న ఇతరులు ఐదు లేదా ఆరు బస్తాల పంటను పొందారు, నా పొలాల నుండి నాకు పది లేదా పదకొండు బస్తాలు కూడా వచ్చాయి." అటువంటి పరిస్థితులలో పంటలు విఫలమైనప్పుడు, ధరలు కూడా పెరుగుతాయి మరియు మార్కెట్లో బాగా సంపాదించవచ్చు, కానీ అతను దురాశకు లొంగలేదు. అతను ఎవరికీ చెప్పకుండా తన హృదయంలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఒక వాగ్దానం చేశాడు మరియు అల్లాహ్ కొరకు,

అతను త్యాగానికి సిద్ధంగా ఉన్నాడు. తన వాగ్దానం ప్రకారం, అతను సమాజానికి ఇవ్వాలనుకున్న పదకొండవ సంచిని ఆర్థిక విరాళంగా ఇచ్చాడు మరియు సంపద పట్ల ప్రేమ అతన్ని అధిగమించలేదు." నేడు అహ్మదీయ జమాత్‌లో మనం చూస్తున్న త్యాగాలు చేసే వ్యక్తుల ఉదాహరణలు ఇవి, ప్రతి దేశంలోనూ నివసిస్తున్నారు.

గాంబియాలోని యురోబోవల్ అనే జమాత్‌లో, స్థానిక అధ్యక్షుడు కొంత డబ్బును సంపాదించాడు, దానిని అతను రెండు భాగాలుగా విభజించాడు. ఒక భాగాన్ని అతను చందాల కోసం మరియు మరొక భాగాన్ని వ్యక్తిగత ఉపయోగం కోసం ఉంచుకున్నాడు. దురదృష్టవశాత్తు, వ్యక్తిగత ఉపయోగం కోసం దాచిన డబ్బు పోయిందని ఆయన చెప్పారు. ఇప్పుడు అతని వద్ద చందాల డబ్బు మాత్రమే మిగిలి ఉంది, దానిని అతను ఉపయోగించుకోవచ్చు, కానీ అతని అవసరం ఉన్నప్పటికీ, అతను చందా డబ్బును వ్యక్తిగత ఖర్చుల కోసం ఉపయోగించలేదు. సంపదపై ప్రేమ అతన్ని అధిగమించలేదు మరియు మరొక డబ్బు పోయిందని, దీనిలో సగం ఉపయోగించాలని అతను సాకులు చెప్పలేదు. అతను కాదు, ఆర్థిక చందాల కోసం అతను పక్కన పెట్టిన డబ్బును చందాలుగానే చెల్లిస్తానని చెప్పాడు మరియు అతను అలా చేశాడు. అయితే అల్లాహ్ చేసిన పని ఏమిటంటే, కొంతకాలం తర్వాత, అతను కోల్పోయిన డబ్బు దొరికింది మరియు అతని అవసరం నెరవేరింది. అటువంటి పరిస్థితులలో అవసరం ఉన్నప్పుడు, ఖచ్చితంగా సంపదపై ప్రేమ పెరుగుతుంది, కానీ ప్రజలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఏ వాగ్దానం చేసినా, దానిని నెరవేర్చాలని అసాధారణ భక్తిని చూపిస్తారు. అప్పుడు అవసరం మరియు సంపదపై ప్రేమ రెండు త్యాగ స్ఫూర్తిని అధిగమించలేని మరొక సంఘటన ఉంది.

నైజర్‌లోని మారడి ప్రాంతంలో ఒక జమాఅత్ ఉన్నది. అహ్మద్ సాని సాహిబ్ వక్ఫ్-ఎ-జాదిద్‌కు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా చందాలు చెల్లించేవారు. ఈ సంవత్సరం, ఆ ప్రాంతంలో వరదల కారణంగా పంటలు నాశనమయ్యాయి. ప్రజలు పెద్దగా చందాలు ఇవ్వలేరని భావించారు, కానీ అధిక వర్షాలు మరియు వరదలు పంటలను నాశనం చేసినప్పటికీ, దీని కారణంగా తాను తన విరాళాన్ని తగ్గించబోనని సాని సాహిబ్ అన్నారు మరియు వాస్తవానికి అతను తన మునుపటి కంటే ఎక్కువ విరాళాలు ఇచ్చాడు.

అప్పుడు, అవసరాలు ఉన్నప్పటికీ చందాలు ఇవ్వడానికి ప్రాధాన్యత చూపించిన మరొక కథనం ఉంది. నైజర్‌యాలోని డిబ్బులో ఒక జమాత్ ఉంది. అక్కడ తక్కువ వర్షపాతం ఉంది మరియు అది పంటలపై చాలా ప్రతికూల ప్రభావాన్ని చూపింది. చాలా వర్షాలు పడే ప్రదేశాలు మరియు తగినంత వర్షాలు లేని ఇతర ప్రాంతాలు ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలు ఉన్నాయి మరియు ఆఫ్రికాలోని మన ప్రజలు మరియు జమాత్‌లలో ఎక్కువ మంది గ్రామాల్లో ఉన్నారు. ఇంకా, ఈ రోజుల్లో ఆ దేశాలలో రాజకీయ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ద్రవ్యోల్బణం చాలా ఎక్కువగా ఉంది మరియు స్థానిక మిషనరీ ఈ నేపథ్యంలో, ప్రజల వద్ద తగినంత డబ్బు లేకపోవడం గురించి తాను చాలా ఆందోళన చెందానని మరియు వారు చందాలు ఎలా ఇస్తారో అని ఆలోచించానని చెప్పాడు. అయితే, వక్ఫ్-ఎ-జాదిద్ సంవత్సరం ముగుస్తోందని గ్రామంలోని ప్రజలకు తెలియజేసినప్పుడు, అక్కడ షఫీ ఐంగో సాహిబ్ అనే వ్యక్తి నిలబడి ఇలా అన్నాడు, "మేము ప్రతి సంవత్సరం చందాలు చెల్లిస్తున్నాము మరియు అల్లాహ్ తాలా మాకు ప్రతిఫలంగా ఏ సంవత్సరం వదలి పెట్ట లేదు. కావున అల్లాహ్ చందాల శుభముల ద్వారా మాకు ప్రతిఫలమిస్తాడు మరియు మేము ఆర్థికంగా స్థిరంగా ఉన్నాము. క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ, మేము బాగానే ఉన్నాము మరియు కాబట్టి మేము వెనక్కి తగ్గము. మేము చందాలను అందిస్తాము." వారు సరిగ్గా అలాగే చేశారు. వారు సంపద పట్ల ప్రేమతో మునిగిపోకపోవడానికి ఇది మరొక ఉదాహరణ.

తంజానియా నుండి ఇబ్రహీం సాహిబ్ అనే సభ్యుడు ఇలా అంటున్నాడు, "నేను చందాల శుభములను గురించి తెలుసుకున్నప్పుడు, నేను ప్రతి నెలా చందాల కోసం ఒక మొత్తాన్ని కేటాయించాను. దాని శుభముల ద్వారా, నా పని పెరుగుతూనే ఉంది మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నా సంపదను పెంచుతూనే ఉన్నాడు." "ఒకసారి, స్థానిక మిషనరీ నన్ను చందాలు ఇవ్వమని ప్రోత్సహించాడు మరియు నా దగ్గర కొంత డబ్బు ఉంది, దానిని చేయాల్సిన పని కోసం (ఆయన ఆ డబ్బును తన వ్యాపారం కోసం రిజర్వ్ చేసుకున్నాడు) నిల్వ చేసుకున్నాను. అయితే, ఈ విజ్ఞప్తి నాకు వచ్చినప్పుడు, ఆ మొత్తాన్ని ఆర్థిక విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. మరుసటి రోజు, నేను వస్తువులను కొనబోయే విక్రేతకు ఫోన్ చేసి, నా దగ్గర ఇక డబ్బు లేదని, కాబట్టి నేను అతని నుండి వస్తువులను తీసుకోలేనని చెప్పాను, నేను దానిని తీసుకోవాలనుకున్నాను. దీని తరువాత, నేను కొనబోయే వస్తువులకు ఎవరో ఇప్పటికే సగం మొత్తాన్ని చెల్లించారని మరియు మిగిలిన మొత్తాన్ని నేను తరువాత చెల్లించగలనని అతను నాకు చెప్పాడు." అతను ఇలా అంటాడు, "ఆ చెల్లింపులో సగం ఎక్కడి నుండి జరిగిందో లేదా ఆ చెల్లింపు ఎవరు చేశారో నాకు తెలియదు, మరియు ఈ రోజు వరకు అది ఎలా జరిగిందో నాకు అర్థం కాలేదు." కాబట్టి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎవరు గ్రహించని విధంగా సహాయం చేసే సందర్భాలు ఉన్నాయి. కొందరు చందాలు చెల్లించిన ఫలితంగా వారు ఉద్యోగాలు పొందిన సందర్భాలు కూడా ఉన్నాయి.

చెక్ రిపబ్లిక్ నుండి వచ్చిన ఒక యువకుడు ఉన్నాడు, అతను అల్లాహ్ తనకు చందాల యొక్క తత్వాన్ని ఎలా బోధించాడనే దాని గురించి మాట్లాడుతాడు. అతను ఇలా తెలిపాడు. "చందాల ద్వారా నాకు కొత్త ఆధ్యాత్మిక జీవితం లభించింది. నేను చాలా ప్రశాంతంగా ఉన్నప్పుడు నాతోటి విద్యార్థులు చింతలతో మునిగి ఉండడాన్ని నేను చూస్తున్నాను. ప్రతి ఒక్కరూ డబ్బు ఆదా చేయడానికి ప్రయత్నిస్తుండగా, దేవుని దయతో, దేవుని మార్గంలో నా స్వాధీనంలోకి వచ్చే ఏదైనా సంపదను త్యాగం చేసే అలవాటును నేను పెంచుకున్నాను. ఇది పనికిరానిదని నా స్నేహితులు అంటున్నారు, కానీ నా జీవితం దీనిపై ఆధారపడి ఉందని దేవుడే నా సాక్షి." అతను ఇలా అంటాడు, "నా రంగంలో ఉద్యోగం దొరకడం నాకు కష్టంగా ఉంది. అల్లాహ్ దయతో, చందాల శుభముల ద్వారా, ఆ కష్టం తొలగిపోయింది. నాకు నివసించడానికి స్థలం లేదు, కానీ అల్లాహ్ దానికి ఏర్పాటు చేశాడు." అతను ఇలా అంటాడు, "ముందు, నా జేబులు ఎల్లప్పుడూ ఖాళీగా ఉండేవి, కానీ ఇప్పుడు, అల్లాహ్ దయతో, నా జేబులు ఎల్లప్పుడూ నిండి ఉంటాయి. నేను చందాలు చెల్లిస్తాను మరియు అల్లాహ్ ఏదో ఒకవిధంగా నా జేబులను నింపుతాడు."

భారతదేశం నుండి చందాసేకరుడు ఇలా వ్రాస్తున్నారు, "వక్ఫ్-ఎ-జాదిద్ విరాళం కోసం 24,000 రూపాయలను చెల్లిస్తానని వాగ్దానం చేసిన సభ్యుడు ఉన్నాడు. కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి మరియు అతను ఆ మొత్తంలో కొంత మొత్తాన్ని తన వద్ద ఉందని చెప్పాడు. అయితే, అతనికి ఏదో ముఖ్యమైన దాని కోసం డబ్బు అవసరం వచ్చింది. వక్ఫ్-ఎ-జాదిద్ సంవత్సరం ముగుస్తున్నది. కావున ఆ మొత్తాన్ని అందించడం ఉత్తమమని అతను భావిస్తున్నాడా లేదా తర్వాత చెల్లించడం ఉత్తమమా నిర్ణయించుకోవచ్చని నేను అతనికి చెప్పాను. అతను అల్లాహ్‌పై నమ్మకం ఉంచుతానని చెప్పాడు మరియు అతను ఆ డబ్బును చందాగా ఇచ్చాడు. మరుసటి రోజు, అతను నాకు ఫోన్ చేసి, ఎక్కడో నిలిచిపోయిన తన వ్యాపారం కోసం తన వద్ద చాలా పెద్ద మొత్తంలో డబ్బు ఉందని, అది అతనికి అకస్మాత్తుగా వచ్చిందని చెప్పాడు. అది పూర్తి మొత్తం కాకపోయినా, అతను 50,000 అందుకున్నాడు మరియు మిగిలిన మొత్తాన్ని బాకీ ఉన్న వ్యక్తి దానిని చాలా త్వరగా చెల్లిస్తానని హామీ ఇచ్చాడు." ఈ వ్యక్తి తన కోసమే సంపదను వదులుకుని, తన వ్యక్తిగత అవసరాలను వదులుకుని జమాత్ అవసరాలను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నందున, తాను అతనికి సహాయం చేస్తానని అల్లాహ్ ఎలా చెప్పాడో చూడండి. ఈ విధంగా అల్లాహ్ సహాయం చేస్తాడు.

అల్లాహ్ కృప వలన, జమాత్ ఖర్చులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చెప్పినట్లుగానే ఉన్నాయి, వారి జమాఅత్‌ను నడపడానికి చందా విజ్ఞప్తులు చేయని ప్రవక్త ఎప్పుడూ లేదు. ఈ విధంగా, సమాజ వ్యవస్థను నడపడానికి, అహ్మదీయ సమాజం కూడా చందా విజ్ఞప్తులు చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా స్థాపించబడిన మన అన్ని మిషన్లలో, తహ్రీక్-ఎ-జాదిద్ మరియు వక్ఫ్-ఎ-జాదిద్ మాత్రమే కేంద్ర ప్రధాన కార్యాలయానికి వస్తాయి. మిగతావన్నీ స్థానికంగా ఖర్చు చేయబడతాయి. అయితే, ఆఫ్రికాలో నివసించే ప్రజలు అంత బాగా లేరు, అయినప్పటికీ వారు చందాలు ఇస్తారు. అయితే, వారికి చాలా ఖర్చులు ఉంటాయి. మిషన్ హౌస్‌లు మరియు మసీదులు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం, ఆఫ్రికాలో, 7,953 మసీదులు నిర్మించబడ్డాయి మరియు 306 నిర్మాణంలో ఉన్నాయి. అదేవిధంగా, ప్రతి సంవత్సరం డజన్ల కొద్దీ మసీదుల కోసం ప్రణాళికలు రూపొందించబడతాయి. 1,860 మిషన్ హౌస్‌లు పనిచేస్తున్నాయి కొన్ని అద్దెకు తీసుకోబడ్డాయి, మరికొన్ని మన స్వంతం. అక్కడ 400 మంది కేంద్ర మిషనరీలు పనిచేస్తున్నారు మరియు 2,000 మందికి పైగా స్థానిక మిషనరీలు అక్కడ పనిచేస్తున్నారు.

తరువాత ఖాదియన్, దక్షిణ అమెరికా దేశాలు మరియు ద్వీపాలు ఉన్నాయి, వీటికి ప్రధాన కార్యాలయం నిధులు సమకూరుస్తుంది ఎందుకంటే అవి వాటి అన్ని ఖర్చులను భరించలేవు. మిషన్ ఖర్చులను తీర్చడానికి నిర్వహణ ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటాయి.

సాహిత్యాన్ని పంపిణీ చేయడానికి కూడా ఖర్చులు ఉంటాయి. కొన్నిసార్లు సాహిత్యం ఇక్కడి నుండి పంపబడుతుంది. పెద్ద పుస్తకాలు మరియు ఇంకా కొన్ని పెద్ద పుస్తకాలతో పాటు ఆ సాహిత్యంలో ఎక్కువ భాగం ఉచితంగా పంపిణీ చేయబడతాయి. అయితే, చిన్న సాహిత్యం ఉచితం. కొంత సాహిత్యం కూడా అక్కడ ప్రచురించబడుతుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన కృప నుండి ఈ ఖర్చులను భరించడానికి మనకు ప్రసాదిస్తూనే ఉంటాడు. కొన్నిసార్లు ఇంత విస్తారమైన కార్యక్రమాలు మరియు చాలా ఖర్చులు ఎలా పూర్తి అవుతాయో అర్థం కాలేదు, అయితే సేకరించిన మొత్తం అధికము కాదు. కేంద్ర ప్రధాన కార్యాలయానికి వచ్చే తహ్రీక్-ఎ-జాదిద్ మరియు వక్ఫ్-ఎ-జాదిద్ వైపు చేసిన విరాళాలు కలిపితే, అది దాదాపు 30-31 మిలియన్ పౌండ్లు. అయితే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, 106 దేశాలకు ఇచ్చే వార్షిక గ్రాంట్ దాదాపు అదే మొత్తంలో వస్తుంది.

తరువాత జామియాలు ఉన్నాయి, వీటికి మిలియన్ల ఖర్చులు గ్రాంట్లు ఇవ్వబడతాయి. కోసం లక్షలాది ఖర్చు చేస్తారు. తరువాత కేంద్ర ప్రధాన కార్యాలయానికి అయ్యే ఖర్చులు ఉన్నాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ ఖర్చులను అర్థం చేసుకోలేని విధంగా నెరవేరుస్తాడు.

కొన్నిసార్లు ఖర్చులు చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని ఎలా తీర్చాలో ఆలోచిస్తున్నారనే ఆలోచన తలెత్తుతుంది. అయితే, అతని దయవల్ల, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ ఖర్చులను నెరవేరుస్తూనే ఉన్నాడు మరియు ఎటువంటి కొరత ఉండ నివ్వడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ఈ మిషన్లు పనిచేస్తున్నాయి మరియు పని చేయబడుతున్నాయి.

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇలా వాగ్దానం చేశాడు. సంపదను నేను ప్రసాదిస్తాను. ఆ సంపదను అల్లాహ్ నిజంగా ప్రసాది స్తున్నాడు. అల్లాహ్ ఎల్లప్పుడూ జమాత్ ఈ సంపదను సరైన మార్గంలో ఉపయోగిం చుకునేలా మరియు దానిని సరైన మార్గంలో ఖర్చు చేసేలా చేయును గాకా! మరియు ఈ విషయంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడును గాకా!.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. "మీరు సంపదను ప్రేమించడం మరియు సర్వశక్తిమంతుడైన దేవుడిని ప్రేమించడం సాధ్యం కాదు. మీరు ఒకదానిపై మాత్రమే ప్రేమను కలిగి ఉండగలరు. దేవుడిని ప్రేమించేవాడు అదృష్టవంతుడు. మీలో ఎవరైనా దేవుడిని ప్రేమించి ఆయన లక్ష్యంలో ఖర్చు చేస్తే, వారి సంపద ఇతరుల కంటే ఎక్కువగా ఆశీర్వదించబడుతుందని నేను ఖచ్చితంగా తెల్పుచున్నాను. దీనికి కారణం సంపద స్వయంగా సంపాదించబడదు. బదులుగా, అది దేవుని సంకల్పం ద్వారా సంపాదించబడుతుంది. అందువల్ల, దేవుని కోసం తమ సంపదలో కొంత భాగాన్ని పక్కన పెట్టే వ్యక్తికి అది ఖచ్చితంగా తిరిగి వస్తుంది. అయితే, సంపదను ప్రేమించి, దేవుని లక్ష్యంలో అవసరమైన విధంగా సేవ చేయని వ్యక్తి ఖచ్చితంగా ఆ సంపదను కోల్పోతాడు. "సంపద మీ స్వంత ప్రయత్నాల ద్వారా సంపాదించబడిందని నమ్మకండి. నిజానికి అది మహోన్నతుడైన దేవుని నుండి వస్తుంది. మీ సంపదలో కొంత భాగాన్ని ఖర్చు చేయడం ద్వారా లేదా మరొక రకమైన సేవ చేయడం ద్వారా మీరు సర్వశక్తిమంతుడైన దేవునికి మరియు ఆయన ఎంచుకున్న వ్యక్తికి అనుగ్రహం ఇస్తున్నారని నమ్మవద్దు. వాస్తవానికి అతని అనుగ్రహించినందునే, మీరు ఈ విధంగా సేవ చేయగలిగారు. "మీరందరూ నన్ను విడిచిపెట్టి, నాకు ఎటువంటి సేవ లేదా సహాయం అందించకపోయినా, అల్లాహ్ తనను సేవించడానికి సిద్ధంగా ఉన్న మరొక జాతి ప్రజలను తీసుకవస్తాడు అని నేను నిజంగా చెబుతున్నాను. "ఈ విషయం స్వర్గం నుండి నిర్ణయించబడిందని మరియు మీరు అందించే ఏ సేవలు అయినా మీ స్వంత ప్రయోజనం కోసమేనని తెలుసుకోండి. మీరు మీ హృదయంలో అహంకారాన్ని పెంచుకుని, మీరు ఆర్థిక సేవ లేదా మరేదైనా సేవ చేస్తున్నట్లు భావించకూడదు. సర్వశక్తిమంతుడైన దేవునికి మీ సహాయం కొంచెం కూడా అవసరం లేదని నేను మీకు పదే పదే చెబుతున్నాను. "కానీ, ఆయన మీకు సేవ చేయడానికి అవకాశం కల్పించి తన కృపను మీపై కురిపిస్తున్నాడు."**(మజ్మూఅహ్-ఎ-ఇష్తిహారత్, వాల్యూమ్. 3, పేజీలు 497-498)**

ఈ విధంగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాత్‌లో నింపిన వాస్తవికత మరియు ఆలోచన ఇది.

అల్లాహ్ దయవల్ల, నూట ముప్పై ఐదు సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా, ఈ స్ఫూర్తి అహ్మదీయ ముస్లిం జమాత్ సభ్యుల హృదయాలలో, యువత మరియు కొత్తగా జమాఅత్‌లో చేరిన వారి హృదయాలలో సజీవంగానే ఉంది. నేను కొన్ని కథలలో వివరించినట్లుగా, వారు త్యాగాలు చేస్తూనే ఉన్నారు, ఈ స్ఫూర్తి యొక్క సారాంశాన్ని వారు ఎలా అర్థం చేసుకున్నారో వివరిస్తూ - అల్లాహ్ వారి సంపదను ఆశీర్వదించాడు. మరియు అల్లాహ్ కొరకు, వారు ప్రతి త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అల్లాహ్ వారి సంపదను మరియు వారి జీవితాలను శుభప్రదం చేయును గాకా!.

దీనితో పాటు, ఈ సంవత్సరం వక్ఫ్-ఎ-జాదిద్ పథకానికి చేసిన విరాళాల గురించి నేను ఇప్పుడు ఒక నివేదికను ప్రస్తావించుతాను. ఇది అల్లాహ్ దయవల్ల, వక్ఫ్-ఎ-జాదిద్ యొక్క అరవై ఏడవ సంవత్సరం డిసెంబర్ 31న ముగిసింది మరియు ప్రపంచవ్యాప్తంగా అహ్మదీయ ముస్లిం సమాజం నుండి మొత్తం ఆర్థిక సహకారం 13,608,000, దాదాపు పద్నాలుగు మిలియన్ పౌండ్లు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 736,000 పెరుగుదల, అల్ హందులిల్లాహ్.

త్యాగాలు మరియు విరాళాల పరంగా, యునైటెడ్ కింగ్‌డమ్ మొదటి స్థానంలో ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్ మరియు కెనడా మధ్య చాలా బలమైన పోటీ ఉంది. కెనడా కూడా తన విరాళాలను గణనీయంగా పెంచింది, అయినప్పటికీ అది యునైటెడ్ కింగ్‌డమ్ కంటే వెనుకబడి ఉంది. జర్మనీ మూడవ స్థానంలో ఉంది, తరువాత యునైటెడ్ స్టేట్స్, భారతదేశం, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్యంలో ఒక జమాత్, ఇండోనేషియా, మధ్యప్రాచ్యంలో మరొక జమాత్ మరియు బెల్జియం ఉన్నాయి.

ఆఫ్రికాలో మొత్తం చందాల పరంగా చూసినచో ఘనా జమాత్ మొదటి స్థానంలో ఉంది, తరువాత మారిషస్ ఉంది. బుర్కినా ఫాసో మూడవ స్థానంలో ఉంది మరియు అక్కడ సవాలుతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ, వారు త్యాగాలు చేస్తూనే ఉన్నారు. కమ్యూనికేషన్ ఇబ్బందుల కారణంగా నివేదికలు అందని అనేక ప్రాంతాలు ఇప్పటికీ ఉన్నాయి. వీటిని అనుసరించి, మనకు తంజానియా, లైబీరియా, గాంబియా, నైజీరియా, సెరాలియోన్, బెనిన్ మరియు కాంగో కిన్షాసా ఉన్నాయి.

అందిన నివేదికల ప్రకారం, వక్ఫ్-ఎ-జాదిద్ ఆర్థిక వ్యవస్థలో చేరిన వ్యక్తుల సంఖ్య ఒక మిలియన్ ఐదు వందల యాభై ఒక్క వేలకు చేరుకుంది. సవాలుతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే సహాయకుల సంఖ్యలో పెరుగుదల ఉంది, పాకిస్తాన్ ప్రజలలో కూడా గణనీయమైన పెరుగుదల ఉంది. అదనంగా, నైజీరియా, కామెరూన్,సెరా లియోన్, గాంబియా మరియు కాంగో బ్రాజావిల్లే నుండి సహకారాలలో పెరుగుదల ఉంది.

యునైటెడ్ కింగ్‌డమ్‌లోని పది పెద్ద జమాత్‌లలో, ఫర్న్‌హామ్ మొదటి స్థానంలో ఉంది, తరువాత వోర్సెస్టర్ పార్క్, ఇస్లామాబాద్, వాల్సాల్, ఆల్డర్‌షాట్ సౌత్, ఆష్, చీమ్ సౌత్, గిల్లింగ్‌హామ్, ఆల్డర్‌షాట్ నార్త్ మరియు ఎవెల్ ఉన్నాయి.

మొదటి ఐదు ప్రాంతాలలో, ఇస్లామాబాద్ మొదటి స్థానంలో ఉంది, తరువాత బైతుల్ ఫుతుహ్, మిడ్‌ల్యాండ్స్, ఫజల్ మసీదు మరియు బైతుల్ ఎహ్సాన్ ఉన్నాయి.

వక్ఫ్-ఎ-జాదిద్‌లోని దఫ్తార్ అత్ఫాల్ దాని ప్రత్యేక రికార్డును కలిగి ఉంది. దీనిలోని టాప్ పది జమాత్‌లలో ఇవి ఉన్నాయి: ఆల్డర్‌షాట్ మొదటి స్థానంలో, తరువాత ఆల్డర్‌షాట్ నార్త్, ఫర్న్‌హామ్, ఆష్, ఆల్డర్‌షాట్ సౌత్, బోర్డాన్, చీమ్ సౌత్, ఇస్లామాబాద్, రోహాంప్టన్ వేల్, మాంచెస్టర్ నార్త్ మరియు వాల్సాల్ ఉన్నాయి.

కెనడాలోని ప్రాంతాలలో, సహకారాల పరంగా, వాఘన్ మొదటి స్థానంలో ఉంది, తరువాత కాల్గరీ, పీస్ విలేజ్, వాంకోవర్, టొరంటో వెస్ట్, బ్రాంప్టన్ ఈస్ట్ మరియు టొరంటో ఉన్నాయి.

కెనడాలోని టాప్ టెన్ పెద్ద జమాత్‌ల విషయానికొస్తే, హామిల్టన్ మొదటి స్థానంలో ఉంది, తరువాత ఎడ్మంటన్ వెస్ట్, హామిల్టన్ మౌంటైన్, మిల్టన్ వెస్ట్, బైట్-ఉర్-రెహమాన్ సస్కటూన్, డర్హామ్ వెస్ట్, రెజీనా, మాంట్రియల్ వెస్ట్, బైతుల్ అఫియత్, సస్కటూన్, విన్నిపెగ్, ఎయిర్‌డ్రీ, లాయిడ్‌మిన్‌స్టర్ మరియు న్యూఫౌండ్‌ల్యాండ్ ఉన్నాయి.

దఫ్తార్ అత్ఫాల్‌లో, వాఘన్, టొరంటో వెస్ట్, వాంకోవర్, పీస్ విలేజ్, కాల్గరీ, మిస్సిసాగా, బ్రాంప్టన్ ఈస్ట్, బ్రాంప్టన్ వెస్ట్ మరియు టొరంటో అగ్ర ప్రాంతాలు.

దఫ్తార్ అత్ఫాల్‌లోని జమాత్‌లలో, ఇది ఈ క్రింది విధంగా ఉంది: డర్హామ్ వెస్ట్ మొదటి స్థానంలో ఉంది, తరువాత హదీకా అహ్మద్, బ్రాడ్‌ఫోర్డ్ ఈస్ట్, మాంట్రియల్ వెస్ట్, మిల్టన్ ఈస్ట్, హామిల్టన్, హమిల్టన్ మౌంటైన్, ఇన్నిస్‌ఫిల్, మిల్టన్ వెస్ట్ మరియు విండ్సర్ ఉన్నాయి.

జర్మనీలోని మొదటి ఐదు స్థానిక ప్రాంతాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మొదటి స్థానంలో హాంబర్గ్, తరువాత ఫ్రాంక్‌ఫర్ట్, వైస్‌బాడెన్, గ్రోస్-గెరావ్ మరియు రీడ్‌స్టాడ్ట్ ఉన్నాయి.

టాప్ పది జమాత్‌లకు (ముందు పేర్కొన్నవి ఇమారాత్): రోడ్గౌ, నిడ్డా, రోడర్‌మార్క్, ఫ్లోర్‌షీమ్, న్యూవైడ్, కోబ్లెంజ్, వీన్‌గార్టెన్, పిన్నెబర్గ్, బెర్లిన్ మరియు న్యూస్.

దఫ్తార్ అత్ఫాల్ కోసం జర్మనీలో మొదటి ఐదు ప్రాంతాలు: మొదటి స్థానంలో వైస్‌బాడెన్, తరువాత హాంబర్గ్, హెస్సెన్ సౌత్ ఈస్ట్, వెస్ట్‌ఫాలెన్ మరియు డైట్‌జెన్‌బాచ్ ఉన్నాయి.

అమెరికాలోని మొదటి పది జమాత్‌లలో: మొదటి స్థానంలో మేరీల్యాండ్, తరువాత లాస్ ఏంజిల్స్, నార్త్ వర్జీనియా, సిలికాన్ వ్యాలీ, సీటెల్, డెట్రాయిట్, చికాగో, డల్లాస్, సౌత్ వర్జీనియా మరియు హ్యూస్టన్ ఉన్నాయి.

దఫ్తార్ అత్ఫాల్ కోసం టాప్ టెన్ జమాత్‌లు: సియాటిల్‌లో మొదటి స్థానంలో, తరువాత ఫిలడెల్ఫియా, నార్త్ వర్జీనియా, జార్జియా, కరోలినా, చికాగో, ఆస్టిన్, డల్లాస్, ఓష్కోష్, డెట్రాయిట్ మరియు మేరీల్యాండ్.

అల్లాహ్ దయవల్ల, పాకిస్తాన్ జమాత్ త్యాగాలు చేయడంలో కూడా రాణించింది. మొదటి స్థానంలో లాహోర్, రబ్వా రెండవ స్థానంలో మరియు కరాచీ మూడవ స్థానంలో ఉంది.

పెద్దల నుండి చందా వసూలు చేయడంలో జిల్లాల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఇస్లామాబాద్ మొదటి స్థానంలో, సియాల్‌కోట్ రెండవ స్థానంలో, మరియు తరువాత ఫైసలాబాద్, గుజరాత్, గుజ్రాన్‌వాలా, సర్గోధా, ఉమర్‌కోట్, ముల్తాన్, హైదరాబాద్ మరియు మీర్పూర్ ఖాస్.

టాప్ టెన్ జమాత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఇస్లామాబాద్ మొదటి స్థానంలో, తరువాత టౌన్‌షిప్ లాహోర్, దారుల్ జిక్ర్ లాహోర్, అజీజాబాద్ కరాచీ, అల్లామా ఇక్బాల్ టౌన్ లాహోర్, సమనాబాద్ లాహోర్, బైతుల్ ఫజల్ ఫైసలాబాద్, ముల్తాన్ టౌన్, ఢిల్లీ గేట్ లాహోర్ మరియు గుజ్రాన్‌వాలా పట్టణం.

అత్ఫాల్ జమాత్‌లలో మొదటి మూడు స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: లాహోర్ మొదటిది, రబ్వా రెండవది మరియు కరాచీ మూడవది.

దఫ్తార్ అత్ఫాల్ జిల్లా స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఇస్లామాబాద్ మొదటిది, తరువాత సియాల్‌కోట్, నరోవాల్, ఉమర్‌కోట్, రావల్పిండి, గుజ్రాన్‌వాలా, మీర్పూర్ ఖాస్, గుజరాత్, హైదరాబాద్ మరియు షేఖుపుర ఉన్నాయి. అసాధారణ ప్రయత్నాలు చేసిన మరికొన్ని మజాలీలు కూడా ఉన్నారు.

భారతదేశంలోని మొదటి పది రాష్ట్రాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మొదటి స్థానంలో కేరళ, తరువాత తమిళనాడు, జమ్మూ మరియు కాశ్మీర్, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా, పంజాబ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మరియు ఉత్తరప్రదేశ్ ఉన్నాయి.

భారతదేశంలో సేకరణల పరంగా మొదటి పది జమాత్‌లలో, మొదటి స్థానంలో కోయంబత్తూర్, ఖాదియన్ రెండవ స్థానంలో, తరువాత హైదరాబాద్, కాలికట్, మంజరి, బెంగళూరు, మెలయపాళయం, కలకత్తా, కెర్రంగ్ మరియు కరులై ఉన్నాయి.

ఆస్ట్రేలియాలోని అగ్ర జమాత్‌లు కాజిల్ హిల్, మెల్బోర్న్ లాంగ్వారిన్, మార్స్డెన్ పార్క్, మెల్బోర్న్ క్లైడ్, లోగన్ ఈస్ట్, మెల్బోర్న్ బెర్విక్, పెన్రిత్, పెర్త్ మరియు అడిలైడ్ వెస్ట్.

పెద్దలలో, ఆస్ట్రేలియాలోని జమాత్ స్టాండింగ్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మెల్బోర్న్ లాంగ్వారిన్, మార్స్డెన్ పార్క్, లోగన్ ఈస్ట్, మెల్బోర్న్ బెర్విక్, మెల్బోర్న్ క్లైడ్, పెన్రిత్, పెర్త్, అడిలైడ్ వెస్ట్ మరియు బ్లాక్‌టౌన్.

అత్ఫాల్‌లోని స్టాండింగ్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మెల్బోర్న్ లాంగ్వారిన్, పెర్త్, ప్లంప్టన్, అడిలైడ్ సౌత్, మెల్బోర్న్ క్లైడ్, పెన్రిత్, మెల్బోర్న్ వెస్ట్, మార్స్డెన్ పార్క్, బ్రిస్బేన్ సెంట్రల్ మరియు మెల్బోర్న్ బెర్విక్. సహకరించిన వారందరి సంపద మరియు సంతానాన్ని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సమృద్ధిగా ఆశీర్వదించుగాకా!.

రాబోయే సంవత్సరం, 2025, జమాత్‌కు ఆశీర్వాద సంవత్సరంగా నిరూపించబడాలని కూడా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ జమాత్‌ను ప్రతి చెడు నుండి రక్షించుగాకా. పాకిస్తాన్‌లోని తీవ్రవాద గ్రూపులు మరియు వారి సహచరులు ఎప్పటికప్పుడు కోపంగా మరియు హింసాత్మకంగా మారతారు. జమాత్ పట్ల వారి వ్యతిరేకత కారణంగా మరియు కొన్ని సందర్భాల్లో, ప్రభుత్వ రక్షణతో, వారు అన్ని రకాల క్రూరత్వాలకు పాల్పడుతున్నారు. శ్మశానవాటికలు సురక్షితంగా లేవు, ప్రజల ఇళ్ళు కూడా సురక్షితంగా లేవు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ అణచివేత్‌దారులను త్వరగా పట్టుకునే మార్గాలను నిర్ధారించుగాకా! మరియు అహ్మదీలను తన రక్షణలో కాపాడును గాకా!. వారు రబ్వాపై దృష్టి పెట్టారు. అల్లాహ్ దానిని సురక్షితంగా కాపాడును గాకా!.

కొద్దిసేపటి క్రితం, నేను అందరికీ దురూద్ షరీఫ్ మరియు ఇతర ప్రార్థనల వైపు దృష్టి పెట్టమని గుర్తు చేసాను. పాకిస్తాన్‌లోని అహ్మదీలు ముఖ్యంగా ప్రపంచంలోని ప్రతి అహ్మదీ అలాగే వాటిని పఠించాలి.

బంగ్లాదేశ్‌లోని అహ్మదీల కోసం కూడా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని తీవ్రవాదుల చెడు నుండి రక్షించుగాకా!. సిరియాలో కూడా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అల్లాహ్ అహ్మదీయులను వారి అన్ని రకాల దుశ్చర్యల నుండి రక్షించి వారి భద్రతను నిర్ధారించుగాకా!. అదేవిధంగా, ఇతర దేశాలు ఉన్నాయి: ఆఫ్రికాలో దేశాలు ఉన్నాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అహ్మదీయులను తన రక్షణలో ఉంచుకొనుగాకా!.

ఇందు కోసం మరియు వారి స్వంత దేశాల కోసం హృదయపూర్వకంగా ప్రార్థించడం ప్రతి అహ్మదీ విధి. విదేశాలలో నివసిస్తున్న పాకిస్తానీయులు పాకిస్తాన్ కోసం ప్రార్థించాలి. సాధారణంగా ప్రపంచం కోసం మరియు యుద్ధానికి సంబంధించిన పరిస్థితి కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి అమాయక మరియు అణచివేతకు గురైన వ్యక్తిని దాని హానికరమైన పరిణామాల నుండి రక్షించుగాకా!.

ఈ ప్రజలు నూతన సంవత్సరాన్ని గొప్ప ఉత్సాహంతో, బాణసంచా మరియు మెరుపులతో జరుపుకుంటారు, కానీ ప్రతి వ్యక్తి తమ స్వంత ఆనందాన్ని మాత్రమే చూస్తారు. వారికి ఇతరుల బాధ పట్ల సానుభూతి ఉండదు. శక్తివంతమైన దేశాలు బలహీన ప్రజలపై మరియు బలహీన దేశాలపై క్రూరత్వానికి పాల్పడుతూనే ఉన్నాయి. ఈ నూతన సంవత్సరంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ శక్తివంతమైన దేశాల అన్ని కుట్రలను నాశనం చేయుగాక మరియు ప్రపంచవ్యాప్తంగా దేవుని ఏకత్వం స్థాపించబడటం మనం చూడాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దీనిని సాధించడానికి మనకు సహాయం చేయుగాకా!. ఆమీన్.

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విశిష్ట సుగుణాలు:-

" అల్లాహ్ తాలా సంపూర్ణమైన, సదా కొనసాగునట్టి సిద్ధాంతాల విధానాలను ఎలాంటి కష్టము, బాధను అనుభవించకుండానే మనకు మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తెలియజేయడం అల్లాహ్ తాలా యొక్క గొప్ప అనుగ్రహపు చిహ్నముగా చెప్పుకోవచ్చును. ఆనాటి ప్రజలకు ఆ కాలంలో చూపినటు వంటి మార్గము నేటికి అనేక మంది విద్వాంసులకు కూడ అవగతం కాలేదు. అందుకే అల్లాహ్ తాలా అందించిన ఈ అనుగ్రహాలకు, శుభములకు కృతజ్ఞతలు తెలియజేయండి. కృతజ్ఞత అనగా స్వచ్ఛమైన సిద్ధాంతాలను అనుసరించిన తరువాత రెండవ భాగముగా స్వచ్ఛమైన మనస్సుతో సత్కార్యములను ఆచరించుము. ఆపై తమ స్థితిగతులను చక్కదిద్దుకుంటూ ఆ సిద్ధాంతాలపై నిలకడగా ఉండాలని, సత్కార్యములను ఆచరించు భాగ్యమును అనుగ్రహించాలని దుఆలు కూడ చేయవలెను. "

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 149-150)**.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నమ్మకంను గూర్చి ఒక చోట హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాము ఈ విధముగా తెల్పినారు: నిజానికి మనం హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత ఘట్టాలను పరిశీలించినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే విధానాన్ని కల్గి ఉండేవారని, స్వచ్ఛమైన మనస్తత్వం గలవారని, దైవం కొరకు ప్రాణాలు అర్పించువారని, ప్రాణుల సహాయ సహకారలపై ఆశలు పెంచుకోక పోవడం, కేవలం దేవునిపైనే నమ్మకాన్ని కల్గి ఉండేవారనే విషయం ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. అంతేగాకుండా దేవుని ప్రీతి, అభీష్టంలో లీనమై దైవ ఏకత్వమును ప్రచారం చేయడం వలన తనపై ఎలాంటి కష్టాలు వస్తాయి?, అవిశ్వాసుల చేతులలో ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తుంది?, ఏ విధమైన దు:ఖాలను భరించవలసి ఉంటుంది? అనే విషయాలను కూడ ఏ మాత్రం పట్టించుకోలేదు. పైగా అన్ని రకాల కఠినత్వాలను, బాధలను, కష్టాలను ఓర్పుతో భరిస్తూ తన దైవం యొక్క ఆదేశాన్ని నేరవేర్చినారు. ప్రచారం చేయడానికి, ప్రసంగాలు చేయడానికి, హితబోధ చేయడానికి నిబంధనలన్నింటిని పాటించారు. భయపెట్టువారిని చూసి ఏమాత్రం భయపడలేదు. ప్రవక్తలందరిలో ఏ ఒక్కరికి కూడ ఇలాంటి భయంకరమైన పరిస్థితులు ఎదురుకాకున్నను, కేవలం దేవునిపై నమ్మకాన్ని పెంచుకొని భాహ్యాముగా ఎంతో ధైర్యముతో అన్యారాధన మరియు ప్రాణుల ఆరాధనల నుండి అడ్డుకొనుచూ, తీవ్ర వ్యతిరేకత ఎదురైనను శిఖరమువలే నిలకడను ప్రదర్శించిన వారిగా మరే ప్రవక్తను చూపలేరని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను." **(బరాహీనే అహ్మదియ్యా భాగం 2, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట111-112).**

మరల ఉన్నత లక్షణాలలో కృతజ్ఞతభావం కూడ ఒకటి. ఈ ఉత్తమ లక్షణపు శిఖర స్థాయి ఆదర్శమును కూడ మన ప్రియతమ ప్రవక్తయే చూపించారు. ఏ విధముగానైన అన్ని వేళల అల్లాహ్ తాలా యొక్క కృతజ్ఞుడిగా జీవించాలని, అందరి కంటే ఎక్కువ అల్లాహ్ తాలా యొక్క కృతజ్ఞ దాసుడిగా మారాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవకాశాల కోసం ఎదురు చూసేవారు. ఈ క్రమంలోనే ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఈ లక్ష్యము కొరకు హుజూర్ (స) "ఓ నా అల్లాహ్! నీవు నన్ను అధికముగా నీకు కృతజ్ఞతలు తెల్పువాడిగా, అధికముగా నిన్ను స్మరించుకొను వాడిగా మార్చుము" అని దుఆలు చేసేవారు. **(సునన్ అబూ దావూద్, కితాబుల్ వితర్, బాబ్ మా యఖూలూ అర్రిజాలు ఇజా అస్లం, హదీస్ 1510)**

మరొక కథనములో ఈ పదాలు అధికముగా జోడించడబడ్డాయి. ఓ అల్లాహ్! నేను అందరి కంటే ఎక్కువగా నీకు కృతజ్ఞతలు తెల్పువాడిగా, నీ హితబోధనలను అనుసరించువాడిగా, నీ వసియ్యత్‌ను గుర్తుంచుకునే వాడిగా తీర్చిదిద్దుము. **(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 3, పుట 216, హదీస్ 8087, ముసన్నిద్ అబూ హురైరహ్, ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహరూత్ 1998)**

ఒక సందర్భములో హుజూర్ సల్లల్లాహు అలై హి వలస్లం ఒక రొట్టెను ఖర్జూర పండుతో కలిపి తినుచూ, ఈ ఖర్జూర పండే ఈ రొట్టెకు కూర వంటిది అని తెల్పుతూ అందుకు కూడ కృతజ్ఞతలు తెల్పినారు. **(సునన్ అబూ దావూద్, కితాబుల్ అత్అమతు, బాబ్ ఫి తమ్రతు, హదీస్ 3830)**

ఎక్కువగా హుజూర్ (స) పచ్చడితోగాని, నీటిలో నానపెట్టిగాని రొట్టెను తినేవారు. అయినా కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపేవారు. **(సహీహుల్ అసర్వ జమీలుల్ అబర్ మిన్ సీరత్ ఖైరుల్ బషర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 1, పుట 254, మక్తబతు రవాఅల్ మమ్లుకతు, జిద్దా 2010)**

# జుమా ప్రసంగము

నిరపరాధి అయినా ఒక స్త్రీని జైలులో పెట్టి, ఆమెను నిర్దోషిగా చంపి, అది కూడ ఈ కథనంలో చెప్పినట్లుగా ఆమెను చంపడం అనే విషయంలో హేతుబద్ధత లేని పని అని తెలుసుకోవాలి. యుద్ధభూమిలోనే స్త్రీలను చంపడాన్ని ఇస్లాం తీవ్రంగా నిషేధిస్తుంది' (సీరతు ఖాతమున్నబియ్యీన్ (స))

---

ప్రవక్త (స) గారి సహచరులు ఉమ్మే కిర్ఫా కంటే తీవ్రమైన నేరస్థులను, పురుష నర హంతకులను, శత్రువులను కూడ ఇంత కఠినముగా శిక్షించనప్పుడు జైద్ బిన్ హరిస్ రజి వంటి బాగా తెలిసిన సహచరుడి పర్యవేక్షణలో ఒక వృద్ధ మహిళతో ఈ విధంగా వ్యవహరించారని అనుకోవడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదు.

---

ఉమ్మే కిర్ఫా యొక్క 'అనాగరిక హత్య' కథనం ఆధారం లేని, పూర్తిగా ఒక తప్పుడు కథనం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఇస్లాం శత్రువులు లేదా కపట వ్యక్తుల యొక్క 'అనుగ్రహం' కారణంగా, కొన్ని చారిత్రక కథనాలలోకి ప్రవేశించింది. నిజానికి ఈ యుద్ధం యొక్క వాస్తవికత ముస్లిం మరియు అబూ దావూద్ పేర్కొన్న దానికంటే మరేమీ కాదు.

---

అయితే, ఇస్లాం విషయానికొస్తే, అది ఇటువంటి తప్పుడు భావోద్వేగాలకు దూరంగా ఉందని మేము అంగీకరిస్తున్నాము. ఇది ఒక నేరస్థుడిని నేరస్థుడిగా సూచిస్తుంది మరియు అతని శిక్షను జాతికి మరియు సమాజానికి ఉత్తమముగా భావిస్తుంది. ఇది ఒక కుళ్ళిన బాగాన్ని శరీరం నుండి కత్తిరించాలని బోధిస్తుంది. అంతేగాకా ఒక కుళ్ళిన శరీర భాగం ఆరోగ్యకరమైన భాగాలను నాశనం చేయాలని కోరుకోదు.

---

బనూ ఫజార మరియు అబ్దుల్లాహ్ బిన్ అతీఖ్ యుద్ధాలు మరియు మదీనాలో అల్లరులు, అలజడులు పుట్టించాలని ప్రయత్నించే యూదుడైన అబూ రాఫిఅ హత్యకు గల కారణాలు మరియు పరిస్థితుల విస్తారమైన వివరణల ప్రస్తావన.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 10 జనవరి 2025, ( 10 సులహ్ 1404హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగానికి ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటి దండయాత్రలు మరియు యుద్ధాలకు సంబంధించిన వృత్తాంతాలు చర్చించ బడుతున్నాయి. వాటిలో బాను ఫజారా దండయాత్ర కూడా ఉంది. బాను ఫజారాపై దండయాత్రకు సంబంధించి, ఉమ్మే కిర్ఫా హత్యకు సంబంధించిన ఒక సంఘటన చరిత్రలో నమోదు చేయబడింది. కొంతమంది చరిత్రకారులు దీనిని నమోదు చేసిన విధానం అది కల్పితమని స్పష్టంగా చూపిస్తుంది. అత్తబ్ఖాతుల్-కుబ్రాలో, వలస తర్వాత ఆరవ సంవత్సరంలో, హజ్రత్ జైద్ బిన్ హరిస్ రజి వాణిజ్యం కోసం సిరియాకు ప్రయాణించారని నమోదు చేయబడింది. ఆయన తనతో పాటు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరుల వస్తువులను తీసుకువెళుతున్నాడు. ఆయన వాది'ఉల్-ఖురా' సమీపంలోకి చేరుకున్నప్పుడు, బాను ఫజారా శాఖకు చెందిన బను బదర్ తెగకు చెందిన కొంతమందిని ఆయన ఎదుర్కొన్నారు. వారు ఆయనను మరియు ఆయన సహచరులను కొట్టి, వారి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. హజ్రత్ జైద్ రజి కోలుకున్న తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి ఈ సంఘటన గురించి హుజూర్ (స)కు తెలియజేశారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనను ఈ ప్రజల వైపుకు, అంటే తనపై దాడి చేసిన వారి వైపుకు పంపారు. ముస్లింలు పగలు దాక్కుని రాత్రిపూట ప్రయాణం చేసేవారు. అయితే, బను బదర్ వారి కదలికల గురించి తెలుసుకున్నారు. అయినా కూడ హజ్రత్ జైద్ రజి మరియు అతని సహచరులు ఉదయం వారిని చేరుకుని, "అల్లాహు అక్బర్" అని నినాదాలు చేస్తూ, అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ చుట్టుముట్టారు. వారు ఉమ్మే కిర్ఫాను, ఆమె అసలు పేరు ఫాతిమా బిన్త్ రబియా బిన్ బదర్ మరియు ఆమె కుమార్తె జరియా బిన్త్ మాలిక్ బిన్ హుదైఫా బిన్ బదర్‌ను బంధించారు. హజ్రత్ సలామా బిన్ అక్వా రజి జరియాను బంధించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించారు. ఆ తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెను హజ్న్ బిన్ అబీ వహాబ్ కు ఇచ్చారు.

నేను చెప్పినట్లుగా, కొన్ని చరిత్ర పుస్తకాలలో, ఉమ్మే కిర్ఫా హత్య సంఘటనను వింతైన రీతిలో ప్రదర్శించారు, ఇస్లామిక్ బోధనలు మరియు ఆచారాల దృష్ట్యా, దీనిని అంగీకరించడం అసాధ్యం.

అయినప్పటికీ, కొన్ని చరిత్ర పుస్తకాలలో, ఖైస్ బిన్ ముహస్సిర్ ఉమ్మే కిర్ఫా వైపు వెళ్ళాడని నమోదు చేయబడింది. ఆమె ఒక వృద్ధ మహిళ అయినప్పటికి ఖైస్ ఆమెను దారుణంగా చంపాడు. అతను ఆమె రెండు కాళ్ళను రెండు వేర్వేరు ఒంటెలకు కట్టాడు. తరువాత అతను ఒంటెలను వ్యతిరేక దిశల్లో పరుగెత్తేలా చేశాడు, తద్వారా ఆ స్త్రీని ముక్కలు చేశాడు. ఖైస్ మరో ఇద్దరు పురుషులను కూడా చంపాడు. హజ్రత్ జైద్ రజి ఈ యాత్ర నుండి తిరిగి వచ్చి పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తలుపు తట్టినప్పుడు, హుజూర్ (స) తన వస్త్రాన్ని సరిచేసుకుంటూ జైద్ వైపు ముందుకు నడిచారు. ఆపై వారి ని కౌగిలించుకుని ముద్దు పెట్టుకుని, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు జైద్ రజి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి విజయం ప్రసాదించిన విధానాన్ని మరియు ఘటనను గూర్చి హుజూర్ (స)కు తెలియజేశారు. **(అత్తబ్ఖాతుల్ -కుబ్రా, వాల్యూమ్. 2, దారుల్-కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, పేజీ. 69) ( కితాబ్-ఉల్-మఘాజీ, వక్దీ, వాల్యూమ్. 2, దారుల్-కుతుబుల్-ఇల్మియా, బీరుట్, పేజీ. 61)** ఈ కథనంలో, ఈ స్త్రీని ముక్కలు ముక్కలుగా చేసినట్లు ప్రస్తావించబడింది. అయితే, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఈ సంఘటనను అసాధారణమైన రీతిలో మరియు బలమైన ఆధారాలతో వివరించారు.

వారు రజి ఇలా వ్రాస్తున్నారు: "పైన పేర్కొన్న హజ్రత్ అబూ బకర్ రజి దండయాత్ర స్థానంలో, ఇబ్న్ సాద్ జైద్ బిన్ హరిస్ రజి సైన్యాధిపతిగా ఉన్న యాత్ర గురించి ప్రస్తావించాడు. మరో మాటలో చెప్పాలంటే, హజ్రత్ అబూ బకర్ రజికు బదులుగా జైద్ బిన్ హరిస్ రజిను ఈ యాత్రకు కమాండర్‌గా ఇబ్న్ సాద్ పేర్కొన్నాడు. అంతేకాకుండా, వివరాలలో కూడా భిన్నంగా, ఈ యాత్ర వాడీ'ఉల్-ఖురా' సమీపంలో నివసించిన బను ఫజారాను క్రమశిక్షణలో పెట్టడానికే అని ఆయన రాశారు. ఆమె ముస్లింల వాణిజ్య యాత్రపై దాడి చేసి, వారి సంపద మరియు వస్తువులన్నింటినీ దొంగిలించింది. ఈ దుష్ట సమూహం వెనుక ఉన్న చోదక శక్తి ఉమ్మే కిర్ఫా అనే వృద్ధురాలు, ఆమె ఇస్లాంకు బద్ధ శత్రువు. ఈ మహిళ పట్టుబడినప్పుడు, జైద్ పార్టీకి చెందిన ఖైస్ అనే వ్యక్తి ఆమెను చంపాడు. అయితే ఇబ్న్ సాద్ ఈ హత్య కథను ఈ విధముగా వివరించాడు, ఆమె రెండు కాళ్ళను రెండు వేర్వేరు ఒంటెలకు కట్టివేసి, ఆపై ఈ రెండు ఒంటెలను వ్యతిరేక దిశల్లోకి తరిమికొట్టారు, దీని కారణంగా ఈ మహిళ అక్షరాలా రెండు ముక్కలుగా విడిపోయింది. ఆ తరువాత, ఆమె శవాన్ని ఆ మహిళ కుమార్తె అయినా సలామా బిన్ అక్వా'రాకు అప్పగించారు. ఈ కథనే కొంతవరకు ఇబ్న్ ఇషాక్ కూడా సంక్షిప్తంగా, స్పష్టముగా మరియు వైవిధ్యంగా ప్రస్తావించారు.

"ఈ కథనంను ఆధారం చేసుకొని ఇతర యూరోపియన్ చరిత్రకారుల కంటే ఎక్కువ వివరాలను అందించడంలో అలవాటు పడిన సర్ విలియం మ్యుయిర్ (ఒక ఓరియంటల్ శాస్త్రవేత్త), ముస్లింల 'అనాగరిక స్ఫూర్తి'కి ఉదాహరణగా ఈ సంఘటనను తన పుస్తకంలో హైలైట్‌గా చాలా ఉత్సాహంగా పేర్కొన్నాడు. వాస్తవానికి, సర్ విలియం మ్యుయిర్ తన పుస్తకంలో దీనిని చేర్చడానికి కారణం ముస్లింలు ఈ

యుద్ధంలో క్రూరమైన పనికి పాల్పడ్డారని రాశారు. అందుకని, మిస్టర్ ముయిర్ ఇలా రాశారు:

ఈ సంవత్సరం ముస్లింలు అనేక యుద్ధాల కారణంగా మదీనా నుండి అనేక సార్లు బయటికి వెళ్ళవలసి వచ్చింది. కానీ వాటి గురించి ప్రస్తావించాల్సిన అవసరం లేదు, (అతను కొనసాగిస్తున్నాడు) కానీ ముస్లింలు ఒక యుద్ధంలో చేసిన క్రూరమైన ఒక పనిని నేను ప్రస్తావించకుండా ఉండలేక పోతున్నాను. ఎందుకనగా ముసల్మానుల వైపు నుండి చేపట్టిన అత్యంత కిరాతకమైన ఘటన అది. విలియం ముయిర్ ఇలా వ్రాశాడు.

దీని విశ్లేషణలో, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా రాశారు: "ఒక చరిత్రకారుడు ఒక వ్యక్తి యొక్క క్రూరత్వంను రుజువు చేయడానికి, దానిని తన పుస్తకంలో ముఖ్యాంశంగా పొందపర్చడం అనేది వాస్తవానికి అతను నిష్పాక్షిక పరిశోధకుడిగా పేర్కొనబడటానికి అర్హుడు కాదు. (అతను ఇతర సంఘటనలను వదిలివేస్తానని కానీ దీనిపై మాత్రమే దృష్టి పెడతానని అతను స్వయంగా రాశాడు. ఇది అతను పక్షపాతంతో ఉన్నాడని మరియు పూర్తి పరిశోధన చేయడానికి ఇష్టపడడని చూపిస్తుంది.) ఎందుకంటే అటువంటి వ్యక్తి (పక్షపాతంతో ఉన్నవాడు) ఈ క్రూరత్వపు సంఘటన నిజమా కాదా అని దర్యాప్తు చేయడంపై శ్రద్ధ చూపుతాడని ఎప్పుడూ ఆశించలేము, ఎందుకంటే అలా చేయడం ద్వారా, అతనికి అనుకూలంగా ఉన్న రుజువు అతని నుండి పోతుంది. ఏదేమైనా, మిస్టర్ ముయిర్ తన పుస్తకంలో ఈ కథనాన్ని ప్రత్యేక ఉత్సాహంతో రాశారు. అయితే, ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా, ఈ సంఘటన పూర్తిగా తప్పు మరియు వర్గీకరణపరంగా నిరాధారమైనది. ఇంకా, రికార్డు మరియు హేతుబద్ధత పరంగా, ఈ కథనం కల్పితమని నిరూపించబడింది.

" విజ్ఞతతో చూసినచో నిరపరాధి అయినా ఒక స్త్రీని జైలులో పెట్టి, ఆమెను నిర్దోషిగా చంపి, అది కూడ ఈ కథనంలో చెప్పినట్లుగా ఆమెను చంపడం అనే విషయంలో హేతుబద్ధత లేని పని అని తెలుసుకోవాలి. యుద్ధభూమిలోనే స్త్రీలను చంపడాన్ని ఇస్లాం తీవ్రంగా నిషేధిస్తుంది"

ఈ విషయంలో అనగా స్త్రీలను చంపకూడదు అని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇప్పటికే మనకు సూచనలను చేశారు.

"...... ఒక సందర్భంలో, శత్రు తెగకు చెందిన ఒక స్త్రీ యుద్ధభూమిలో చనిపోయి కనిపించింది. మరియు ఆమె ఏ పరిస్థితులలో మరియు ఎవరి చేతితో చంపబడిందో తెలియకపోయినా, ఆ చర్యను చూసిన ప్రవక్త (స) చాలా అసంతృప్తి చెందారని ఒక హదీసులో ప్రస్తావించబడింది. ఇలా మరలా ఎన్నడు జరగకూడదు అని ప్రవక్త (స) తన సహచరులకు గట్టిగా చెప్పారు. " ఏ స్త్రీని చంపకూడదు "అదేవిధంగా, ప్రవక్త (స) ఎప్పుడైనా సైన్యాన్ని పంపినప్పుడు, అన్ని ఇతర సలహాలతో పాటు, తన సహచరులకు స్త్రీలను మరియు పిల్లలను చంపకూడదని సలహా ఇచ్చేవారని కూడా ప్రస్తావించబడింది.

"ఈ ప్రాథమిక నియమాలను ఉనికిలోకి తీసుకున్నచో, సహచరులు మరియు వారిలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యుడు లాంటి జైద్ బిన్ హారిస్ రజి, ఒక స్త్రీని చంపడం లేదా చంపించడం జరిగిందని ఇబ్నే సఅద్ పేర్కొనడం ఏమాత్రం అంగీకరించబడని అంశం. నిస్సందేహంగా, ఈ కథనంలో, హత్య చేసినట్లు జైద్ రజికు ఆపాదించబడలేదు. అది మరొక ముస్లింకు ఆపాదించబడింది. కాని ఈ సంఘటన జైద్ రజి ఆధ్వర్యంలో జరిగింది, ఏ విధంగానైనా, అంతిమ బాధ్యత అతనిపైనే ఉంటుంది. అంతేకాకుండా, జైద్ రజికు సంబంధించి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను పూర్తిగా తెలుసుకుని, తన పర్యవేక్షణలో ఇలాంటిది జరగడానికి అతను అనుమతించాడని భావించడం ఏమాత్రం అంగీకరించబడదు. నిస్సందేహంగా ఒక స్త్రీ నేరం చేస్తే, ఆమెకు ఆ నేరానికి శిక్ష లభిస్తుంది. అంతేగాని ఒక మతం యొక్క షరియా లేదా ఒక దేశ చట్టం, ఒక స్త్రీ నేరానికి శిక్ష పడకుండా అడ్డుకోలేదు. మహిళలు శిక్షించ బడటం లేదా హత్యలు చేసినట్లుగా ప్రతిరోజు వార్తలలో ముద్రించబడతాయి. అయితే, కేవలం మతపరమైన వైరం కారణంగా ఒక స్త్రీని చంపడం, ముఖ్యంగా ఈ కథనంలో వివరించిన విధంగా ఆమెను చంపడం అనే ఘటన ప్రవక్త (స) యొక్క ప్రాథమిక బోధనలు మరియు మొత్తం ఇస్లామిక్ చరిత్ర స్పష్టంగా తిరస్కరించుతుంది. ఒకవేళ ఈ మహిళ ఒక నేరస్థురాలని మరియు వివిధ కథనాలలో చెప్పినట్లుగా, ఆమె ప్రవక్త (స) ను హత్య చేయడానికి కుట్ర పన్నిందని మరియు ఈ కారణంగా, ఆమెపై హత్య నేరం క్రింద చట్టబద్ధంగా శిక్ష జారీ చేయబడితే, అది సరైనదే అవుతుంది. కానీ ప్రశ్న ఏమిటంటే: ప్రవక్త (స) గారి సహచరులు ఉమ్మే కిర్ఫా కంటే తీవ్రమైన నేరస్థులను, పురుష నర హంతకులను, శత్రువులను కూడ ఇంత కఠినముగా శిక్షించనప్పుడు జైద్ బిన్ హారిస్ రజి వంటి బాగా తెలిసిన సహచరుడి పర్యవేక్షణలో ఒక వృద్ధ మహిళతో ఈ విధంగా వ్యవహరించారని అనుకోవడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదు.

అందువల్ల, హేతుబద్ధమైన దృక్కోణంలో చూసినచో, ఈ కథనం అబద్ధం మరియు కల్పితం అని స్పష్టంగా తెలుస్తుంది. మరియు నిష్పాక్షిక వ్యక్తి ఎవరు కూడ ఈ ఘటనను అనుమానాస్పధ కోణంలో చూడుటకు ఇష్టపడడు.

ఇప్పుడు కథనం యొక్క అంశంగా మిగిలిపోయింది. అందువల్ల, మొదటగా, ఇబ్న్ సాద్ లేదా ఇబ్న్ ఇషాక్ ఈ కథనానికి ప్రామాణికతను అందించలేదు మరియు నమ్మదగిన ప్రామాణికం లేకుండానే, ఇలాంటి కథనాలు అనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క స్పష్టమైన సూచనలకు మరియు సహచరుల సాధారణ మరియు ప్రసిద్ధ అభ్యాసానికి విరుద్ధంగా ఉన్న ఈ రకమైన కథనాన్ని అస్సలు అంగీకరించలేము. రెండవది, ఈ కథనం సహీహ్ ముస్లిం మరియు సునన్ అబీ దావూద్‌లలో ప్రస్తావించబడింది, ఇవి రెండు చాలా ప్రామాణికమైన హదీసు పుస్తకాలు, కానీ ఉమ్మే కిర్ఫా చంపబడిన ప్రస్తావన వాటిలో అస్సలు ప్రస్తావించ బడలేదు. ఇంకా, ఇతర వివరాల దృష్ట్యా చూసినచో, ఈ కథనం ఇబ్న్ సాద్ మరియు ఇతరుల కథనాలకు భిన్నంగా ఉంది. అంతేకాకుండా, సహీహ్ అహదీత్‌లు ఖచ్చితంగా మరియు విశ్వవ్యాప్తంగా చాలా నమ్మదగినవి మరియు ప్రాధాన్యతకు అర్హమైనవిగా అంగీకరించబడ్డాయి. ఈ కారణంగా, ఇబ్న్ సాద్ మరియు ఇతరుల కథనం సహీహ్ ముస్లిం మరియు సునన్ అబీ దావూద్‌లతో పోలిస్తే ఎటువంటి బరువును కలిగి లేదు. ఇబ్న్ సాద్ మరియు ఇబ్న్ ఇషాక్ తమ కథనాలను ఎటువంటి ధృవీకరణ లేకుండా ప్రస్తావించినప్పుడు, మరోవైపు, ఇమామ్ ముస్లిం మరియు అబూ దావూద్ తమ కథనాలకు పూర్తి ధృవీకరణను అందించారని మనం గుర్తుంచుకున్నప్పుడు ఈ వ్యత్యాసం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ఏ విధంగానైనా, చాలా వివేకంతో పనిచేసిన ముహద్దీసిలు పాటించిన జాగ్రత్తతో పోలిస్తే, చరిత్రకారుల సాధారణ కథనాలకు ఎటువంటి విలువ లేదు.

"ఈ కథనం సహీహ్ ముస్లిం మరియు సునన్ అబీ దావూద్ లలో నమోదు చేయబడినది. కాని ఇందులో ఉమ్మే కిర్ఫా హత్య గురించి ప్రస్తావించబడలేదు. ముస్లిం మరియు అబూ దావూద్ కథనంలో, ఉమ్మే కిర్ఫా పేరు ప్రస్తావించబడలేదు పైగా సైన్యాధిపతి పేరు కూడా జైద్ రజికు బదులుగా అబూ బకర్ రజిగా నమోదు చేయబడింది. ఏదేమైనా, ఈ యుద్ధంను మరొక యుద్ధం అని మనం త్రోసిపుచ్చలేము. ఎందుకంటే మిగిలిన ముఖ్యమైన వివరాలు అన్ని ఒకే విధంగా ఉన్నాయి. ఉదాహరణకు:

ఈ రెండు కథనాలలో ఈ యుద్ధం బనూ ఫజారాకు వ్యతిరేకంగా జరిగిందని వివరించబడింది.

ఈ రెండు కథనాలలో బానూ ఫజారా అధిపతి ఒక వృద్ధ మహిళ అని ప్రస్తావించబడింది.

రెండు కథనాలు మహిళను ఖైది చేసినట్లుగా ప్రస్తావిస్తున్నాయి.

ఈ రెండు కథనాలలో ఈ మహిళకు ఒక కుమార్తె ఉందని, ఆమె కూడా ఆమెతో పాటు జైలులో ఉందని ప్రస్తావించబడింది.

రెండు కథనాలలో ఈ అమ్మాయి సలామా బిన్ అక్వా'రాకు ఇవ్వబడిందని ప్రస్తావించబడింది.

'ఇవి కాకుండా, ఇతర వాస్తవాలలో కూడా సారూప్యతలు ఉన్నాయి. ఇప్పుడు ఆలోచించండి, ఈ ముఖ్యమైన మరియు ప్రాథమిక సారూప్యతల సమక్షంలో, ఇవి రెండు వేర్వేరు కథనాలు అని ఏ వ్యక్తి ఊహించుకోలేడు.

అయితే, మనం ఈ హేతుబద్ధమైన వాదనపై మాత్రమే ఆధారపడము. నిజానికి, సహీహ్ ముస్లిం మరియు సునన్ అబీ దావూద్ కథనం ఇబ్న్ సాద్ మరొక విధంగా నమోదు చేసిన ఒకటేనని గత పరిశోధకులు స్పష్టంగా రాశారు. అందువల్ల, 'అల్లామా జుర్కానీ, ఇమామ్ సుహైలి మరియు 'అల్లామా హలబీ లు ఉమ్మే కిర్ఫా కథలో ఇబ్న్ సాద్ మరియు ఇబ్న్ ఇషాక్ తప్పుగా ప్రస్తావించిన అదే కథనం ఇదేనని స్పష్టంగా రాశారు. అయితే, దీనికంటే ఎక్కువగా, ఇది ఒకే కథనం అని రుజువు ఏమిటంటే, తబరి ఈ రెండు కథనాలను పక్కపక్కనే (ఒకదానితో ఒకటి) ప్రస్తావించారు మరియు ఈ రెండు కథనాలు ఒకే విషయం అని స్పష్టంగా రాశారు.

"కాబట్టి, ముస్లిం మరియు అబూ దావూద్ నమోదు చేసిన సలామా బిన్ అక్వారా కథనంలో, ఇబ్న్ సాద్ మరియు ఇబ్న్ హిషామ్ 'ఉమ్మే కిర్ఫా' యుద్ధం పేరుతో తప్పుగా నమోదు చేశారని పేర్కొనడం జరిగింది. అంతేకాకుండా, సిహా కథనం (అంటే, ఆరు ప్రామాణిక హదీసు పుస్తకాల కథనాలు) ప్రామాణీకరణతో ప్రస్తావించబడింది మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తి ద్వారా వివరించబడింది, ఏ సందర్భంలోనైనా, ఇబ్న్ సాద్ మరియు ఇబ్న్ హిషామ్ యొక్క ప్రామాణీకరించబడని కథనానికి ప్రాధాన్యతనిస్తుంది. ఈ కారణంగా, ఉమ్మే కిర్ఫా యొక్క 'అనాగరిక హత్య' కథనం ఆధారం లేని, పూర్తిగా ఒక తప్పుడు కథనం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఇస్లాం శత్రువులు లేదా కపట వ్యక్తుల యొక్క 'అనుగ్రహం' కారణంగా, కొన్ని చారిత్రక కథనాలలోకి ప్రవేశించింది. నిజానికి ఈ యుద్ధం యొక్క వాస్తవికత ముస్లిం మరియు అబూ దావూద్ పేర్కొన్న దానికంటే మరేమీ కాదు.

చరిత్రలో ఒక తప్పుడు కథనం నమోదు కావడం ఆశ్చర్యకరమైన విషయం

ఏమికాదు. ఎందుకంటే అలాంటి ఉదాహరణలు ప్రతి దేశం మరియు జాతి చరిత్రలో కనిపిస్తాయి. అయితే, సర్ విలియం లాంటి వ్యక్తి ఈ తప్పుడు కథనాన్ని ఎటువంటి దర్యాప్తు చేయకుండా తన పుస్తకంలో పొందుపర్చడానికి గల ముఖ్యో ఉద్దేశం అది ముస్లింల క్రూరమైన చర్యకు ఉదాహరణ అని నిరూపించడమే అని అంగీకరించడం ఆశ్చర్యకరం.

(సిరత్ ఖాతమున్నబియ్యాన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 717-721)

ఏదేమైనా, ఈ సంఘటన కల్పితం, ఇలా ఎప్పుడూ జరగలేదు.

చరిత్రలో అబ్దుల్లా బిన్ అతిక్ అబూ రఫీపై చేసిన దండయాత్ర గురించి కూడ ప్రస్తావన ఉంది. ఇబ్న్ సాద్ ఈ దండయాత్ర హిజ్రి 6వ సం॥ రమజాన్ మాసం లో జరిగిందని వివరించాడు. **(అత్తభ్భాతుల్- వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 70)**

వివిధ చరిత్ర పుస్తకాల నుండి తన పరిశోధనల దృష్ట్యా, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి దీని గురించి ఈ క్రింది విధంగా రాశారు:

"అబూ రఫీ హత్యకు సంబంధించిన కథనాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. బుఖారి జుహ్రీని అనుసరిస్తూ, ఖచ్చితమైన తేదిని ప్రస్తావించకుండానే ఇది కాబ్ బిన్ అష్రఫ్ హత్య తర్వాత జరిగిందని పేర్కొన్నాడు, మొత్తానికి అది నిజం. బహుశా ఈ రెండు కథనాలు కలిసి ప్రస్తావించబడి ఉండవచ్చు (రెండూ పక్కపక్కనే వివరించబడ్డాయి) ఎందుకంటే వాటి స్వభావం ఒకేలా ఉంటుంది. తబరి ఈ యుద్ధాన్ని హిజ్రి 3వ సం॥ లో, కాబ్ బిన్ అష్రఫ్ ఘటన సంభవించిన తర్వాత అని పేర్కొన్నాడు. వాకిది దీనిని హిజ్రి 4వ సం॥ లో అని పేర్కొన్నాడు. ఇబ్న్ ఇషాక్‌ను ప్రస్తావిస్తూ, ఇబ్న్ హిషామ్ దీనిని హిజ్రి 5 వ సం॥ చివరిలో జరిగిన బాను ఖురైజా యొక్క ఘజ్వా తర్వాత జరిగినట్లు నమోదు చేశాడు మరియు ఈ విధంగా, ఇది హిజ్రీ 6వ సంవత్సరం ప్రారంభంలో జరిగినట్లు పరిగణించవచ్చు. అయితే, ఇబ్న్ సాద్ దీనిని ప్రత్యేకంగా హిజ్రీ 6వ సంవత్సరంలో జరిగిందని నమోదు చేశాడు మరియు చాలా మంది చరిత్రకారులు ఇబ్న్ సాద్ వైఖరిని తీసుకున్నారు. అల్లాహ్ కు బాగా తెలుసు." **(సిరత్ ఖాతమున్నబియ్యాన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 726)**

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొన్నాడు. అహ్‌జాబ్ మరియు బనూ ఖురైజా యుద్ధాలు ముగిసిన తర్వాత, అబూ రాఫీఅ అని కూడా పిలువబడే సలాం బిన్ అబుల్-హుకైక్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా బలగాలను సేకరించడం ప్రారంభించాడు. ఉహుద్ యుద్ధానికి ముందే ఔస్ తెగ వారు కాబ్ బిన్ అష్రఫ్ అనే యూద వ్యక్తిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు వ్యతిరేకముగా శత్రుత్వంలో రెచ్చగొట్టారు. ఫలితముగా ఇతడు హత్య చేయబడ్డాడు. అందువల్ల, ఖజ్రాజ్ తెగవారు ఆ సమయంలో ఖైబర్‌లో ఉన్న సలాం బిన్ అబూ అల్-హుకైక్‌ను చంపడానికి పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అనుమతి కోరారు. అందుకు హుజూర్ (స) వారికి అనుమతిని ఇచ్చారు. ఈ రెండు తెగలు, అనగా ఔస్ మరియు ఖజ్రాజ్, రెండు పరుగు పందెం ఒంటెల వలె ఒకరితో ఒకరు పోటీ పడుతూ హుజూర్ (స)కు సేవలు చేసేవారు. ఆస్ తెగ వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఏదైనా సాధించినప్పుడు, ఖజ్రాజ్ ఇలా అనేవారు. "ఈ కార్యం ద్వారా, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో మరియు ఇస్లాంలో మనకంటే ఎక్కువ గొప్పదనాన్ని పొందుతారు." కాబట్టి వారు కూడ ఇలాంటి ఏదేని కార్యం చేసే వరకు విశ్రాంతి తీసుకునేవారు కాదు. అదేవిధంగా, ఖజ్రాజ్ ఏదైనా గుర్తించదగినది చేసినప్పుడు, ఔస్ దానిని సరిపోల్చడానికి ప్రయత్నించే వారు. ఔస్ ప్రజలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల శత్రుత్వం కల్గియున్న కాబ్ బిన్ అష్రఫ్‌ను చంపినప్పుడు, ఖజ్రాజ్ వారు ఇలా ప్రకటించారు, "అల్లాహ్ ప్రమాణం!, దీని కారణంగా ఔస్ తెగ మమ్మల్ని ఎప్పటికీ అధిగమించదు!" సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరికి తీసుకువెళ్ళే పనులలో వారు పోటీ పడ్డారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల శత్రుత్వంలో కాబ్ బిన్ అష్రఫ్‌తో సమానం ఎవరు ఉండవచ్చో అని వారు ఆలోచించారు. ఫలితముగా ఖైబర్ లేదా హిజాజ్ దేశంలో ఉన్న ఇబ్న్ అబీ అల్-హుకైక్‌ను వారు జ్ఞాపకం గుర్తుచేసుకున్నారు. ఇబ్న్ సాద్ నివేదించిన ప్రకారం, ఖజ్రాజ్ అబూ రఫీ బిన్ అబీ అల్-హుకైక్ ఘత్ఫాన్ తెగను మరియు చుట్టుపక్కల ఉన్న బహుదైవారాధకులను సమీకరించి, ప్రవక్త (స) తో పోరాడటానికి వారికి గణనీయమైన స్టైఫండ్ ఏర్పాటు చేసాడు. కాబట్టి ఖజ్రాజ్ అతన్ని చంపడానికి ప్రవక్త (స) నుండి అనుమతి కోరారు. హుజూర్ (స) అందుకు అనుమతిని ఇచ్చారు. ఆ విధంగా, బను సలామా నుండి ఖజ్రాజ్ తెగకు చెందిన ఐదుగురు వ్యక్తులు బయలుదేరారు: అబ్దుల్లా బిన్ అతిక్, మసూద్ బిన్ సినాన్, అబ్దుల్లా బిన్ ఉనైస్ జోహని - అతను అన్సార్ యొక్క మిత్రపక్షకుడు - అబూ ఖతాదా హరిస్ బిన్ రిబి, మరియు ఖుజాయ్ బిన్ అస్వద్. వీరందరు బయలు దేరినారు. ముహమ్మద్ బిన్ ఉమర్ మరియు ఇబ్న్ సాద్ ప్రకారం, అస్లాం తెగకు చెందిన అన్సార్ యొక్క మిత్రపక్షకుడైన అస్వద్ బిన్ ఖుజాయ్. బారాఅ బిన్ అజీబ్ అబ్దుల్లా బిన్ ఉత్బాను జోడించాడు, సహీహ్ బుఖారీలో ప్రస్తావించబడినట్లుగా, వారు ఆరుగురు అయ్యారు. ఇబ్న్ ఉక్బా మరియు సుహైలి అసద్ బిన్ హరామ్‌ను జోడించడంతో మొత్తం సంఖ్య ఏడుకు చేరింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లా బిన్ అతిక్ ను వారి నాయకుడిగా నియమించారు మరియు స్త్రీలను మరియు పిల్లలను చంపకుండా వారిని నిషేధించారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 102)** ఇక్కడ కూడా, దైవ ప్రవక్త (స) స్త్రీలను మరియు పిల్లలను చంపవద్దని నిస్సందేహంగా చెప్పారు.

సహీహ్ బుఖారీలో, అబూ రఫీ హత్య వివరాలు ఈ విధంగా వివరించబడ్డాయి:

హజ్రత్ అబూ రఫీ ప్రవక్త (స) కు గొప్ప హాని కలిగించేవాడని మరియు హుజూర్ (స) శత్రువులకు సహాయం చేసేవాడని బారాఅ బిన్ అజీబ్ నివేదించాడు. అతను హిజాజ్ దేశంలోని తన కోటలో నివసించాడు. వారు సమీపించేటప్పుడు, సూర్యుడు అస్తమించాడు మరియు ప్రజలు తమ మందలతో తిరిగి వచ్చారు. అబ్దుల్లా బిన్ అతిక్ తన సహచరులతో, "నేను ముందుకు వెళ్లి ద్వారపాలకుడి చుట్టూ ఒక మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నించే వరకు మీ ప్రదేశాలలో ఉండండి, తద్వారా నేను ప్రవేశించగలను" అని అన్నాడు. అతను వెళ్లి ద్వారం దగ్గరకు వెళ్లి, కాలకృత్యాలను తీర్చుకుంటున్నట్లుగా తన వస్త్రాన్ని చుట్టుకున్నాడు మరియు అందరూ లోపలికి వెళ్ళారు. ఒక కథనంలో ఇలా గలదు. అబ్దుల్లా బిన్ అతిక్ కోటలోకి ప్రవేశించడానికి ఒక ప్రణాళికను రూపొందించడం ప్రారంభించానని, ఏదైనా సాకు కోసం వెతుకుతున్నానని చెప్పాడు. ఈలోగా, కోటలోని ప్రజలు తమ గాడిదలలో ఒకటి తప్పిపోయిందని గ్రహించి, ఒక లాంతరు తీసుకొని దాని కోసం వెతుకుతూ బయలుదేరారు. అతను ఇలా అంటాడు, "వారు నన్ను గుర్తుపట్టగలరేమోనని నేను భయపడ్డాను." ఈ సహచరుడు ఇలా అన్నాడు, "నేను కాలకృత్యాలను తీర్చుకుంటున్నట్లుగా నా తలను కప్పుకున్నాను (ఇది బుఖారీ కథనం ప్రకారం). ద్వారపాలకుడు పిలిచి, 'ఓ దేవుని సేవకుడా, నువ్వు లోపలికి వెళ్లాలనుకుంటే లోపలికి రండి, నేను తలుపు మూసివేయాలనుకుంటున్నాను' అని అన్నాడు. నేను లోపలికి ప్రవేశించి, లోపలికి వెళ్ళిన తర్వాత దాక్కున్నాను." మరొక కథనంలో ఇలా గలదు. "నేను కోట లోపల గాడిద పెంకులో ప్రవేశించి తలుపు పక్కన దాక్కున్నాను. ప్రజలు లోపలికి ప్రవేశించినప్పుడు, అతను తలుపు మూసివేసి, తాళాలను ఒక మేకుకు వేలాడదీశాడు." అతను ఇలా అన్నాడు, "నేను లేచి తాళాల వైపు వెళ్ళాను. నేను వాటిని తీసుకొని తలుపు తెరిచాను." మరొక కథనం ఇలా చెబుతోంది, "స్వరాలు నిశ్శబ్దమైనప్పుడు మరియు నాకు ఇకపై ఎటువంటి కదలిక వినిపించనప్పుడు, నేను బయటకు వచ్చాను." అతను ఇలా అన్నాడు, "ద్వారపాలకుడు కోట తాళాలను ఒక చిన్న షెల్ఫ్‌లో ఉంచడం నేను చూశాను (ఇది కూడా బుఖారీ కథనం). అబూ రఫీ భవనపు పై అంతస్థులో ఉన్నప్పుడు ప్రజలు రాత్రి కూర్చుని సంభాషణలు చేసేవారు (అతను కూర్చునేవాడు). "అబూ రఫీతో మాట్లాడుతున్న వ్యక్తులు వెళ్ళిపోయారు. మరల అతను ఇలా చెప్పాడు, అక్కడ గుంపుగా కూర్చున్నారు. నేను వారిని చూస్తూనే ఉన్నాను. కొంత సమయం తరువాత అతనితో మాట్లాడుతున్న వారు వెళ్ళిపోయారు. మరియు మరొక కథనం ప్రకారం, ప్రజలు అబూ రఫీతో భోజనం చేసి రాత్రి కొంత సమయం గడిచే వరకు సంభాషణలు కొనసాగించారు, ' అర్థ రాత్రి తర్వాత వారందరూ తమ గదులకు తిరిగి వెళ్ళారు (ఇది కూడా బుఖారీ కథనం). నేను అతని వైపు వెళ్ళడం ప్రారంభించాను మరియు నేను తెరిచిన ప్రతి

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లో ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



తలుపును లోపలి నుండి మూసివేసాను. ప్రజలు నా మాట విన్నప్పటికీ, నేను అతన్ని చంపే ముందు వారు నన్ను చేరుకోలేరని నాకు నేనే చెప్పుకున్నాను. చివరికి, నేను అతనిని చేరుకున్నాను." మరొక కథనం ప్రకారం, అతను ఇలా అన్నాడు, "నేను అతని గదుల తలుపుల వైపుకు వెళ్లి బయటి నుండి వాటిని మూసివేసాను. తరువాత నేను కొన్ని మెట్లు ఎక్కి అబూ రఫీని చేరుకున్నాను." ఇది కూడా బుఖారీ కథనం. "అతను తన కుటుంబీకుల మధ్య చీకటిలో పడుకొని ఉ ండటం నేను చూశాను. అతను గదిలో ఎక్కడ ఉన్నాడో నాకు తెలియదు. నేను, 'ఓ అబూ రఫీ' అని పిలిచాను. అతను, 'ఎవరు అది?' అని అడిగాడు. నేను అతని మాటను విని అంచనా ప్రకారం అతని వైపు వెళ్ళాను. నేను ఖడ్గంతో అతనిపై దాడి చేశాను. నేను భయపడ్డాను (అతను భయపడ్డాడు) కాబట్టి నా దెబ్బ ఏమీ చేయలేదు . అతడు అరిచాడు (అతనికి దెబ్బ సరిగ్గా తగలలేదు మరియు అబూ రఫీ కేకలు వేయడం ప్రారంభించాడు). నేను గది నుండి బయలుదేరాను. తరువాత నేను కొద్దిసేపు వేచి ఉండి, అతనికి సహాయం చేయడానికి వచ్చినట్లుగా అతని వద్దకు తిరిగి వెళ్లి, అబూ రఫీ 'ఏమిటి విషయం?' అని నా గొంతు మార్చి అడిగాను. అప్పుడు అబూ రఫీ, 'మీ తల్లి నాశనం కాను, కొద్దిసేపటి క్రితం, ఒక వ్యక్తి గదిలోకి వచ్చి తన ఖడ్గంతో నాపై దాడి చేశాడు.'" అని అన్నాడు. హజ్రత్ అబ్దుల్లా బిన్ అతిక్ ఇలా అంటున్నాడు, "నేను అతని గొంతు విన్నప్పుడు, నేను అతనిని కొట్టాను, దాని వల్ల అతను రక్తంతో నిండిపోయాడు కానీ నేను అతన్ని చంపలేకపోయాను. అప్పుడు నాఖడ్గపు కొనను అతని వీపుకు చేరే వరకు అతని కడుపులోకి గుచ్చాను." మరొక కథనం అతని రెండవ దాడిని ఈ క్రింది విధంగా ప్రస్తావిస్తుంది: "అప్పుడు నేను మళ్ళీ అతనిపైకి దూసుకెళ్లి మళ్ళీ కొట్టాను కానీ ప్రయోజనం లేకపోయింది. అతను అరిచాడు, దానితో అతని కుటుంబం మేల్కొంది." అతను ఇలా అన్నాడు, "అప్పుడు నేను తిరిగి వచ్చి నా గొంతు మార్చుకుని, అరుస్తున్న వ్యక్తి వైపు వెళ్ళాను (రెండవసారి అతను వచ్చినప్పుడు, అతను తన గొంతు మార్చాడు). అతను తన వీపుపై అప్రమత్తంగా పడి ఉన్నాడని నేను చూశాను. నేను నా కత్తిని అతని కడుపుపై ఉంచి, అతని ఎముకలు విరిగిపోయే వరకు బలంగా క్రిందికి నెట్టాను. (ఇవి కూడా బుఖారీ కథనాలు). నేను అతన్ని చంపానని నాకు అర్థమైపోయింది. తరువాత తలుపులు ఒక్కొక్కటిగా తెరిచాను, నేను చివరి మెట్టు వరకు చేరుకున్నాను. నేను నా కాలును నేలపై పెట్టాను. నేలపై ఉన్నాను అని భావించాను. కాని నేను పడిపోయాను. అది చివరి మెట్టు కాదు. నిజానికి మరో రెండు మూడు మెట్లు ఉన్నాయి. కావున నేను మెట్లపై నుండి పడిపోయాను. పౌర్ణమి రాత్రివేళ నా మడమ విరిగిపోయింది. మరొక కథనములో కీళ్ళు వేరైనట్లుగా గలదు. నేను దానిని తలపాగతో చుట్టాను. ఆ తరువాత నడుస్తూ వచ్చాను. ఆపై గుమ్మం వద్ద కూర్చుండిపోయాను. అతడు చనిపోయాడనే వార్త విననంత వరకు నేను ఈ రాత్రి బయటకు వెళ్ళను అని ఆలోచిస్తూ కూర్చున్నాను. కోడి కూసేవేళ. కోళ్ళు కూసాయి. కోళ్ళు తమ వేళకు అరిచాయి. అప్పుడు మరణవార్తను ప్రకటించే వ్యక్తి కోట బురుజుపైకి చేరుకోని హిజాజ్ ప్రజల వ్యాపారి మృతి చెందాడని తెల్పుచున్నాను అని అరిచాడు. అప్పుడు నేను నా మిత్రుల వద్దకు బయలు దేరినాను. మోక్షం అని నేను అన్నాను. అల్లాహ్ అబూ రాఫిఅను చంపాడు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని హుజూర్ (స)కు తెలియజేశాము. హుజూర్ (స) నీ కాలిని చూపించుము అని నాతో అన్నారు. నేను నా కాలిని ముందుకు చాపాను. హుజూర్ (స) దానిపై తమ శుభప్రదమైన చేతిని నిమిరారు. అప్పటి నుండి నాకు ఎలాంటి బాధయే కలుగలేదు. హుజూర్ (స) చేతిని నిమిరిన తరువాత. మరొక కథనములో అబ్దుల్లాహ్ బిన్ అతీక్ రజి ఇలా తెలియజేశారు. నేను నా మిత్రుల వద్దకు కుంటుకుంటూ వచ్చాను. వెళ్ళండి!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు శుభవార్తను అందించండి. ఎందుకనగా నేను వెళ్ళలేని పరిస్థితులో ఉన్నాను. పైగా అతని మరణ వార్త ప్రకటించనంత వరకు నేను ఇక్కడే వేచి ఉంటాను. ఉదయం వేళ మరణ వార్తను తెల్పువాడు కోట బురుజును ఎక్కి అబూ రాఫిఅ మరణ వార్తను వినిపిస్తున్నాను అని తెలిపాడు. అబ్దుల్లాహ్ బిన్ అతీఖ్ రజి మరల ఇలా తెలిపారు. నేను నిలబడి నడవడానికి ప్రయత్నించాను. అప్పుడు నాకు ఎలాంటి ఇబ్బంధి కలుగలేదు. నా మిత్రులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చేరుకోవడానికి ముందే నేను నా మిత్రులను చేరుకున్నాను. మరొక కథనములో ఇలా గలదు. ముందు నుండే బాధ ఏమియు లేకుండెను. కేవలం కాలు బెనికిపోయింది అంతే. **(సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఖతల అబీ రాఫిఅ హదీస్ 4039-4040)**


ఈ సంఘటనను హజ్రత్ బారాఅ బిన్ ఆజిబ్ ద్వారా ఇమామ్ బుఖారీ వివరించారు. అబ్దుల్లా బిన్ అతిక్ రజి అబూ రఫీని స్వయంగా చంపాడని అందులో పేర్కొంది. అయితే, ఇబ్న్ ఉక్బా, ఇబ్న్ ఇషాక్, ముహమ్మద్ బిన్ ఉమర్ మరియు ఇబ్న్ సాద్ మొదలైన వారు అబ్దుల్లా బిన్ అతిక్ తో పాటు ఉన్న సహచరులందరూ కలిసి అబూ రఫీని చంపారని వివరించారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజీలు. 104-105)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి కూడా ఈ సంఘటనపై తన విశ్లేషణను సమర్పించి ఇలా వ్రాశారు:

"యూదు అధిపతుల అల్లర్లు మరియు రెచ్చగొట్టడం వల్ల హిజ్రీ 5లో ముస్లింలపై అహ్జాబ్ యుద్ధంలో ప్రమాదకరమైన ఘర్షణ జరిగింది. వారిలో, హుయై బిన్ అఖ్తాబ్ ఇప్పటికే బను ఖురైజాతో కలిసి తన జీవిత అంకానికి చేరుకున్నాడు. అయితే, అబూ రఫీ అనే మారుపేరుతో ఉన్న సల్లం బిన్ అబీ అల్-హుకైక్ ఇప్పటికీ ఖైబర్ ప్రాంతంలో మునుపటిలాగే తన అల్లర్లలో స్వేచ్ఛగా నిమగ్నమై ఉన్నాడు. బదులుగా, అహ్జాబ్ అవమానకరమైన వైఫల్యం మరియు బను ఖురైజా యొక్క భయంకరమైన ముగింపు అతని శత్రుత్వాన్ని మరింత పెంచాయి. ఘత్ఫాన్ తెగల నివాసం ఖైబర్ సమీపంలో ఉన్నందున మరియు ఖైబర్ యూదులు బను తెగలకు పొరుగువారిలా ఉన్నారు. ఈ కారణంగానే, చాలా ధనవంతుడు మరియు ప్రభావవంతమైన వ్యాపారి అయిన అబూ రఫీ, నజ్ద్‌లోని అనాగరికమైన మరియు యుద్ధోన్మాద తెగలను ముస్లింలపై రెచ్చగొట్టడం ఒక ఆచారంగా చేసుకున్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తనకున్న ద్వేషంలో, అతను కాబ్ బిన్ అష్రఫ్ లాంటివాడు. అందువల్ల, మనం ఇప్పుడు ప్రస్తావిస్తున్న ఆ కాలంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయడానికి అతను ఘత్ఫానీ ప్రజలకు చాలా ముఖ్యమైన ఆర్థిక సహాయం అందించాడు. (అతను వారికి పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చాడు.) ఇంకా, అబూ రఫీ పర్యవేక్షణలో గందరగోళం సృష్టిస్తున్న ఖైబర్ యూదులు, షాబాన్ నెలలో బను సాద్ ముస్లింలపై తలెత్తిన ముప్పు వెనుక ఉన్నారని చరిత్ర ద్వారా నిరూపించబడింది, దీని రక్షణ కోసం హజ్రత్ అలీ రజి నాయకత్వంలో మదీనా నుండి సైన్యాన్ని పంపారు."అయితే, అబూ రఫీ అంతటితో ఆగిపోలేదు, మరియు అతని శత్రుత్వం ముస్లింల రక్తం దాహాన్ని కోరింది. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని కంటిలో ముల్లులా మారాడు. అందువల్ల, చివరికి, అతను ఉపయోగించిన పథకం ఏమిటంటే, అహ్జాబ్ యుద్ధం మాదిరిగానే, అతను మళ్ళీ ఘత్ఫాన్ తెగలు మరియు ఇతర తెగలలో పర్యటించడం ప్రారంభించాడు మరియు ముస్లింలను నాశనం చేయడానికి ఒక గొప్ప సైన్యాన్ని సేకరించడం ప్రారంభించాడు. "అహ్జాబ్ యుద్ధం తర్వాత, అతను వారిపై దాడి చేయడానికి మరొక సైన్యాన్ని సేకరించడం ప్రారంభించాడు.

పరిస్థితి ఈ స్థాయికి చేరుకున్నప్పుడు మరియు అహ్జాబ్ దృశ్యాలు మళ్ళీ ముస్లింల కళ్ళ ముందు కనిపించడం ప్రారంభించినప్పుడు, ఖజ్రాజ్ తెగకు చెందిన కొంతమంది అన్సార్‌లు దైవ ప్రవక్త (స) ముందు హాజరై, 'ఇప్పుడు, ఈ గందరగోళానికి పరిష్కారం ఈ అశాంతి యొక్క సూత్రధారిని అంతం చేయడం తప్ప మరొకటి కాదు అని విన్నవించుకున్నారు. ' (అంటే, అబూ రఫీని చంపడం.) భూమి అంతటా సామూహిక రక్తపాతం కంటే అల్లరి చేసే వ్యక్తిని మరియు దేశద్రోహిని నిర్మూలించడం ఉత్తమం అనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుని, దైవ ప్రవక్త (స) ఈ సహచరులకు అనుమతి ఇచ్చారు. హుజూర్ (స) 'అబ్దుల్లా బిన్ 'అతిక్ అన్సారీ రజి' నాయకత్వంలో ఖజ్రాజ్ నుండి నలుగురు సహచరులను అబూ రఫీ వైపు పంపారు. అయితే, వారిని పంపేటప్పుడు, వారు ఇలా నొక్కి చెప్పారు, 'ఇదిగో చూడండిబీఏ స్త్రీని లేదా బిడ్డను అస్సలు చంపవద్దు.' (వారు ఈ విషయాన్ని మళ్ళీ చెప్పారు. అయితే పైన పేర్కొన్న స్త్రీని ఎలా చంపారు?) కాబట్టి, హి॥ 6వ సం॥ రంజాన్ నెలలో, ఈ బృందం చాలా నైపుణ్యంగా తన లక్ష్యాన్ని పూర్తి చేసిన తర్వాత బయలుదేరి తిరిగి వచ్చింది. ఈ విధంగా, ఈ విపత్తు మేఘాలు మదీనా ఆకాశం నుండి చెదరగొట్టబడ్డాయి. బుఖారీలో ప్రస్తావించబడిన ఈ కథనం యొక్క వివరాలను అత్యంత ప్రామాణికమైన విషయంగా నమోదు చేశారు"


J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

(నేను ఇప్పటికే చెప్పినట్లుగా. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ తనదైన రీతిలో రాశారు): "'బారాఅ' బిన్ 'అజీబ్' ఇలా తెలిపాడు. ప్రవక్త తన సహచరుల బృందాన్ని యూదుడైన అబూ రఫీని చంపడానికి పంపారు, వారికి 'అబ్దుల్లా బిన్ 'అతీక్'ను అని నియమించారు. అబూ రఫీ కథ ఏమిటంటే, అతను దైవ ప్రవక్తపై తీవ్ర దుఃఖాన్ని కలిగించి, ప్రజలను దైవ ప్రవక్తకు వ్యతిరేకంగా రెచ్చగొట్టి సహాయం చేసేవాడు. 'అబ్దుల్లా బిన్ 'అతీక్ మరియు అతని సహచరులు అబూ రఫీ కోట దగ్గరకు సూర్యుడు అస్తమించినప్పుడు చేరుకున్నారు. 'అబ్దుల్లా బిన్ 'అతీక్' తన సహచరులను వదిలి కోట ద్వారం వద్దకు వెళ్లాడు. అతను తన దుప్పటిని కప్పుకుని కాలకృత్యాలు తీర్చుకుంటున్నట్లుగా కూర్చున్నాడు. ద్వారపాలకుడు కోట ప్రవేశ ద్వారం వద్దకు చేరుకున్నప్పుడు, అతను 'అబ్దుల్లా బిన్ 'అతీక్'ను పిలిచి, "మీరు కావాలనుకుంటే లోపలికి రండి, ఎందుకంటే నేను ద్వారం మూసివేయబోతున్నాను." అని అన్నాడు. ఇంకా తన దుప్పటితో కప్పబడి, 'అబ్దుల్లా బిన్' అతిక్ త్వరగా ద్వారం లోపలికి ప్రవేశించి కోటలో ఒక వైపు దాక్కున్నాడు. ద్వారపాలకుడు ద్వారం మూసివేసి, తాళాన్ని సమీపంలోని ఒక మేకుకు వేలాడదీసి వెళ్ళిపోయాడు.

ఆ తరువాత, అబ్దుల్లాహ్ బిన్ అతిక్ స్వయంగా తన కథనం ఇలా తెల్పుకున్నాడు. "మొట్టమొదట, నేను లేచి గేటు తాళం తెరిచాను, తద్వారా అవసరమైతే త్వరగా మరియు సులభంగా బయటకు వెళ్ళే అవకాశం ఉంది. ఆ సమయంలో, అబూ రఫీ తన గదిలో ఉన్నాడు, (అతను తన ఇంటి టెర్రస్ మీద, తన గదిలో ఉన్నాడు) మరియు అతని చుట్టూ చాలా మంది కూర్చుని రాత్రి సమావేశంలో ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్నారు. ఈ వ్యక్తులు చెల్లాచెదురుగా వెళ్ళిపోయినప్పుడు మరియు ఆ ప్రాంతం అంతా నిశ్శబ్దంగా మారినప్పుడు, నేను అబూ రఫీ ఇంటి మెట్లు ఎక్కాను. నేను ఒక తలుపు దగ్గరకు వచ్చినప్పుడల్లా, నేను దానిలోకి ప్రవేశించి వెనుక నుండి మూసివేస్తూ జాగ్రత్తగా ఉన్నాను. నేను అబూ రఫీ గదికి చేరుకున్నప్పుడు, అతను లాంతరు ఆర్పి నిద్రపోవడానికి సిద్ధమవుతున్నాడు. గది పూర్తిగా చీకటిగా ఉంది. నేను అబూ రఫీ పేరును పిలిచాను, దానికి అతను 'ఎవరు అక్కడ?' అని స్పందించాడు. కాబట్టి నేను ఆ అలికిడి వచ్చిన వైపుకు దూకి ఖడ్గంతో ఒకే ఒక్క మరియు శక్తివంతమైన దాడి చేసాను. అయితే, అక్కడ చాలా చీకటిగా ఉన్నందున మరియు నా గందరగోళం కారణంగా, నేను అతన్ని చంపలేక పోయాను. అబూ రఫీ అరిచాడు, దానితో నేను గది నుండి బయలుదేరాను. కొంత సమయం తర్వాత, నేను మళ్ళీ గదిలోకి ప్రవేశించాను, నా గొంతును మార్చుకొని "ఓ అబూ రఫీ, ఈ శబ్దం ఏమిటి?" అని అడిగాడు. అతను నా మారిన స్వరాన్ని గుర్తించలేకపోయాడు మరియు ఇలా అన్నాడు, "నీ తల్లి నిన్ను విడిచిపెట్టాలి. ఎవరో ఇప్పుడే నాపై కత్తితో దాడి చేశారు." ఈ స్వరం వినగానే, నేను మళ్ళీ అతని వైపు దూకి కత్తితో దాడి చేశాను. ఈసారి, నా దెబ్బ సరిగ్గా పడింది కానీ అతను ఇంకా చనిపోలేదు, అందువలన నేను అతనిపై మూడవసారి దాడి చేసి చంపాను. ఆ తరువాత, నేను ఇంటి బయటకు చేరుకోవడానికి త్వరగా తలుపులు ఒక్కొక్కటిగా తెరిచాను. అయితే, నేను మెట్లు దిగుతున్నప్పుడు, ఇంకా కొన్ని అడుగులు మిగిలి ఉన్నాయి, మరియు నేను నేలకు చేరుకున్నానని అనుకున్నాను, దాని కారణంగా నేను పడిపోయాను. అలా నా కాలు విరిగిపోయింది (మరియు మరొక కథనంలో, కాలు స్థానభ్రంశం చెందిందని ప్రస్తావించబడింది). అయితే, నేను దానిని నా తలపాగాతో కట్టి నన్ను నేను బయటకు లాగాను, కానీ అబూ రఫీ చనిపోయాడని నాకు పూర్తిగా సంతృప్తి చెందే వరకు నేను వెళ్ళనని నాలో నేను చెప్పుకున్నాను. అందువల్ల, నేను కోట దగ్గర ఒక ప్రదేశంలో దాక్కున్నాను. మరుసటి రోజు ఉదయం, కోట లోపల నుండి ఎవరో "హిజాజ్ వ్యాపారి అబూ రఫీ" "చనిపోయాడు అని ప్రకటన చేస్తుండగా విన్నాను.

ఆ తర్వాత, నేను లేచి, నెమ్మదిగా బయలు దేరాను. కానీ క్రమంగా నా సహచరులను కలిశాను. మదీనా చేరుకున్న తర్వాత, మేము అబూ రఫీ మరణం గురించి ప్రవక్తకు తెలియజేసాము. మొత్తం కథనం విన్న తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'నీ విరిగిన కాలును చాచు' అని అన్నారు. నేను నా కాలును చాచాను మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన చేస్తు, తన ఆశీర్వదించబడిన చేతిని దానిపై రుద్దారు, మరియు నాకు ఎప్పుడూ ఎటువంటి అనారోగ్యం రాలేదని నాకు అనిపించింది."

"మరొక కథనంలో ఇలా గలదు. 'అబ్దుల్లా బిన్ 'అతిక్ర' అబూ రఫీపై దాడి చేసినప్పుడు, అతని భార్య బిగ్గరగా అరవడం ప్రారంభించింది. ఆమె అరుపులు మరియు కేకలు వలన ఇతరులు అప్రమత్తమవుతారని నేను ఆందోళన చెందాను. అందువలన నేను అతని భార్యను చంపడానికి నా ఖడ్గాన్ని పైకి లేపాను. కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీలను చంపడాన్ని నిషేధించారు. కావున నేను అలా చేయకుండా ఉండిపోయాను." ఇది మళ్ళీ అదే విషయం, స్త్రీలను చంపడం నిషేధించబడినందున, అతను చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నప్పటికీ, అతను అలా చేయకుండా ఉన్నాడు.

"ఈ సమయంలో, అబూ రఫీని చంపడానికి గల కారణాలను గురించి ఇక్కడ చర్చించుకోవలసిన అవసరం మనకు లేదు. అబూ రాఫీఅ చేసిన రక్తపిపాసి చర్యలు చరిత్ర యొక్క బహిరంగ పేజీ......

ప్రాథమికంగా, ఈ క్రింది అంశాలను గుర్తుంచుకోవాలి:

1- మొదట, ఆ కాలంలో, ముస్లింలు చాలా బలహీనమైన స్థితిలో ఉన్నారు, నలువైపుల నుండి ప్రతికూలతలతో చుట్టుముట్టబడ్డారు. అన్ని వైపుల శత్రుత్వపు అగ్ని జ్వాలలు ఎగిసిపడసాగాయి. ముస్లింలను అంతమొందించుటకు దేశం మొత్తం ఏకం చేస్తున్నట్లుగా ఉంది.

2- ఇలాంటి సున్నిత కాలంలో, అబూ రాఫీఅ ముస్లింలపై రగిలిన అగ్నికి ఆజ్యం పోస్తున్నాడు. ఇంకా, తన శక్తి, ప్రభావం మరియు సంపద ద్వారా, అతను అరేబియాలోని వివిధ తెగలను ఇస్లాంకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నాడు. అలాగే, అహ్జాబ్ యొక్క యుద్ధం మాదిరిగానే, మదీనాపై మళ్ళీ దాడిని ప్రారంభించడానికి అరేబియాలోని అనాగరిక తెగలను ఏకం చేయడానికి అతను సిద్ధమవుతున్నాడు.

3- ఆ యుగంలో, న్యాయబద్ధతను నిర్వహించగల ప్రభుత్వం అరేబియాలో లేదు. కావున ప్రతి తెగ స్వేచ్ఛగా మరియు స్వతంత్రంగా ఉండేది. అందువల్ల, స్వీయ రక్షణ కోసం ఒక వ్యూహాన్ని ఉపయోగించడం తప్ప వేరే మార్గం లేదు.

4- యూద తెగలు అప్పటికే ఇస్లాంతో యుద్ధం చేస్తున్నారు మరియు ఆ సమయంలో ముస్లింలు మరియు యూదుల మధ్య యుద్ధ పరిస్థితి ఉంది.

5-ఆ సమయంలో, పరిస్థితి ఏమిటంటే, యూదులకు వ్యతిరేకంగా బహిరంగంగా బలగాలను సమీకరించినట్లయితే, గణనీయమైన ప్రాణనష్టం మరియు సంపద నష్టం జరిగి ఉండేది. యుద్ధ అగ్ని దేశమంతటా సామూహిక విధ్వంసం రూపంలోకి మారే అవకాశం ఉంది.

"ఈ పరిస్థితులలో, సహచరులు ఏమి చేసినా అది ఖచ్చితంగా సరైనది మరియు వివేకవంతమైనది. అంతేకాకుండా, యుద్ధ స్థితిలో, ఒక జాతి జీవితం లేదా మరణం గుండా వెళుతున్నప్పుడు, ఈ రకమైన వ్యూహాలు పూర్తిగా అనుమతించబడతాయి. ఇంకా, అవసరమైన విధంగా, ప్రతి జాతి మరియు ప్రతి సమాజం అన్ని యుగాలలో ఇటువంటి వ్యూహాలను ఉపయోగించాయి. అయితే, నైతిక క్షీణత ఉన్న ఈ యుగంలో, నేరస్థుల పట్ల సానుభూతి భావోద్వేగాలు చట్టవిరుద్ధమైన స్థాయిలో పెరగడం దురదృష్టకరం. ఇది నేటికీ కనిపిస్తుంది. అణచివేత దారులు హీరోలుగా మారుతున్నారు మరియు వారి నేరాలకు వారికి విధించాల్సిన శిక్ష సాధారణ ప్రజల సానుభూతి కారణంగా రద్దు చేయబడుతుంది. అతను పొందే శిక్ష, సాధారణ ప్రజల సానుభూతిని (లేదా స్వార్థపరుల సానుభూతిని) ఆకర్షిస్తుంది మరియు అతని నేరాలను మరిచిపోతారు. అయితే, ఇస్లాం విషయానికొస్తే, అది ఇటువంటి తప్పుడు భావోద్వేగాలకు దూరంగా ఉందని మేము అంగీకరిస్తున్నాము. ఇది ఒక నేరస్థుడిని నేరస్థుడిగా సూచిస్తుంది మరియు అతని శిక్షను జాతికి మరియు సమాజానికి ఉత్తమముగా భావిస్తుంది. ఇది ఒక కుళ్ళిన బాగాన్ని శరీరం నుండి కత్తిరించాలని బోధిస్తుంది. అంతేగాకా ఒక కుళ్ళిన శరీర భాగం ఆరోగ్యకరమైన భాగాలను నాశనం చేయాలని కోరుకోదు.

ఇక శిక్ష అమలు చేయబడిన విధానంకు వచ్చినచో దీనిని గూర్చి ఇంతకు ముందే తెలియజేసినట్లుగా ఆ సమయంలో అరేబియా పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ముస్లింలు మరియు యూదుల మధ్య ఉన్న యుద్ధ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, ఉపయోగించిన పద్ధతి సమాజ శాంతికి ఉత్తమమైనది మరియు సముచితమైనది.

'అబ్దుల్లా బిన్' అతిక్ కాలు వైద్యం విషయంలో, ఈ వైద్యం వెంటనే అతీంద్రియ రీతిలో జరిగిందా లేదా నెమ్మదిగా మరియు క్రమంగా దాని సహజ వైద్యం మార్గాన్ని అనుసరించిందా అనేది బుఖారీ కథనంలో స్పష్టం చేయబడలేదు. తరువాతి సందర్భంలో, ఇది ఒక సాధారణ సంఘటనగా పరిగణించబడుతుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ యొక్క ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు, ఎందుకంటే హుజూర్ (స) దుఆల యొక్క శుభముల ద్వారా, ఆ గాయం ఎలాంటి దుష్ప్రభావాన్ని చూపలేదు మరియు ఎటువంటి ప్రతికూల ఫలితం రాలేదు. పైగా 'అబ్దుల్లా కాలు చివరికి దాని అసలు స్థానంనకు చేరుకున్నది మరియు పూర్తిగా బలంగా తయారైనది. గాయం యొక్క ప్రభావాలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. అయితే, ఈ స్వస్థత వెంటనే అతీంద్రియ రీతిలో జరిగితే, ఈ సంఘటన ఖచ్చితంగా సర్వశక్తిమంతుడైన దేవుడు ఆదేశించిన అద్భుతం అవుతుంది, ఇది అల్లాహ్ తన ప్రవక్తల దుఆలు మరియు శుభముల ఫలితంగా వెలుగుచూసినదని భావించవచ్చును.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 721-725)**

అయినప్పటికీ, ఇవి ఈ సంఘటనకు సంబంధించిన వాస్తవాలు. మిగిలిన సంఘటనలను తరువాత ప్రస్తావించుతాను. ఇన్షా-అల్లాహ్.

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.
## యుద్ధాలలో హుజూర్ (స) గారి విశిష్ట సుగుణాల ప్రదర్శన.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

**లఖద్ కాన లకుం ఫీ రసూలులిల్లాహి ఉస్‌వతున్ హసనతున్**

(అహజాబ్: 22)

అనగా నిశ్చయముగా మీ కొరకు అల్లాహ్ ప్రవక్త ఒక పావనమైన ఆదర్శ వంతుడు.

**వ ఇన్నక లఅలా ఖుల్కిన్ అజీమ్** (ఖలమ్:5)

మరియు నిశ్చయముగా నీవు అత్యున్నతమైన సుగుణాలను కల్గి యున్నావు.

శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాల ప్రత్యేకత ఏమిటనగా, వారు (స) సాధ్యమైనంత మేరకు యుద్ధాలు, ప్రతిదాడుల నుండి దూరం ఉండుటకు ప్రయత్నించే వారు. ఎల్లప్పుడు శాంతి యుత వాతవరణాన్ని నెలకొల్పుటకు ప్రయత్నించేవారు. 13 సంII మక్కా జీవితంను చూసినట్లయితే హుజూర్ (స) మరియు వారి (స) పీడిత అనుచరులు మక్కాకు చెందిన అవిశ్వాసుల చేతిలో భయంకరమైన, వర్ణణాతీతమైన బాధలను, కష్టాలను అనుభించడమే కనిపిస్తుంది. అనుచరులు ఆయా బాధలను, కష్టాలను భరించలేక హుజూర్ (స) సన్నిధికి చేరుకోని తమ బాధలను విన్నవించుకోగా, **ఇన్నీ ఉమిర్‌తు బిల్ అఫ్‌వి ఫలా తుఖాతిలూ** అనగా క్షమించుము, మన్నించుము అని నన్ను ఆదేశించడం జరిగింది. కావున మీరు కూడ పోరాటం నుండి దూరముగా ఉండుము అని హుజూర్ (స) సమాధానం ఇచ్చారు.

అయినా కూడ మక్కాకు చెందిన అవిశ్వాసుల దౌర్జన్యం హద్దు మీరి పోయింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖ్యోద్దేశం దైవ ఏకత్వంను ప్రచారం చేయడం. కావున హుజూర్ (స) గారి ప్రచార మార్గాల న్నింటిని కూడ అడ్డుకోవడం జరిగింది. అప్పుడు అల్లాహ్ తాలా హుజూర్ (స)కు ప్రస్థానం చేయుటకు అనుమతిని ఇచ్చాడు. ఆపై తన రక్షణలో, తన పర్యవేక్షణ లో, తాను తోడుగా ఉంటూ హుజూర్ (స)ను అనాడు యస్రబ్ అని పిలుబడిన నేటి మదీనా మునవ్వరకు తీసుక వచ్చాడు. తద్వారా హుజూర్ (స) అక్కడి నుండి స్వతంత్ర్యముగా దైవ ఏకత్వపు ప్రచారాన్ని కొనసాగించ వచ్చునని భావించాడు. కాని మక్కాకు చెందిన అవిశ్వాసులు గతంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవాకాంక్షను విజయవంతం కాకుండ అడ్డుకోవడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నించి నందున, ఇప్పుడు మదీనా నుండి ఆ సందేశం బయలు దేరి అరబ్ మొత్తం వ్యాపించడాన్ని ఏ విధముగా తట్టుకోగలరు.

అందుకే తమ వంతుగా ఇస్లాంను మరియు ఇస్లాం స్థాపకుడిని మదీనా నుండి పారద్రోలి శాశ్వతముగా ఈ మతాన్ని కనుమరుగు చేయాలనే ఉత్సాహంతో బాహ్యామైన మరియు ప్రాపంచికవరమైన సామాగ్రితో మదీనాపై దాడి చేయుటకు అన్ని రకాల ఏర్పాట్లు ప్రారంభించారు. అప్పుడు అల్లాహ్ తాలా పీడిత ముసల్మానులు తమను తాము కాపాడుకోవడం కోసం మరియు స్వతంత్ర్యముగా తమ మతాన్ని స్థాపించుకోవడం కోసం ఖడ్గాలకు భిన్నముగా ఖడ్గాలను ఎత్తడానికి అనుమతిని ఇచ్చాడు. నిజానికి ఆ సమయంలో ముసల్మానులకు పూర్తి స్థాయికి చెందిన యుద్ధ సామాగ్రియే లేకుండెను. అయినా కూడ అల్లాహ్ తాలా **వ ఇన్నల్లాహ అలా నస్‌రిహిం లఖదీర్**(హజ్:40) అనగా చింతించకండి! వారికి వ్యతిరేకముగా మీకు సహాయం అందించబడుతుంది అని ధైర్యాన్ని అందించాడు.

మదీనాకు ప్రస్థానం చేసి ఆనాటికి కేవలం ఒక సంవత్సర కాలమే గడిచింది. హిజ్రి 2వ సంII రమజాన్ మాసంలో మక్కాకు చెందిన అవిశ్వాసులు 1000 మంది ప్రావీణ్యం కల్గిన యుద్ధ సైనికులతో దాడి చేసింది. ఆ సమయంలో ఆ కాలంకు చెందిన యుద్ధ సామాగ్రి మొత్తం అవిశ్వాసులకు అందుబాటులో ఉన్నది. ఈ క్రమంలోనే వారి సైన్యంలో 700ల మంది ఒంటెల సైనికులు, 100 మంది గుర్రపు సైనికులు ఉన్నారు. అందరు అనగా కాలినడక సైనికులు మరియు ఈ స్వారి సైనికులు అందరు కవచాన్ని ధరించి, యుద్ధ సామాగ్రి అనగా ఖడ్గాలు, విల్లులు, భర్చీలు, బాణాలు వంటి అనేకములను కల్గియున్నారు.

మరోవైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా కేవలం 310 లేదా 313 మంది అనుచరులు మాత్రమే ఉన్నారు. వారిలో అనుభవం లేని నవయువకులు కూడ ఉన్నారు. కేవలం 2 గుర్రాలు, 70 ఒంటెలు మాత్రమే ఉన్నాయి. వాటిపైనే ముసల్మానులు ఒకరి తరువాత మరొకరు ప్రయాణించేవారు. కవచాన్ని ధరించిన ముసల్మానులు 6గురు లేదా 7గురు ఉండవచ్చును. మిగిలిన వారి వద్ద యుద్ధ సామాగ్రియే సరిగా లేదు. చాలా తక్కువ స్థాయిలో, ఉండి లేనట్లుగానే ఉన్నది.

శ్రోతలారా! బదర్ యుద్ధంను గూర్చి ప్రస్తావించడం నా ఉపన్యాస శీర్షిక కాదు. కాని యౌముల్ ఫుర్ఖాన్ అని ఖుర్‌ఆన్ కరీం నామకరణం చేసిన ఈ మొదటి యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అత్యున్నతమైన సుగుణాలను గూర్చి పరిశీలించుదాము.

అన్నిటి కంటే ముందుగా హుజూర్ (స) బదర్ మైదానంలో ఏర్పాటు చేసిన ఒక శిభిరంలో కూర్చొని అల్లాహ్ తాలా ముందు వేడుకున్నటు వంటి దృశ్యాన్ని ఒక్కసారి మనం ఊహించుకుందాం. ఎంతగా ఆవేదనను వ్యక్తపరిచారనగా హుజూర్ (స) గారి దుప్పటి హుజూర్ (స) శరీరంపై నుండి క్రిందపడిపోయేది. హజ్రత్ అబూబకర్ రజి ఆ దుప్పటిని సరి చేస్తూ ఉండేవారు. చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆవేదన తీవ్రతను చూసి హజ్రత్ అబూబకర్ రజి కూడ భయపడి పోయారు. ఈ క్రమంలోనే ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! ఇకనైన చాలించండి!. అల్లాహ్ తాలా మీకు సహాయం చేస్తానని వాగ్దానం చేశారు కదా!. అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. అవును వాగ్దానం చేశాడు. కాని నేను అల్లాహ్ యొక్క సంతృప్తి కరమైన సుగుణమునకు భయపడు చున్నాను. ఎందుకనగా మనం చేసే ప్రయత్నంలోగాని, వ్యూహాలలో గాని ఏదైన పొరపాటు జరిగినచో ఎక్కడ దైవ సహాయం ఆగిపోతుందో అని భయపడు తున్నాను. అందుకే అల్లాహ్ తాలా సన్నిధిలో ఆవేధన భరితమైన దుఆలతో అభ్యర్థించుకుంటున్నాను. అదే విధముగా దేవుని సహాయం త్వరగా చేరుటకు, అతని పౌరుషం ప్రదర్శింపబడుటకు నేను ఆవేదనలతో అల్లాహ్ సన్నిధిలో ఈ విధముగా దుఆలు చేస్తున్నాను. **అల్లాహుమ్మా ఇన్నీ అన్‌షుదుక అహదక వవఅదక అల్లాహుమ్మా ఇన్ తుహ్‌లిక్ హాజిహిల్ ఇజాబత మిన్ అహ్‌లిల్ ఇస్‌లామి లా తుఉబద్ ఫిల్ అర్‌జి.** అనగా ఓమా అల్లాహ్! నీ వాగ్దానాలను పూర్తి చేయుము. ఓ మా యజమాని! ఒకవేళ ఈ ముసల్మానుల ఈ చిన్న సమాజంను ఈ రోజు ఈ మైదానంలో నాశనం అయినచో ఈ ప్రపంచంలో నిన్ను ఆరాధించేవారు ఎవ్వరు ఉండరు.

ఆ తరువాత దేవుని సహాయ సహకారాలపై పూర్తి నమ్మకంతో బయటికి వచ్చారు. ఆ తరువాత దేవుని శుభవార్తను **సయుహజముల్ జమ్‌ఉ వ యువల్లున ద్దుబుర** (ఖమర్:46) అనగా అవిశ్వాసుల ఈ సైన్యం తప్పకుండా ఓడిపోతుంది మరియు వెన్నుచూపి పారిపోతారు ను వినిపించి ఒక పిడికిలి నిండా ఇసుక మరియు కంకరలను తీసుకోని అవిశ్వాసుల సైన్యంపై విసురుతూ ఎంతో ఉత్సాహంతో ఇలా అన్నారు. **షాహతిల్ వుజూహు** అనగా శత్రువుల ముఖాలు హీనముగా మారిపోవును .

ఆం ఆ పిడికెడు ఇసుక ఒక గొప్ప అద్భుతాన్ని చూపించింది. అది ఒక తూఫాన్‌గా మారి అవిశ్వాసుల కన్నులను, ముక్కును, ముఖాలను ఇసుకతో నింపింది. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో ముస్లిం సైన్యం ఒక్కసారిగా దాడి ప్రారంభించారు. చూస్తుండగానే అవిశ్వాసుల నాయకులైన అబూజహల్, ఉత్బా, షైబా, వంటి వారు ప్రాణాలు విడిచి మట్టిలో కలిసిపోయారు. చివరికి మక్కాకు చెందిన అవిశ్వాసులు తమ 70 మంది మృతులను, 70 మంది ఖైదీలను యుద్ధ మైదానంలోనే వదిలి, మిగిలిన ఓడిపోయిన సైనికులను తీసుకోని నిస్సహాయ స్థితిలో, పరాజయంతో మక్కాకు తిరిగి పారిపోయింది.

ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక ప్రత్యేకమైన సుగుణం వెలుగులోకి వచ్చింది. అదేమనగా, అవిశ్వాసులు తమ మృతులను యుద్ధ మైదానంలోనే వదిలి తప్పించుకోని పారిపోయారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతుల అవయవాలను కోసి వారి శరీర రూపు రేఖలను మార్చడం, వారి మృతదేహాలను జంతువులకు వదిలి వేయడం వంటి ఆ నాటి యుద్ధ ఆచారంను ప్రక్కన పెట్టి, ఒక గొయ్యిని త్రవించి దానిలో అవిశ్వాసులకు చెందిన 24 మంది నాయకులను పూడ్చి పెట్టించారు. దీనినే ఖలీబే బదర్ అని కూడ అంటారు.

**(బుఖారి, కితాబుల్ ముఘాజి)**

శ్రోతలారా! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఇది ప్రప్రథమ , వైభవంతమైన విజయం. ఈ విజయం అవిశ్వాసుల వెన్నును విరిచింది. అయినా కూడ ఈ విజయంపై హుజూర్ (స) గాని, అనుచరులు గాని ఎలాంటి ఉత్సాహాన్ని జరుపుకోలేదు. కేవలం తమ దేవుడైన అల్లాహ్ నామమంను ప్రశంసిస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా తెలిపారు. అబూజహల్‌ను హంతమొందించిన తరువాత, అతనిపై చివరి దాడి చేసిన తరువాత నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని అబూజహల్ మృతి చెందిన విషయాన్ని తెలియజేశాను. అప్పుడు కూడ హుజూర్ (స) కేవలం అల్లాహు అక్బర్ అనే నినాదాలే చేశారు. ఆపై " అతడు తప్ప మరే ఆరాధ్యంలేని వాడే అల్లాహు కదా! " అని అడిగారు. అందుకు నేను ఓ దైవ

ప్రవక్తా! అవును అని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూజహల్ శవం వద్దకు చేరుకోని, ప్రక్కన నిలబడి, ముందుగా సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్‌ను ప్రశంసించి, మరల ఓ అల్లాహు శ్రతువా! అతడే నిన్ను నాశనం చేశాడు అని పలికారు. ఆ తరువాత ఇతడు ఈ సమాజానికి ఫిర్ఔన్ లాంటివాడు అని అన్నారు. "

**(ముఅజముల్ కబీర్ లిత్తిబ్రాని, సంపుటి 9, పేజి 81, బేరూత్, సేకరణ ఉస్వాయే ఇన్‌సాని కామిల్)**

శ్రోతలారా! గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ అనుచరులకు యుద్ధ మర్యాధలను, పటిష్టమైన సూచనలను అందిస్తూ ముందే ఈ విధముగా తెలిపారు.

- యుద్ధ సమయంలో వృద్ధులను, పసి పిల్లలను మరియు మహిళలను హత్య చేయకూడదు.
- రాత్రివేళ నిద్రిస్తున్న శత్రువులపై దాడి చేయకూడదు, రక్తపాతంను సృష్టించ కూడదు.
- ధార్మిక పండితులను హత్య చేయకూడదు, అన్యమతస్థుల ప్రార్థన మందిరాలకు ఎలాంటి నష్టాన్ని చేకూర్చకూడదు.
- పచ్చని పంటపొలాలను, పండ్లనిచ్చు చెట్లను కోసివేయకూడదు. ఏ ప్రాణిని కూడ నిప్పుతో కాల్చివేయకూడదు.
- శత్రువుల శవాల రూపురేఖలను మార్చకూడదు. రాబందువులు పీక్కు తినడానికి ఆయ మృతదేహాలను యుద్ధ మైదానంలో వదిలి వేయకూడదు.

సారంశమేమనగా, శత్రువుల దాడుల వలన తప్పనిసరి పరిస్థితులలో అల్లాహ్ అనుమతితో కేవలం తమను తాము కాపాడుకోవడం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖడ్గం చేతపట్ట వలసి వచ్చినప్పుడు, నిజానికి ప్రపంచీకులు యుద్ధంలో అన్ని సహజమే అని భావించే కాలంలో కూడ హుజూర్ (స) మొదటి సారిగా యుద్ధ మర్యాదలను నెలకొల్పినారు. ఈ విశిష్ట మర్యాదలతో హుజూర్ (స) యుద్ధానికి బయలుదేరినప్పుడు హుజూర్ (స) గారి నమ్మకం, విశ్వాసం పూర్తి స్థాయిలో అల్లాహుపై మాత్రమే ఉండేది.

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని యుద్ధం కోసం బయలుదేరినచో ఈ క్రింది దుఆను పఠించేవారు.

**అల్లాహుమ్మ అంత అజుదీ వ అంత నసీరీ వబిక ఉఖాతిలు**

**(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్)**

అనగా ఓ అల్లాహు! నీవే నాకు ఆధారం, నీవే నాకు సహాయకునివి, నీపై గల నమ్మకంతోనే నేను పోరాటం చేస్తున్నాను.

ఇప్పుడు ఉహద్ యుద్ధంలోని క్లిష్టపరిస్థితులలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రదర్శించిన ఉత్తమ సుగుణాలలో రెండింటిని గూర్చి ఇక్కడ నేను ప్రస్తావించాలనుకుంటున్నాను. వాటిలో ఒకటి తమ ప్రాణాలు అపాయంలో ఉన్నప్పటికి దైవం పట్ల హుజూర్ (స) చూపించిన పౌరుషంకు చెందినది. ఈ సంక్లిష్ట పరిస్థితికి కారణం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన హితోపదేశాన్ని పట్టించుకోకపోవడం మరియు రక్షణ చర్యలో భాగంగా నిర్దేశించిన ప్రాంతాన్ని ఖాళిగా వదిలి రావడం వలన గెలిచిన యుద్ధం తాత్కాలికముగా ఓటమిని చవిచూడ వలసి వచ్చింది. ఖాలిద్ బిన్ వలీద్ నేతృత్వంలో అవిశ్వాస సైనికులు పర్వతపు వెనుక భాగం నుండి ఒక్కసారిగా దాడి చేయడం వలన ముసల్మానులు చెల్లాచెదురైనారు. ఈ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత మంది అనుచరులతో ముట్టడి చేయబడ్డారు. ఆ సమయంలో హుజూర్ (స) గాయపడ్డారు. ఒక గుంతలో పడిపోయారు. హుజూర్ (స) అనుచరులు పడిపోయారు. అలా అనుచరుల మధ్యలో పడిపోవడం వలన బహుశా హుజూర్ (స) మృతి చెంది ఉంటారనే అనుమానం కూడ కల్గింది. అందువలనే అబూ సుఫ్యాన్ ఆ స్థావరం వద్ద నిలబడి గట్టిగా ఇలా అడిగాడు. ఓ ముసల్మానులారా! మీలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉన్నారా?. అందుకు హుజూర్ (స) మీలో ఎవరు కూడ సమాధానం ఇవ్వకండి అని ఆదేశించారు. మరల అతడు మీలో హజ్రత్ అబూబకర్ రజి ఉన్నాడా?, హజ్రత్ ఉమర్ రజి ఉన్నాడా? అని అడిగాడు. అప్పుడు కూడ హుజూర్ (స) ఆదేశం మేరకు అనుచరులలో ఎవరు కూడ సమాధానం ఇవ్వలేదు. అందుకు అబూసుఫ్యాన్ వీరందరు మృతి చెంది ఉంటారని భావించి గట్టిగట్టిగా **ఉఉలు హుబల్** అని నినాదించాడు. అనగా హుబుల్‌కు జై అని అర్థం. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరెందుకు సమాధానం ఇవ్వడం లేదు అని అడిగారు. అందుకు అనుచరులు ఓ దైవ ప్రవక్తా! అందుకు మేము ఏమని సమాధానం ఇవ్వాలి? అని అడిగారు. అప్పుడు హుజూర్ (స) **అల్లాహు అఅలా వ అజల్** అనగా ఉన్నతుడు, వైభవోపేతుడు కేవలం అల్లాహ్ ఒక్కడే అని నినాదించండి అని సమాధానం ఇచ్చారు. అందుకు అబూసుఫ్యాన్ **లనాల్ ఉజ్జా వలా ఉజ్జా లకుం** అనగా మాకు ఉజ్జా అనే విగ్రహం ఉన్నది, మీకు ఎలాంటి ఉజ్జా విగ్రహం లేదు అని నినాదించాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహు మౌలానా వలా మౌలా లకుం అనగా ఉజ్జా ఏమిటి? మాకు తోడుగా అల్లాహు ఉన్నాడు. మాకు సహాయంను అందిస్తున్నాడు, మీకే సహాయకుడు ఎవరు లేరు అని సమాధానం ఇచ్చారు.

**(సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వస్సియ్యరు)**

రెండవ ఘటన కూడ ఆ సందర్భములోనే సంభవించినది. అందులో కరుణామయుడైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రాణ శత్రువుల కోసం కూడ క్షమించమని, మన్నించమని దుఆలు చేశారు.

ఇంతకు ముందే తెల్పినట్లుగా ఈ యుద్ధంలో అన్యారాధుల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్రముగా గాయపడ్డారు. హుజూర్ (స) గారి తల కవచం చెంపకు గ్రుచ్చుకున్నది. ఫలితముగా హుజూర్ (స) గారి రెండు దంతాలు విరిగిపోయాయి.

ఆ దుర్ఘటన మరియు బాధ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ బాధను ఈ విధముగా వ్యక్తపరిచారు. **కైఫ యఫ్‌లహు ఖౌమున్ ఖజబూ వజ్‌హ నబియ్యిహిం బిద్దమి వహువ యద్ఊహుం ఇలా రబ్బిహిం.** అనగా తమ ప్రవక్త తమను తమ సృష్టికర్తవైపు పిలిచినందుకు వారి ముఖమును రక్త మయం చేసిన ఆ జాతి ఏ విధముగా మోక్షమును పొందగలదు. ఆ తరువాత కొంత సమయం మౌనంగా ఉన్నారు. ఆపై కరుణతో నిండిపోయి ఇలా దుఆ చేశారు. **అల్లాహుమ్మాఘ్ ఫిర్‌లిఖౌమీ ఫ ఇన్నహుం లా యఅలమూన్** అనగా ఓ నా అల్లాహ్! నీవు నా జాతి ప్రజలను క్షమించుము. ఎందుకనగా వారి మూర్ఖత్వం, అజ్ఞానం వలన ఈ తప్పిదం జరిగింది.

**(బుఖారి, కితాబుల్ అహాదీసుల్ అన్బియా)**

బదర్ మరియు ఉహద్ యుద్ధాల తరువాత మక్కాకు చెందిన అవిశ్వాసులు మరియు ముసల్మానుల మధ్య వైర్యం, శత్రుత్వం ఇంకా పెరిగిపోయింది. మరోవైపు వెలివేయబడిన యూద తెగల ప్రజలైన బనూ నజీర్ అరబ్‌లోని ఇతర తెగల వారిని ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టుతూ, మక్కాకుచెందిన ఖురైష్‌ల ఆగ్రహానికి మరింత ఆజ్యం పోశారు. ఈ క్రమంలోనే అబూసుఫ్యాన్ నాయకత్వంలో వారి సైన్యం మక్కా నుండి బయలుదేరగా, ఇతర తెగలైన ఘత్ఫాన్, బనూ అసద్ మరియు ఫజారా, అస్‌జఅ, బనూ ముర్రా వంటి తెగలు కూడ వారిలో కలిసి పోయాయి. అలా వారు మదీనాకు చేరుకునే వరకు ఈ తెగలన్నియు అరబ్ ఏకీకృత సైన్యం రూపంలో 10వేల వరకు చేరుకున్నది.

ఒక తీవ్ర వరద రూపంలో ఈ సైన్యం మదీనాపై దాడి చేయుటకు చేరుకున్నది. అంతేగాకా ఇస్లాంను ఈ ప్రపంచం నుండి తుడిచి వేయనంత వరకు తిరిగి వెళ్ళిపోమని భీష్మించుకోని కూర్చున్నారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి గారి గూడచార వ్యవస్థ కూడ చాలా పటిష్టముగా, చురుకుగా ఉండేది. కావున ఖురైష్‌ల సైన్యం మక్కా నుండి బయలు దేరడంతోనే ఆ వార్త ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరుకున్నది. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను సమావేశ పర్చి, సలహాలను కోరినారు. ఈ క్రమంలో హజ్రత్ సల్మాన్ ఫారసీ రజి గారు ఇచ్చిన సలహాను స్వీకరించడం జరిగింది. కావున అసురక్షితముగా ఉన్నటు వంటి మదీనా ప్రాంతంలో ఒక లోతైన, పొడవైన, వెడల్పయిన ఖందకాన్ని త్రవ్వాలని, తద్వారా తమను తాము రక్షించుకోవచ్చని నిర్ణయించుకున్నారు.

ఈ క్రమంలోనే ఖందకం త్రవ్వే కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఆ సమయంలో ముసల్మానులు చాలా రోజుల వరకు ఆకలి దప్పికలతో ఉన్నారు. ఇతర అనుచరులతో పాటు స్వయముగా ఇహపరలోకాల నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆకలి దప్పికలను తట్టుకోవడం కోసం తమ కడుపు రాళ్ళను కట్టుకున్నారు.

అలాంటి సంక్లిష్ట పరిస్థితులలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రదర్శించిన ఉత్తమ సుగుణాలలో నుండి కొన్నింటిని మీ ముందు ప్రస్తావించ దలిచాను.

వాటిలో ఒకటి అనుచరులు కూలీల వలే శ్రమిస్తూ ఖందకం త్రవ్వే పనిలో నిమగ్నమైపోయారు. ఆ పనిలో మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ విధులను నిర్వహించారు కాని, ఇంట్లో విశ్రాంతి తీసుకోలేదు. పైగా అనుచరులతో కలిసి త్రవ్వడం, మట్టిని ఎత్తిపోయడం వంటి పనులు కూడ చేశారు. అనుచరులు మానసికంగా ఉల్లాసంగా ఉండడం కోసం పద్యాలు కూడ పాడేవారు. ఆ క్రమంలో ఈ పధ్య పంక్తి ఒకటి చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. అదేమనగా,

అల్లాహుమ్మ ఇన్నల్ అయిష అయిషల్ ఆఖిరఅ
ఫఘ్‌ఫిరిలిల్ అన్‌సారి వల్ ముహాజిర

అనగా ఓ అల్లాహు! పరలోక జీవితమే నిజానికి శాశ్వితమైన జీవితం. కావున నీవు నీ అనుగ్రహంతో అన్సార్‌లను మరియు ముహాజిర్లను క్షమించుము.

ఇలాంటి మరికొన్ని పధ్యపు పంక్తులను పాడుతుండేవారు. ఆ క్రమంలో అనుచరులు కూడ గొంతు కలుపుతూ ఈ పధ్యాలను పాడేవారు.

మరొక సుగుణమేమనగా, సైనాధ్యాక్షులు మరియు సేనాధిపతులకు నిర్దేశాలు ఇవ్వడం. ఆ వివరణలు ఈ విధముగా ఉన్నాయి. ఖందకం త్రవ్వుచున్న సమయంలో ఒక బండరాయి వచ్చింది. దానిని అనుచరులు ఎంతగా కొట్టిన కూడ పగలలేదు. అనుచరుల ఆకాంక్ష మరియు అధినేత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే. కావున వారు హుజూర్ (స) సన్నిధికి చేరుకోని జరిగిన ఘటనను గూర్చి తెలియజేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఏదో ఒక సలహాగాని, సూచన గాని ఇచ్చి పంపించలేదు. స్వయముగా అక్కడి నుండి బయలుదేరి ఆ బండరాయి స్థలానికి చేరుకున్నారు. పెద్ద సుత్తిని తీసుకోని ఆ బండరాయిని పగల గొట్టడం ప్రారంభించారు. ఒకటి, రెండు మరియు మూడవ దెబ్బకు ఆ బండరాయి పగిలి ఇసుకరేణువుల వలే మారిపోయింది.

ఈ సుగుణవంతుడికి అల్లాహ్ పట్ల ఎంతటి విశ్వాసం, నమ్మకం ఉన్నదనగా, ఆ బండరాయిని కొట్టిన ప్రతిసారి హుజూర్ (స) అల్లాహు అక్బర్ అని గట్టిగా నినాదించారు. అనుచరులు అందుకు గల కారణమును గూర్చి అడిగి తెలుసుకోగా, హుజూర్ (స) ఇలా తెలిపారు. మొదటిసారి నేను బండరాయిని కొట్టినప్పుడు అల్లాహు తాలా దైవదృశ్యం ద్వారా నాకు సిరియా సామ్రాజ్యపు ఎరుపు రంగు భవనాలను చూపించి, వాటి తాళం చెవులను నాకు అందించాడు. రెండవసారి నేను ఆ బండరాయిని కొట్టినప్పుడు ఈరాన్ సామ్రాజ్యపు తెలుపు రంగు భవనాలను అల్లాహు తాలా నాకు చూపించి, వాటి తాళం చెవులను కూడ నాకు అందించాడు. మూడవ సారి నేను ఆ బండరాయిని కొట్టినప్పుడు వచ్చిన మెరుపులో అల్లాహ్ తాలా నాకు యమన్ సామ్రాజ్యపు భవనాలను చూపించి, వాటి తాళం చెవులను నాకు అందించాడు అని తెలిపారు. ఆపై మరల ఇలా తెలిపారు. దేవుని ప్రమాణం! యమన్ సామ్రాజ్యపు సనాఅ భవనాల ద్వారాలు ఇప్పటికి నా కన్నులకు కనిపిస్తున్నాయి. సర్వశక్తివంతుడైన, సకల ప్రశంసలకు అర్హుడైన అల్లాహు తాలా నేడు మనం బలహీన స్థితిలో ఉన్నప్పటికి కూడ అతడు మనకు ఇస్లాం భవిష్య విజయాలకు చెందిన దృశ్యాలను చూపించాడు కావున, అందుకే నేను అల్లాహు తాలా చూపించిన ప్రతి దృశ్యం తరువాత అల్లాహు అక్బర్ అని నినాదించాను అని తెలిపారు.

శ్రోతలారా! ఇది కథ కాదు, కల్పిత ఘటన కాదు. ఆయా ఘటనలకు ప్రపంచం సాక్ష్యంగా నిలిచింది. ఆ వాగ్దానాలు వాటి వాటి సమయాలలో అనగా కొన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు చివరి సమయంలో , మిగిలినవి ఖులఫాయే రాషిదీన్ (ఇస్లాం యొక్క నలుగురు ఖలీఫాల) కాలంలో పూర్తి గావించబడి, ఆయా దివ్యస్వప్నాల సత్యతకు నిదర్శముగా నిలిచాయి. నిజానికి ఆయా భవిష్య విజయాలను గూర్చిన దృశ్యాలను అల్లాహు తాలా ముస్లిం చాలా బలహీన స్థితిలో ఉన్నప్పుడే చూపించాడు.

అల్లాహు తాలా ప్రదర్శించిన అద్భుతం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుఆల ఫలితముగా ఎలాంటి యుద్ధం జరుగకుండానే, రక్తపాతం పారకుండానే 20 రోజుల కఠినమైన ఓర్పు, సహనం వలన అహ్జాబ్ యుద్ధం ముగింపుకు చేరుకున్నది. నిజానికి ఈ ముట్టడి వలన అనుచరులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఈ క్లిష్ట పరిస్థితులను దూరం చేయమని మీరు అల్లాహ్ తాలాతో దుఆ చేయండి!. మరియు ఈ పరిస్థితులలో మేము కూడ అల్లాహ్ ముందు మొరపెట్టుకొనుటకు దుఆను నేర్పించండి. అందుకు హుజూర్ (స) వారిని శాంతింప జేశారు. ఆపై ఇలా అన్నారు. మీరు అల్లాహ్ తాలాతో మీ బలహీనతలను కప్పి పుచ్చమని, మీ హృదయాలను పటిష్టముగా మార్చమని, మీ ఆందోళనలను దూరం చేయమని దుఆ చేయండి.

ఆ తరువాత హుజూర్ (స) స్వయముగా ఈ దుఆ చేశారు. **అల్లాహుమ్మ మున్‌జిలల్ కితాబి సరీఅల్ హిసాబిహ్ జిమిల్ అహ్జాబ అల్లాహుమ్మాహ్ జిమ్‌హుం వన్ సుర్‌న అలైహిం వజల్‌జిల్‌హుం.** అనగా ఓ ఖుర్‌ఆన్‌ను అవతరింపజేసిన, ప్రపంచంలో నీ ఆదేశాలను జారి చేయించిన ఓ అల్లాహ్!, లెక్కింపులో ఆలస్యం చేయమని ఓ అల్లాహ్! నీవు నీ అనుగ్రహంతో అవిశ్వాసుల సైన్యానికి ఓటమిని కల్గించుము. మాకు వారిపై ఆధిక్యతను ప్రసాదించుము. వారిని పూర్తిగా భయభ్రాంతులకు గురి చేయుము.

శ్రోతలారా! ఆ దుఆల ప్రభావంను చూడండి!. అల్లాహ్ తాలా భూమిపై మరియు ఆకాశంలో ఒక అద్భుతాన్ని సృష్టించాడు. ఫలితముగా ఆ సైన్యంలో పెద్ద వివాదం చోటు చేసుకున్నది. మరోవైపు రాత్రివేళ తీవ్రమైన తూఫాన్ ప్రారంభమైనది. అవిశ్వాసుల గుడారాలన్ని కొట్టుకపోయాయి. టెంటు వేసిన పరదాలు చినిగి పోయాయి. దేగులు పొయ్యిపై బోర్లపడి పోయాయి. తుఫాన్ వలన శత్రువుల కన్నులు, చెవులు, ముక్కులు ఇసుకతో నిండిపోయాయి. అన్నింటిని మించి చోటు చేసుకున్న విచిత్రమైన ఘటన ఏమిటనగా, అరబ్ సాంప్రదాయం ప్రకారం రాత్రి మొత్తం వెలుగుతో నిండి ఉండేలా వెలిగించిన అవిశ్వాసుల కాంగడాలు ఆరిపోయాయి. ఆ దృశ్యాలను చూసే సరికి అనుమానస్పద జాతి అయినా అవిశ్వాసుల మనస్సులో ఒకవైపు ముట్టడి వలన అప్పటికే ఆందోళనకు గురికావడమే కాకుండా మరోవైపు భయభ్రాంతులు, చెడు శకునాలు జనించసాగాయి. సైన్యాధ్యక్షుడైన అబూ సుఫ్యాన్ వెంటనే ఖురైష్‌ల నాయకులను పిలిపించి వారితో మన కష్టాలు పెరుగుతూ పోతున్నాయి. కావున ఇంకా ఇక్కడ మనం ఉండడం అంత మంచిది కాదనిపిస్తుంది అని తెలిపాడు. ఆపై వెంటనే తమ వారిని బయలుదేరుటకు ఏర్పాట్లు చేయమని ఆదేశించాడు. స్వయముగా ఒంటపైస్వారీ అయ్యాడు. కాని ఆందోళన వలన అతడికి ఒంటె కట్లు కూడ విప్పాలి అనే ఆలోచన లేకుండ పోయింది. మొత్తానికి చూస్తుండగానే 10,000ల సైనికులతో కూడిన ఆ సైన్యం యుద్ధ మైదానంను వీడి పారిపోయింది. ఉదయం వేళ వరకు మదీనా పరిసర ప్రాంతాలన్నియు అవిశ్వాసుల సైన్యపు ఆనవాళ్ళు లేకుండా ప్రశాంతంగా కనిపించసాగింది.

ఆ దృశ్యాన్ని చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని శక్తిని, వైభవాన్ని ఈ విధముగా కీర్తించారు. **లా ఇలాహా ఇల్లల్లాహు వహ్‌దహు వనసర అబ్‌దహు వ హజమల్ అహ్జాబ వహ్‌దహు** అనగా అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, అతడే తన దాసుడికి సహాయం చేశాడు. అతడు ఒక్కడే సైన్యం మొత్తాన్ని పారిపోయేలా చేశాడు. **సుబ్‌హాల్లాహి వ బిహమ్‌దిహీ సుబ్‌హానల్లాహిల్ అజీం అల్లాహుమ్మ సల్లిఅలా ముహమ్మదిన్ వ ఆలి ముహమ్మదిన్.**

శ్రోతలారా! ఇతర యుద్ధాలన్నింటిని విడిచి పెట్టి చివరి యుద్ధమైన మక్కా విజయపు యుద్ధంలో హుజూర్ (స) ప్రదర్శించిన అసాధారణమైన, అద్భుతమైన సుగుణాలలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించుతాను. వీటికి ముందు ఒక్కసారి హుదేబియా ఒప్పందం, మరియు ఖైబర్ విజయాలపై కూడ ఒకసారి తప్పకుండా దృష్టిని మరల్చి వలసి ఉంది. ఎందుకనగా హుదేబియా ఒప్పందమే చివరికి మక్కా విజయానికి కారణమైనది.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా హుదేబియా వైపు చేసిన ప్రయాణం ఏదేని యుద్ధం కోసంగాని, ప్రతీకార దాడి కోసం గాని చేసినది కాదు. అది కేవలం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు కానా ఖాబా చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నట్లుగా చూసిన ఒక కలను దైవ అభిష్టముగా భావించి హిజ్రి 6వ సం॥ జుల్ ఖాయిదా మాసంలో తమ 1400 మంది అనుచరులతో కలిసి మక్కా కోసం బయలుదేరినారు. కాని అల్లాహ్ తాలా అభిష్టం మరోకటి తలిచింది. అనగా మక్కాకు 9 మైళ్ళ దూరంలో ని హుదేబియా ప్రాంతానికి చేరుకోని హుజూర్ (స) అక్కడ బస చేశారు. ఎందుకనగా మక్కాకు చెందిన ఖురైష్‌లు ప్రదక్షణలు చేయకూడదని అడ్డుకున్నారు. నిజానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు జుల్ హులైఫా ప్రాంతం నుండే ప్రదక్షణ వస్త్రాలు ధరించారు. పైగా ప్రదక్షణలు పూర్తి చేసిన తరువాత అర్పించుటకై జంతువులను కూడ వెంట తీసుకవచ్చారు. అయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బలవంతముగా ఖడ్గపు బలంతో మక్కాలోకి ప్రవేశించాలని భావించలేదు. అందువలన మక్కా ప్రజలకు నచ్చజెప్పడం కోసం తమ అల్లుడైన హజ్రత్ ఉస్మాన్ రజిను రాయబారిగా మక్కాకు పంపించారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి తిరిగి రావడానికి ఆలస్యమైనందున, హజ్రత్ ఉస్మాన్ రజిను మక్కా వారు హతమార్చినారని పుకార్లు పుట్టించారు.

ఈ పుకార్లను వినగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ ఉన్నటువంటి అనుచరులను ఒక చెట్టు క్రింద ఏకం చేసి ఇలా అన్నారు. ఒకవేళ ఈ పుకారు నిజమైనచో మనం హజ్రత్ ఉస్మాన్ రజికు చెందిన ప్రతీకారం తీర్చుకునేంత వరకు ఇక్కడి నుండి కదలకూడదు. ఆ తరువాత హుజూర్ (స) అనుచరులతో ఇలా అన్నారు. రండి! నా చేతిపై చేయి వేసి మీలో ఎవ్వరు కూడ వెన్ను చూపరని, తమ ప్రాణాలను అర్పించాము కాని, ఎట్టి పరిస్థితులలో ఈ ప్రాంతాన్ని వీడమని ప్రతిజ్ఞ చేయండి. "

ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చెందిన అవిశ్వాసులను హెచ్చరిస్తూ ఈ క్రింది పదాలలో ఒక సందేశాన్ని పంపారు.

"మా ఉద్దేశం యుద్ధం, ప్రతీకార దాడులు కాదు. మేము కేవలం అల్లాహ్ గృహమైన కానా ఖాబాను సందర్శించుకునే లక్ష్యంతో వచ్చాము. మా లక్ష్యాన్ని ఎవరైన అడ్డుకోవడానికి ప్రయత్నించినచో, వారిని మేము ఎదురించవలసి వచ్చినా కూడ ఎదురించి తీరుతాము. కాని ఖురైష్‌లు ఈ విషయంలో కొంత కాలం కొరకు మాతో ఏదైన ఒప్పందం చేసుకున్నచో మేము ఏమి చేయము. "

ఈ క్రమంలో మక్కాకు చెందిన ఖురైష్‌లకు ప్రతినిధిగా సుహైల్ బిన్ అమర్ రజి తో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఆ ఒప్పందంలోని కొన్ని నిబంధనలు అనుచరులకు నచ్చలేదు. హజ్రత్ ఉమర్ రజి చాలా ఆందోళనకు గురైనారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహనంను పాటిస్తూ అల్లాహ్ గృహానికి ఎలాంటి అవమానం జరుగకూడదని భావిస్తూ ఇలా అన్నారు.

" నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి ఆ దేవుని ప్రమాణం! అల్లాహ్ యొక్క క్షేత్రాల పవిత్రతను కాపాడడం కోసం మక్కాకు చెందిన ఖురైష్‌లు నా నుండి ఎలాంటి ఆంక్షలు కోరినా నేను వాటిని తప్పకుండా స్వీకరిస్తాను. "

మొత్తానికి ఈ ఒప్పంద పత్రం వ్రాయడం జరిగింది. వైభవోపేతుడైన అల్లాహ్ తాలా అట్టి పత్రానికి ఎంతో గౌరవాన్ని ప్రసాదించాడు. హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసుకున్నటు వంటి సంధి బాహ్యాముగా అయిష్టముగా కనిపించినప్పటికి, అట్టి సంధి తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వస్తున్న క్రమంలో అల్లాహు తాలా ఎంతో వైభవంతమైన అధ్యాయమును అవతరింపజేశాడు. ఆ అధ్యాయము ఫతహ్ అనే నామకరణంతో పవిత్ర ఖుర్ఆన్‌లో పొందుపర్చడం జరిగింది. బిస్మిల్లా తరువాత ఆ అధ్యాయపు మొదటి సూక్తిలో ఈ సంధి ఒప్పందాన్ని స్పష్టమైన విజయముగా పేర్కొనడం జరిగింది. అనగా

**ఇన్నా ఫతహ్‌నా లక ఫత్‌హన్ ముబీనా** (ఫతహ్:2)

నిశ్చయముగా మేము నీకు స్పష్టమైన విజయాన్ని అనుగ్రహించాము.

ఆ తరువాత ఒప్పందం సమయంలో ప్రాణాలను త్యాగం చేస్తామని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై చేసిన వాగ్దానంను గూర్చి కూడ ఈ విధముగా పేర్కొనడం జరిగింది.

**ఇన్నల్లజీన యుబాయిఊనక ఇన్నమా యుబాయిఊన ల్లాహ యదుల్లాహి ఫౌఖ అయిదీహిం.** (ఫతహ్:11)

నిశ్చయముగా నీ బైఅత్ చేసిన ప్రజలు నిజానికి అల్లాహ్‌తో బైఅత్ చేసినవారు అవుతారు. వారి చేతులపై అల్లాహ్ చేయి గలదు. కావున ఈ ప్రవక్త ఎంత గొప్ప వైభవోపేతుడైన ప్రవక్తయో చూడండి. వారి చేతిని అల్లాహ్ తాలా స్వయముగా తన చేయిగా పేర్కొన్నాడు. అలా అల్లాహ్ చేతిపై బైఅత్ చేసిన ఆ అనుచరులు కూడ ఎంతటి అదృష్టవంతులో చూడండి.

కావున ఈ అధ్యాయమునకు చెందిన 19వ సూక్తిలో ఈ బైఅత్ చేసిన వారికి తన అభీష్టపు బిరుదును ఇస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా పేర్కొన్నాడు.

**లఖద్ రజియల్లాహు అనిల్ మూమినీన ఇజ్ యుబాయిఊనక తహ్‌త ష్షజరతి ఫఅలిమ మా ఫి ఖులూబిహిం ఫ అన్‌జల స్సకీనత అలైహిం వ అసాబహుం ఫత్‌హన్ ఖరీబా.**

అనగా ఒక చెట్టు క్రింద నీ బైఅత్ చేసిన విశ్వాసుల పట్ల నిశ్చయముగా అల్లాహ్ తన ప్రీతిని వ్యక్తపరిచాడు. వారి మనస్సులో ఉన్నటు వంటి ఉత్సాహం అతనికి తెలుసు. కావున అతడు వారికి మనశ్శాంతిని అనుగ్రహించాడు. మరియు వారికి అతి తొందరలో లభించునట్టి ఒక స్పష్టమైన విజయాన్ని అనుగ్రహించాడు.

ఏ విధముగానైతే ఈ అధ్యాయము ప్రారంభపు సూక్తిలో ఈ ఘట్టాన్ని స్పష్టమైన విజయముగా శుభవార్తను అందించాడు. ఈ ఘట్టమే తరువాత రోజులలో మక్కా విజయానికి పునాదిగా నిలిచింది. అంతేగాకుండా ఆయా విశ్వాసులకు వెంటనే సంతృప్తిని కల్గించుటకు మరొక విజయ శుభవార్తను అందించడం జరిగింది. అది ఎలాంటి యుద్ధం, ప్రతిదాడులు చేయకుండానే ఖైబర్ విజయం రూపంలో చేతికి అందినది.

ఇప్పుడు ఈ భవదీయుడు ఖైబర్ విజయపు ఘట్టాలను విడిచిపెడుతూ, ఆ విజయం తరువాత వెలువడిన ఒక సుగుణంను గూర్చి ప్రస్తావించి మక్కా విజయంలో వెలుగు చూసిన మరికొన్ని సుగుణాలను గూర్చి సంక్షిప్తముగా ప్రస్తావించుతాను.

హజ్రత్ అరజ్ బిన్ సారియా రజి ఇలా తెలిపారు. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ఖైబర్ యుద్ధంలో పాల్గొన్నాము. ఖైబర్ పాలకుడు చాలా కఠిన స్వభావం గలవాడు. విజయం తరువాత అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా విన్నవించుకున్నాడు. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! మా జంతువులను కోసుకోవడం, మా పండ్లు ఫలములను సేకరించడం, మా మహిళలను ఖైదిలుగా చేయడం మీకు సబేబేనా?. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని మాటలు విని ఆగ్రహానికి గురైనారు. ఆపై అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ద్వారా ఒక ప్రకటన చేయించి, ప్రజలను నమాజ్ కొరకు ఏకం చేయించారు. ఆపై అనుచరులను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు.

" మీరు ఆస్థానంపై కూర్చోని, అల్లాహ్ తాలా ఖుర్ఆన్‌లో నిషేధించిన అంశాలు తప్ప మిగిలనవన్ని నిషేదాలు కావని మీరు భావిస్తున్నారా?. శ్రద్ధగా వినండి! నేను కూడ కొన్ని ఆదేశాలు ఇచ్చాను. కొన్ని పనులు చేయకూడదని అడ్డుకున్నాను. నిజానికి అవి కూడ ఖుర్ఆన్ ఆదేశాల వంటివే.

గ్రంథం పొందిన వారి ఇళ్ళలోకి అనుమతి లేకుండా ప్రవేశించకూడదని , వారి మహిళలను కొట్టకూడదని, వారి పండ్లు, ఫలములను సేకరించకూడదని, (కాని ఒప్పందం ప్రకారం ) వారు వారికి సంబంధించిన వాటిని మీకు ఏమైన వారి ఇషానుసారంగా వాటిని సేకరించవచ్చునని అల్లాహ్ తాలా ఆదేశించాడు కాదా!." (అనగా జిజియా చెల్లింపులు)

**(అబూ దావూద్)**

హుదేబియా ఒప్పందపు ఫలములలో ఒక ఫలము ఖైబర్ విజయం. ఇది త్వరగా లభించు విజయం అనే శుభవార్తతో నెరవేరింది. ఆ తరువాత రెండు సంవత్సరాలకు హిజ్రి 8వ సం॥లో మక్కా విజయపు దృశ్యాన్ని ప్రపంచం చూసింది. ఈ విజయం కూడ మక్కాకు చెందిన ఖురైష్‌లు హుదేబియా ఒప్పందాన్ని రద్దు చేసు కుంటున్నామని చేసిన ప్రకటనకు ఫలితమే.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 10వేల మంది అనుచరుల సమూహంతో మదీనా నుండి మక్కా వైపు ప్రయాణించారు. ఇక్కడ ప్రస్తావించ వలసిన ముఖ్య విషయమేమనగా, ఇంత పెద్ద సైన్యపు ఏర్పాట్లు మరియు కదలికలను గూర్చి గోప్యముగా ఉంచడం బాహ్యాముగా చూసినచో చాలా కష్టమైన విషయం. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సంక్లిష్ట సమయంలో దుఆ లు చేస్తూ, వ్యూహాలను రచిస్తూ వచ్చారు. ఈ క్రమంలో హుజూర్ (స) ఈ విధముగా దుఆ చేశారు. **అల్లాహుమ్మా ఖుజిల్ ఉయూన వల్ అఖ్‌బార అన్ ఖురైషి.** అనగా ఓ అల్లాహ్! ఖురైష్‌లకు చెందిన గూడచారులను అడ్డుకొనుము. మా విషయాలను వారి వరకు చేరనీయకుము. ఈ క్రమంలో హుజూర్ (స) ఎంచుకున్న వ్యూహమేమనగా మదీనా నుండి మక్కాకు వెళ్ళునట్టి అన్ని మార్గాలపై కాపాల దారులను నియమించారు.

మొత్తానికి అల్లాహ్ తాలా హుజూర్ (స) దుఆలను, వ్యూహాలను ఎంతో గొప్పగా స్వీకరించాడు. ఎంతో మహత్యముగా ఈ సైన్యం ఎలాంటి సమాచారం, అలికిడి లేకుండా మక్కాకు చెందిన లోతట్టు ప్రాంతానికి చేరుకున్నది. హుజూర్ (స) సైనికులను వివిధ మట్టి దిబ్బలపైకి చేరుకోని, ప్రతి ఒక్కరు ఒక అగ్ని గుండాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలా ఆ రాత్రి వేళ 10,000ల అగ్ని గుండాలు మండుతూ మరా జ్జహరాన్ దిబ్బలపై భయకంపితులను చేయునట్టి ఒక ప్రభావ వంతమైన మంటల దృశ్యంను కనివిందు చేశాయి. (బుఖారి)

మరోవైపు అబూసుఫ్యాన్ మరియు అతని మిత్రులు రాత్రవేళ మక్కా కాపలా కోసం బయటికి రాగా, వారు ఇట్టి అసంఖ్యాకమైన వెలుగు దృశ్యాలను చూసి భయ కంపితులైనారు.

ఈ క్రమంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబూసుఫ్యాన్ కొరకు అభయాన్ని ఇస్తున్నట్లుగా ప్రకటన చేశారు. కావున హజ్రత్ అబ్బాస్ రజి అతనికి అభయాన్ని ఇచ్చారు. ఉదయం వేళ అబూసుఫ్యాన్‌ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవెళ్ళినప్పుడు హుజూర్ (స) అతనితో ఇలా అన్నారు. అబూ సుఫ్యాన్! అల్లాహ్ తప్పమరో ఆరాధ్యుడు లేడు అని నీవు సాక్ష్యాన్ని ఇచ్చే సమయం ఇంకా రాలేదా?. గతంలో ఉహద్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరమరణం పొందారనే వార్తను విని ఆనందంతో హుబుల్ విగ్రహానికి జై హో అని, ఉజ్జా విగ్రహాన్ని తమ సహాయకుడిగా ప్రకటించిన అబూసుఫ్యాన్, అప్పుడు నిర్మోహమాటంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు " మా తల్లి దండ్రులు మీ కోసం అంకితం అవుదురు గాకా!, మీరు ఎంతో మృదు స్వభావం గలవారు, మర్యాదలు తెలిసినవారు, బంధు మిత్రుల మంచి చెడులు చేసేవారు, ఒకవేళ అల్లాహ్ కాకుండా మరో ఆరాధ్యుడు ఉన్నచో అతడు తప్పకుండా మాకు సహాయం చేసేవాడు " అని సాక్ష్యాన్ని ఇచ్చాడు.

**(ఇబ్నే హష్షామ్)**

శ్రోతలారా! హజ్రత్ సులైమాన్ అలైహిస్సలాం సబా యువరాణికి దైవ ఏకత్వం మరియు విధేయతను గూర్చిన సందేశాన్ని పంపించినప్పుడు ఆమే తన ఆస్థాన మంత్రివర్గాన్ని సలహా కోరింది. పైగా ఆమే ఎంతో తెలివైనది. ఆమేకు చక్రవర్తుల ప్రవర్తన, అది కూడ విజయాన్ని సాధించిన చక్రవర్తుల వ్యవహారశైలిని గూర్చి అవగాహన కల్గియున్నది. అందుకే ఆమే పలికిన పదాలను ఖుర్ఆన్ పొందుపర్చినది.

**ఇన్నల్ ములూక ఇజా దఖలే ఖర్‌యతన్ అఫ్‌సదూహా వజఅలూ అఇజ్జద అహ్‌లిహా అజిల్లతన్ వ కజాలిక యఫ్‌అలూన్** (నమల్: 35)

గుర్తుంచుకోండి. ఒక విజయాన్ని సాధించిన చక్రవర్తి, ఓటమిని చవిచూసిన రాజ్యంలోకి ప్రవేశించినప్పుడు ఆ రాజ్యంలో అల్లరులు సృష్టించును. ఆ రాజ్యంలోని గౌరవనీయులను అవమానించెదరు. వారు అలాగే చేసేవారు.

కాని మనం ఇక్కడ చూద్దాం రండి!. మక్కాను జయించిన రోజున హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎలాంటి సుగుణాలను ప్రదర్శించారో, మక్కాకు చెందిన అన్యారాధులతో ఎలా వ్యవహరించారో చూద్దాం రండి!. ఆ అవిశ్వాసులు మక్కా జీవితంలో 13 సంవత్సరాల పాటు హుజూర్ (స) గారిని, మరియు వారి కుటుంబ సభ్యులను, వారి అనుచరులను ఎంతగా వేధించా రనగా, వాటిని గూర్చి విన్నచో మానవుని శరీరమే కంపించి పోతుంది. అంతేగాకుండా మదీనాకు ప్రస్థానం చేసి వెళ్ళిపోయిన తరువాత కూడ హుజూర్ (స) ను మరియు

వారి అనుచరులను శాంతి యుతముగా జీవించకుండా ఆటంకాలు కల్పించారు. బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో అమాయ ముసల్మానులను ఊచకోత కోయడానికి, ఇస్లాంను నామరూపాలు లేకుండా చేయడానికి పెద్ద పెద్ద సైన్యంతో దాడులు చేశారు. అంతేగాకా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగవారిని కూడ ఏకం చేసి 10వేలకు పైబడిన సైన్యాన్ని సిద్ధం చేసుకోని మదీనాపై దాడులు చేశారు. బలహీన ముసల్మానులు ఆకలి దప్పికలతో ఉంటూ మదీనా చుట్టూ ఖందకాన్ని త్రవ్వుకోని తమ రక్షణ సామాగ్రిని ఏర్పాటు చేసుకున్నారు. కానా ఖాబా ప్రదక్షణలు చేయడానికి వచ్చినప్పుడు హుదేబియా ప్రాంతంలోనే అడ్డుకోని తమ ఇష్టాను సారముగా నిబంధనలను విధిస్తూ ఒప్పందం చేయించుకోని వారిని తిరిగి మదీనాకు పంపివేశారు. ఆయా దుర్మార్గాలన్నింటని, దౌర్జన్యాలన్నింటిని దృష్టి యందు ఉంచుకోని సకల లోకాలకు కరుణామయుడైన ఆ ప్రవక్త (స) గారు ప్రదర్శించిన ఉన్నతమైన సుగుణాలను కూడ వీక్షించండి.

శాంతి, సామరస్యతలకే చక్రవర్తి అయినా హ్రజత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు మక్కాకు చెందిన ఆ దుష్టలను మా నుండి మీరు ఎలాంటి వ్యవహారాన్ని ఆశిస్తున్నారు అని అడుగగా, అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. “ మీరు ఏమి చేయాలనుకున్న చేయగలరు. కాని మీ లాంటి కరుణా స్వభావుల నుండి మేము ఎల్లప్పుడు మంచి వ్యవహారాన్నే ఆశిస్తుంటాము. అది కూడ హ్రజత్ యూసూఫ్ (అ) తన సోదరులతో వ్యవహరించిన విధానంను .” అని అన్నారు.

శ్రోతలారా! హ్రజత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ విజయం కేవలం మక్కా నగరం మరియు మక్కా వాసులకు చెందిన విజయమే కాదు. నిజానికి ఇది హుజూర్ (స) గారి సుగుణాలకు చెందిన విజయం. ఈ విజయాన్ని శత్రువులు కూడ కొనియాడారు. మొత్తానికి వారి ఆకాంక్షను మించి కరుణాప్రపూర్ణుడైన హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పట్ల కరుణతో వ్యవహరించారు. వారి దౌర్జన్యాలన్నింటిని, దుర్మార్గాలన్నింటిని వదిలి వేసి

**“ ఇజ్‌హబూ అన్‌తుము త్తులఖాఉ లా తస్‌రీబ అలైకుముల్ యౌమ యఘ్ఫిరుల్లాహు లకుం.”**

అనగా వెళ్ళండి!. మీరందరు స్వతంత్రులు. ఈ రోజు మిమ్ములను ఎవరు బంధించరు. నేను మిమ్ములను క్షమించడమే కాదు, మీ కోసం నేను అల్లాహ్ నుండి మన్ననలను కూడ కోరుకుంటున్నాను.

**(ఇబ్నే హష్షామ్)**

అంతేగాకుండా శాంతితో కూడిన అభయాన్ని గూర్చి ఈ విధముగా చాటింపు కూడ వేయించారు.

“ ఈ ఈరోజు కానా ఖాబాలోకి ప్రవేశించిన ప్రతి ఒక్కరు అభయంలో ఉంటారు. అబూసుఫ్యాన్ ఇంటిలో తల దాచుకున్న వారందరికి కూడ అభయాన్ని ఇవ్వడం జరుగుతుంది. తమ ఆయుధాలను పడవేసి తమ ఇంటి తలుపులు మూసుకోని ఇంట్లో కూర్చున్న వారికి కూడ అభయాన్ని ఇవ్వడం జరుగుతుంది. అదే విధముగా ఎబిసీనియాకు చెందిన బిలాల్ పతాకం క్రింద ఏకమైన వారికి కూడ అభయాన్ని ఇవ్వడం జరుగుతుంది.” **(హలబియ్యా)**

శ్రోతాలారా! యుద్ధాల కోణంలో ఒకవైపు అనుకోని విధముగా ఏర్పడిన యుద్ధ పరిస్థితులలో హుజూర్ (స) గారి ప్రార్థనల స్థితిని ప్రస్తావించకుండా ఉన్నచో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నత సుగుణాలను ప్రస్తావించడం అనేది పూర్తి గాని అంశంగానే చెప్పబడుతుంది.

సంక్షిప్తముగా చెప్పదలచినచో యుద్ధాల సమయంలో నెలకొన్న భయాందోళనల పరిస్థితులలో కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సామూహిక నమాజ్‌ను ఎన్నడు వీడలేదు. ఆ పరిస్థితులలో కూడ హుజూర్ (స) అనుచరులకు సామూహికముగా నమాజ్ చదివించేవారు. ఒక వర్గం వారు శత్రువుల ఎదుట రక్షణ కవచంగా నిలబడగా మరో వర్గం వారు నమాజ్‌లోని సగ భాగం తరువాత తమ నమాజ్‌ను పూర్తి చేసుకోని ఆ స్థానంలో నిలబడగా, మొదటి వర్గం వారు వచ్చి మిగిలిన నమాజ్‌లో పాల్గొని నమాజ్‌ను పూర్తి చేసేవారు. అలా రెండు వర్గాల వారు తమ నమాజ్‌ను పూర్తి చేసుకునేవారు. ఈ విధముగా హుజూర్ (స) తమ ఆదర్శప్రాయమైన ఆచరణల ద్వారా ముస్లిం సమాజానికి “మరణాన్ని తలపించు నట్టి ఆపదలు ఎదురైనా కూడ విధిగావించబడిన నమాజ్‌లకు మన్నింపు ఉండదని ” తెలియజేశారు.

కథనములో ఈ విధముగా గలదు. అహ్‌జాబ్ యుద్ధంలో శత్రువులపై గట్టి నిఘాను కేంద్రీకరించు మరియు వారి నిరంతరమైన దాడుల కారణంగా ఒకసారి జొహర్ మరియు అసర్ నమాజ్‌లు సమయంనకు అనుగుణముగా చదువలేక పోయారు. సూర్యుడు అస్తమించు సమయానికి చదివారు. ఆ సమయంలో సమయాను కూలంగా నమాజ్ చదివే అవకాశం లభించలేదని చింతించుతూ “ అల్లాహ్ వారిని నాశనం చేయును గాకా! వారు మనలను నమాజ్ చదువుకోనివ్వలేదు ” అని శపించారు. ఆ తరువాత హుజూర్ (స) అనుచరులు ఏకం చేసి, మిగిలిపోయిన నమాజ్‌లను చదివించారు. **(బుఖారి)**

ఈ రోజులలో మన ప్రియతమ నాయకులు హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కూడ అనేక యుద్ధాలను ఆధారం చేసుకోని హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర జీవిత ఘట్టాలను గూర్చి ప్రసంగించుచున్నారు. ఈ యుద్ధ క్రమంను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు.

“ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎవరితో కూడ వ్యక్తిగతమైన శత్రుత్వం ఉండేది కాదు. అనగా హుజూర్ (స) మనస్సులో వారి కోసం (అవిశ్వాసుల కోసం) ఎలాంటి వ్యక్తిగతమైన ద్వేషం ఉండేది కాదు. వారు (స) కేవలం అల్లాహ్ తాలా యొక్క ధర్మమును నామరూపాలు లేకుండా చేయాలని ప్రయత్నించిన వారికి వ్యతిరేకముగానే యుద్ధం చేశారు... పైగా ఈ క్రమంలో హుజూర్ (స) యుద్ధ విధానాలను, నిబంధనలు నిర్ధేశించారు. ఒప్పందాలకు కట్టుబడి ఉన్నారు. వాటిని పూర్తి స్థాయిలో ఆచరించారు. అంతేగాని నేటి ప్రపంచీకుల వలే కాదు. నిబంధనలు, విధానాలను అనేకముగా రూపొందిస్తుంటారు. కాని ఆచరణ మాత్రం చేయరు. నిజం చెప్పలాంటే ఇది ద్వంద వైఖరి. ”

**(జుమా ప్రసంగం, 1 డిసంబర్ 2023. మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టెలిపోర్డ్, యు.కే)**

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహు గారు ఖిలాఫత్ కంటే ముందు జల్సా సాలాన సందర్భాలలో యుద్ధాలలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నత సుగుణాలు అనే శీర్షికపై ఉపన్యసించేవారు. ఆ క్రమంలోనే ఉహద్ యుద్ధను గూర్చిన ఒక సందర్భములో ఇలా ఉపన్యసించారు.

“ దైవ ప్రవక్త (స) గారి ఏ ఒక్క యుద్ధంను పరిశీలించి చూసినా కూడ అందులో ఆం హ్రజత్ (స) గారి అసాధారణమైన ఉపకారపు సామర్ధ్యములు ఆశ్చర్యకరమైన స్థాయిలో మనకు కనిపిస్తుంటాయి. అవి ఒక సైన్యాధిపతి స్థాయిలో హుజూర్ గారి ఉనికిలో సంపూర్ణముగా కనిపిస్తుంటాయి. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రప్రథము మరియు అంతిమ స్థాయి ఒక సైన్యాధిపతి స్థాయి ఏ మాత్రం కాదు. నిజానికి వారిది ఒక సుగణవంతమైన, ఒక ఆధ్యాత్మిక నాయకత్వపు స్థాయి మాత్రమే. వారి చేతిలో అత్యున్నతమైన సుగుణాలకు చెందిన పతాకమును చేర్చడమైనది. అత్యున్నతమైన సుగుణాల పతాకమును ఎగరవేయు, ఎగరవేస్తూ ఉండునట్టి గొప్ప జిహాద్‌లో వారు నిమగ్నమై ఉన్నారు. ఎన్నడు అంతం కాని, ఒక నిరంతర కృషీశీలురు. శాంతియుత కాలంతో పాటు యుద్ధ కాలంలో కూడ అలాగే కొనసాగారు. పగలు కూడ వారు (స) ఆ పతాకమును కాపాడుతూ వచ్చారు. రాత్రి వేళ కూడ కాపాడుతూ వచ్చారు. ..... వైభవ విజేయులైన హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారికి అన్ని వేళలలో అన్ని సుగుణాల ప్రదర్శనలో అత్యున్నతమైన విజయం లభించేది. ”

**(ఖిలాఫత్‌కు ముందు జల్సా సాలాన ఉపన్యాసాలు, పేజి 334–335)**

చివరిగా అల్లాహు తాలాతో చేయునట్టి దుఆ ఏమిటనగా, నేటి ముస్లిం సంస్థలకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ పవిత్రమైన ఆదర్శాలను ఎల్లప్పుడు తమ దృష్టియందుంచుకునే భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

వ ఆఖీరుద్ధవాన అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

**హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స) ప్రవక్తల నాయకుడు.**
**ఆ మహోపకారిపై నీవు ప్రతి రోజు వందల కొలది దురూదులు పంపుము.**

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

భూమ్యాకాశముల సర్వాధిపతి హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లంను మానవజాతి మనుగడ కోసం సకల లోకాల కరుణామయుడిగా అవతరించెను. ఈ దృష్టితో చూసినచో వారి (స) పావనమైన ఉనికిలో కేవలం పరోపకార గుణము మనకు కొట్టొచ్చినట్లు కనిపించును. వారు (స) ప్రపంచము ముందు ప్రవేశ పెట్టిన జీవన సూత్రము, మానవ స్వభావ సంకేతమైన సంపూర్ణ దైవ గ్రంధము కూడ వారి ఉపకారాలలో ఒక ఉపకారముగా చెప్పుకోవచ్చును. మానవ జీవన సాఫల్యం కోసం వారు (స) ప్రపంచము ముందు ప్రవేశ పెట్టిన ధర్మ శాస్త్రములోని ప్రతి ఆదేశమును స్వయముగా వారు మనస్ఫూర్తిగా ఆచరించి చూపేవారు. ఆ ధర్మ శాస్త్రమును వారు తమ స్వరూపంలో ఒదింగుచుకొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు ఏ విధముగా ఉండేవి? అని ఒక సందర్భములో ఒక అనుచరుడు హజ్రత్ ఆయిషా రజి యల్లాహు అనుహా ను ప్రశ్నించగా, **"కాన ఖులుఖుహు ఖుర్ఆన్"** అనగా పవిత్ర ఖుర్ఆన్ వారి (స) గుణగణాలన్నింటిని ఉత్తమ లక్షణాలని పేర్కొనడంను మీరు గమనించలేదా? అని సమాధానం ఇచ్చిరి.

వారు (స) అవతరించిన ఆ అంధాకార కాలంలో నలువైపుల ఇతర ఆరాధనలతో పాటు మార్గభ్రష్టత్వం, మానవ పూజలు భగవంతుని, భక్తుల అనుసంధానమును తుంచివేసినవి. అలాంటి గాఢ అంధాకారములో స్వచ్ఛమైన దైవారాధనయే తన అవతరణ లక్ష్యముగా ప్రకటించుకొనెను. ఆ అద్వితీయ లక్ష్యయ సాధన వారు (స) నిరాటంకముగా ధన, మాన, ప్రాణ త్యాగాలు చేస్తూ దైవ సన్నిధిలో ఎంతో ఉద్వేగభరితముగా దుఆలు చేసేవారు. వారి దుఆల స్థితిని చూసిన కరుణామయుడైన అల్లాహ్ " **ల అల్లక బాఖిఉ న్నఫ్సక అల్లా యకూనూ మోమినీన్"** అని ఓదార్చెను.

అనగా "ఓ ముహమ్మద్ ! ఈ జనులు విశ్వసించడం లేదని నీవు నీ ప్రాణానికి హాని తలపెట్టుకుందువా!."

ప్రవక్తల చరిత్రలోనే ఏ ప్రవక్త కోసం అల్లాహ్ తాలా ఇలాంటి పదాలను ఉచ్చరించలేదు, ఇంతగా ఆంధోళన చెందలేదు.

సయ్యద్నా వ మౌలాన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

" అందుకే నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్ఠితో చూస్తూంటాను, ఈ అరబ్బి ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు శిఖర స్థాయి ఎంతకు అంతు చిక్కడం లేదు, మరియు వారి దైవశక్తి సామర్ధ్యముల ప్రభావంను ఏ మానవుడు కూడ అంచనా వేయలేక పోవుచున్నాడు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించ లేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచము నందు తెచ్చి స్థాపించెను. వారు దేవున్ని అనంతముగా పూజించిరి. మరియు మానవ జాతి శ్రేయస్సు కొరకు అశేషముగా తమ ప్రాణాలను అర్పించిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరి పైన, పూర్వీకులందరి పైన, చివరులందరి పైన వారికే అధిక ప్రాధాన్యతను కల్పించెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తి చేసి చూపెను. అనుగ్రహాములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి వైభవమును స్వీకరించకుండా ఏవరైన ఏ అనుగ్రహమును గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అనుగ్రహములన్నింటికి వారినే అధిపతిని చేయడమైనది. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి మాధ్యమముగా ఆ సంపధను పొందని వారు సదా దురదృష్ఠవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ మనము అంగీకరించనిచో మనము ఆ అదృష్ఠమును తిరస్కరించిన వారము అగుదుము. సర్వాంతర్యాముడైన ఆ పరమాత్ముని ఆనవాళ్ళు కూడ ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే మనము లభించినవి. మరియు దేవుని సంభాషణల, సత్యస్వప్నాల అనుగ్రహపు రేఖలను కూడ మనము ఈ గౌరవనీయులైన ప్రవక్త ద్వారనే పొందినాము. ఆ విశిష్ఠ మార్గదర్శకుడి వెలుగులు సూర్యకిరణాల వలే మనపై విరజిమ్ముచున్నాయి. ఆ వెలుగులకు భిన్నముగా నిలిచి ఉన్నంత వరకు మనము కూడ ప్రకాశించగలము."

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 118-121)**

విమర్శకులలో ఒకరైన సర్ విలియం ముయూర్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనేక చోట్ల విమర్శిస్తూనే తన పుస్తకములో ఒక చోట వాస్తవాన్ని ఈ విధముగా వ్రాసెను:

" వారి (స) విశిష్టతలలో ఔదార్యమును ప్రధానముగా చెప్పుకోవచ్చును. అతి సాధరణమైన అనుచరుల పట్ల కూడ వారు ఆ విశిష్టతను ప్రదర్శించేవారు. బిడియం, కనికరము, సహనము, దాతృత్వము, వినయం వారి విశిష్టతలలో ప్రముఖమైనవి. వాటి వలనే వారు తమ ప్రాంతములో ప్రతి ఒక్కరిని తమ విశ్వాస పాత్రులుగా మల్చుకోసాగిరి. తిరస్కరణ వారికి నచ్చని లక్షణం. ఒకవేళ ఏ నిస్సహాయునికైన సహాయం చేయలేని స్థితిలో ఉన్నచో వారు నిశబ్ధమునకే అధిక ప్రాముఖ్యనిచ్చే వారు. వారు ఏ విందు భోజనమును ఏనాడు తిరస్కరించినట్లు మనము వినలేదు. ఎంతటి సాధారణమైనను స్వీకరించేవారు. వారికి పంపిన ఏ బహుమానమును కూడ వారు తిరిగి పంపినట్లు మనము ఎక్కడా వినలేదు. అది ఎంత చిన్న బహుమానమైనను స్వీకరించేవారు. వారి వద్ద ఏకమైన ప్రతి ఒక్కరు తమను తాము ఒక ప్రత్యేక వ్యక్తిగా భావించు కొనునట్లు వ్యవహరించడం వారి అతి శ్రేష్టమైన సులక్షణం. ఒకవేళ ఎవరైన తన పనిలో విజయము సాధించినచో ఎంతో ఉత్సాహముతో వారితో కరచాలము చేసి, వారిని కౌగిలించుకొని అభినందించే వారు. విఫలం చెందిన, కష్టాలలో ఉన్నవారి పట్ల ఎంతో సానుభూతిని తెలుపేవారు. పిల్లల పట్ల కూడ ఎంతో వాత్సల్యమును చూపెవారు. విధులలో ఆడుకునే పిల్లలకు సలాం చేయడంలో ఏ విధముగాను సిగ్గుపడేవారు కాదు. కరువు సమయాలలో ఇతరులకు తమ గృహములో భోజన సదుపాయాలు కల్పించేవారు. అందరికి సౌకర్యము కల్పించుటకు అన్ని వేళల ప్రయత్నించే వారు. మృదు స్వభావం, దయాళు తత్వం ఎల్లప్పుడు వారి వ్యక్తిత్వంలో మనకు ప్రత్యేకముగా కనిపిస్తుంటాయి. ముహమ్మద్ ( సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక నమ్మకమైన మిత్రులు, వారు అబూబకర్ (ర) తో ఒక సోదరుని కన్న అధికముగా ప్రేమించెను. అలి పట్ల ఒక తండ్రి వలే కరుణను ప్రదర్శించెను. విముక్తి పొందిన బానిస జైద్‌కు తన తల్లి దండ్రులను కాదని, మక్కాలో ఆ దయాళుతత్వపు ప్రవక్తతో ఉండుటకే ప్రాధాన్యత చూపునంతగా వారి (స) పై అభిమానం కల్గినది. తన పోషకుని చేయి పట్టుకొని " నేను మిమ్ములను వదిలి ఉండలేను, మీరే నా తల్లి దండ్రులని" చెప్పుకునే స్థాయికి చేర్చినది. ఈ మిత్రుత్వ అనుబంధము జైద్ మరణం వరకు కొనసాగింది. జైద్ మరణం తరువాత అతని కుమారుడు ఉసామ పట్ల కూడ జైద్‌పై గల అభిమానం వారు ఎల్లప్పుడు ప్రేమను చూపించేవారు. ఉస్మాన్ మరియు ఉమర్‌లకు కూడ వారి (స)తో ఒక ప్రత్యేక అనుబంధము ఉండేది. హుదేబియ ప్రాంతములో బైఅత్-ఏ- రిజ్వాన్ సమయంలో తమ పట్టుబడిన అల్లుని కోసం ప్రాణాలను సైతం త్యాగం చేయుటకు వారు చేసిన ప్రతిజ్ఞ ద్వారా వారి స్వచ్ఛమైన స్నేహంనకు ఒక ఉదాహరణ లభిస్తుంది. ఇలాంటి ప్రకంపణలు లేని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమ పూర్వక సందర్భాలను ఎన్నింటినో మనము చూపించవచ్చును. ఏనాడు కూడ అసందర్భాలలో ప్రేమను ప్రదర్శించలేదు. అన్ని వేళల సందర్భాను ప్రాయముగానే ప్రేమను ప్రదర్శించినట్లు మనకు ప్రతిబింభిస్తునన్నది."

మరల వారిట్లు వ్రాసిరి: "వారు అధికారం పొందిన తరువాత కూడ తమ అధికారాన్ని సమతూల్యముగా, న్యాయబద్ధముగా ఉపయోగించిరి. ఒకవేళ వారు కోరుకున్నచో వారి వాగ్ధానములను సంతోషముతో స్వీకరించని వారిని శిక్షించుటలో ఏ మాత్రం కనికరం చూపకుండా ఉండవలసినది. అంతేగాకా వారు మక్కాపై విజయము పొందిన తరువాత వారిని ఎంతగానో హింసించి, బాధ పెట్టిన మక్కా వాసులను చిత్రహింసలకు గురి చేస్తూ వారిపై ప్రతి కారం తీర్చుకొనుచూ వారి రక్తాలను ప్రవహింప చేయవలసినది. కాని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కేవలం ఒక్కరిద్దరు దోషులను తప్ప మిగిలిన వారందరిని మనస్ఫూర్తిగా క్షమించివేసిరి. గతంలో వారు అనుభవించిన చేదు జ్ఞాపకాలన్నింటిని ఒక్కసారిగా మర్చిపోయిరి. వారిని హేళన చేసినను, అపహసించినను, దౌర్జన్యము చేసినను, వారి పట్ల క్రూరముగా ప్రవర్తించినను వారు (స) మాత్రం అందరితో సద్భావనతో వ్యవహరించిరి. మదీనాలో తిరస్కరించు వర్గం అనగా అబ్దుల్లాహ్ మరియు అతని సన్నిహితులు, సంవత్సారాల కొలది వారి (స) ప్రణాళికలలో ఆటంకములు ఏర్పర్చి, వారి అధికారమును బలహీన పర్చుటకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసినను చివరికి వారిని క్షమించివేసిరి. ఇది కూడ వారి ఘనతకు ఒక నిదర్శనం. అంతేగాకా వారి(స) ముందు తల బిరుసు తనంతో వ్యవహరించిన జాతులతో, అధికారములో ఉన్నప్పుడు తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించిన వారితోను వారు (స) ఎంతో మృదువుగా వ్యవహరించిరి."

**(సేకరణ: జుమా ప్రసంగము, 05-10-2012)**

మానవత్వం మరియు శాంతి స్థాపనకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ దైవ శక్తి సామార్థ్యములతో ప్రపంచము మొత్తమునకు ఐక్యమత్యం, సోదరభావం, ఉత్తమ ప్రవర్తనలు, ప్రేమాభిమానాలతో కూడిన పాఠమును ఎంత అద్భుతముగా బోధించిరనగా ప్రళయ కాలం వరకు ప్రతి మానవుడు ఆ బోధనలను తమపై ఉపకారముగా భావించును.

ప్రపంచ తొలినాళ్ళ నుండే మహిళలు నిస్సహాయులుగా, పీడితులుగా భావించబడుతుండిరి. అలాంటి పరిస్థితులలో ఆ మహోపకారిపై సర్వం అర్పించుదుము గాకా! వారు (స) కేవలం మహిళల హక్కులను చెల్లింపజేయడమే గాకా, తల్లి పాదాల క్రిందనే పిల్లలకు స్వర్గము గలదని హితబోధ చేసిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో మహిళల హక్కులను గూర్చి ప్రస్తావించినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ అవతరణకు ముందు మరే ఇతర దైవ గ్రంథములో కూడ అంత స్పష్టముగా ప్రస్తావించలేదు. పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము మహిళలకు గౌరవ మార్యదలను, కీర్తి ప్రతిష్టలను కల్పించలేదని ఖచ్చితముగా తెల్పగలము. నేడు ఖుర్ఆన్ కల్పించిన ఆ ఉపకారం వలనే ప్రతి మహిళ తన పూర్వికుల ఆస్థిలో నుండి భాగంను పొందుతుంది.

వారి అవతరణకు పూర్వం, వారి ప్రవక్తుత్వ మధ్య కాలంలో నిరుపేదలను, నిస్సహాయులను బానిసలుగా మార్చుకొని సంతలో పశువుల వలే వారిని అమ్మేవారు, కొనేవారు. ఆ పీడిత ప్రజల మనోభావాలకు, జీవితానికి ఎలాంటి విలువ ఉండేది కాదు. పైగా ఆ బానిసలను చిత్ర హింసలకు గురి చేస్తూ, వారిపై దౌర్జన్యమునకు పాల్పేడేవారు. అలాంటి మూర్ఖపు కాలంలో మనవత్వపు మహోపకారి అయిన మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా ఆ అన్యాయము, అధర్మమునకు వ్యతిరేకముగా పోరాడుతు "తమ బానిసకు స్వాతంత్రము నిచ్చు వ్యక్తికి అల్లాహ్ తాలా బానిస యొక్క ప్రతి అవయవయునకు బదులుగా స్వాతంత్రమునిచ్చు వ్యక్తి అవయవములను నరకాగ్ని నుండి కాపాడును." అని ఉపదేశిస్తూ సమాజంలో వారి సమానత్వం కోసం విజయవంతమైన పథకమును చేపట్టిరి. (సహీ ముస్లిం).

ఈ విధముగా వారు (స) శతాబ్ధాల తరబడి బందించిన బానిస బంధమును శాశ్వతముగా తెంచివేసిరి. నేడు పెద్ద పెద్ద కంపనీల అధికారులు, నిర్వాహకులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశమును అనుసరించినచో ఎంత భాగుండును.

మన సకల లోకాలకు దయామయుడైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరొక ఉపకారం ఏమిటనగా సోదరభావంను, సు:ఖ శాంతులతో కూడిన వాతవరణమును నెలకొల్పుటకు మీ పొరుగు వారితో స్వచ్ఛమైన, సానుభూతి గల అనుబంధమును ఎల్లప్పటికి కొనసాగించుమని మనవులందరికి ఎంతో అద్భుతమైన సందేశమును అందించెను. ఒక సందర్భమున వారు (స) ఇట్లు తెల్పిరి: పొరుగు వారి హక్కులను చెల్లించుటలో జిబ్రాయిల్ నాపై ఎంత ఒత్తిడి చేయుచున్నాడనగా కొన్ని సందర్భాలలో బహుశా పొరుగు వారికి కూడ మన ఆస్థిలో భాగం ఉన్నదా అనే సంకోచం కల్గుతుంది.

మక్కా పట్టణముపై విజయము సాధించిన తరువాత వారి (స) ముందుకు వారిని మరియు వారి అనుచర వర్గమును అతి దారుణముగా హింసించిన శత్రువులను ప్రవేశపెట్టిరి. యుద్ధ చట్టం ప్రకారం వారిని ఒక తప్పుడు రేఖను తుడిచినట్లుగా తుడిచి వేయవచ్చును. కాని మన కరుణామయుడు, దయాసాగరుడు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ శత్రువులను " లా తస్‌రీబ అలైకుముల్ యౌమ్" అని ఒక నూతన చరిత్రను సృష్టిస్తూ వారిని క్షమించివేసిరి.

అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేడు మానవులు సాంకేతిక రంగములో అభివృద్ధి సాధిస్తున్నారు. నూతన ఆవిష్కరణల వలన ప్రపంచము మొత్తము ఒక కుగ్రామముగా మారింది. ఈ వాస్తవాన్ని ఎవ్వరు కూడ తిరస్కరించలేరు. అంతేగాకుండా నేటి మానవుడు ఆధ్యాత్మికముగా, ప్రవర్తనల పరంగా, సోదరభావం, సానుభూతి పరంగా రోజు రోజుకు దిగ జారుతున్నాడనే చేదు సత్యమును కూడ ఎవ్వరు తిరస్కరించలేరు. ప్రపంచములో వర్గ పోరు, ధార్మిక పోరు లేని దేశాలు, సమాజాలు లేవు. చివరికి ఈ విద్వేశానికి, శత్రుత్వానికి కారణం ఏమిటి? అనే ప్రశ్న తలెత్తుతుంది. ఒకవేళ మనము పరిశీలన దృష్టితో చూసినచో ఒక ధర్మము వారు మరొక ధర్మ స్థాపకులను గౌరవించడం లేదు. కాని ప్రపంచ చరిత్రను చూసినచో సంపూర్ణ మార్గదర్శకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒక్కరే పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆధారముగా దేవుని వైపు నుండి అవతరించిన అవతార పురుషులందరు దేవుని సత్యవంతులైన, పరిశుద్ధులైన దాసులని, దేవుడు వారితో సంభాషించేవాడని అందుకే ఆ పావన పురుషులను కేవలం గౌరవించడమే గాకుండా స్వచ్ఛమైన మనస్సుతో వారిని దేవుని అవతారులుగా నమ్మాలని ప్రపంచము మొత్తమునకు చాటి చెప్పిరి. దేవుని అనుగ్రహమును పొందుటకు ఇదొక్కటే సరైన మార్గము. ఒకవేళ నేడు మానవులందరు మన సంపూర్ణ మానవుని బోధనలను అనుచరించడం ప్రారంభించినచో ప్రపంచము మొత్తము శాంతికి నిలయమవుతుంది. ఇన్షా అల్లాహ్.

సయద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతో వస్సలాం ఇట్లు ఉపదేశించిరి:

" నేడు ఆకాశం క్రింద కేవలం ఒకే ప్రవక్త, ఒకే గ్రంథము (మార్గదర్శనము కోసం) గలదు. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ప్రవక్తలందరిలో ఉన్నతులు, గొప్పవారు. సందేశహరులందరిలో పరిపూర్ణులు, ప్రావీణ్యులు. ప్రవక్తల నాయకుడు, మానవ జాతిలో శ్రేష్టుడు. వీరిని అనుసరించడం వలనే దేవుడు లభిస్తాడు." **(బరాహీనే అహ్మదియ్య పుట 535, అనుబంధము నకు అనుబంధము)**

మరల ఇట్లు తెల్పిరి: " ఆ సందేశహరుడే అనాగరిక మానవులను నాగరిక మానవులుగా, నాగరిక మానవుల నుండి సత్ప్రవర్తనలు గల మానవులుగా తీర్చిదిద్దిరి. అనగా నిజాయితి, సత్ప్రవర్తనల మూల కేంద్ర స్థాయికి చేర్చిరి. ఆ తరువాత సత్ప్రవర్తనలు గల మానవుల నుండి దైవాంశ సంభోధికులుగా పరివర్తింప జేసిరి. ఆ సందేశహరుని, ఆ ప్రత్యక్ష సాక్షుని అనుసరణలో వేలాది మృతులు, నాస్తికులు, బహుదైవారాధకులు, దుష్ట దుర్మార్గులు మరో జన్మను పొందిరి. "

**(తబ్లీఘ్-ఏ- రిసాలత్, సంపుటి 6, పుట 9)**

మన సందేశహరుల నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం "హజ్జతుల్ విధా" (హజ్ వీడుకోలు) సమయంలో "మన" ప్రాంతపు మైదానములో చేసిన జీవనోన్మాణమైన ప్రసంగపు ప్రతి పదం ముహమ్మదియ్య సమాజానికి, ఇస్లాం విజయానికి నాంది పలుకునవి. నేడు ప్రపంచము మొత్తము మీద కేవలం అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ముస్లిం సమాజపు ప్రాతినిథ్యంను వహిస్తూ స్వచ్ఛమైన ఖిలాఫత్ యొక్క సంపూర్ణ ఆధ్వర్యములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహోపకారాలను వ్యాపింపజేయుచున్నది.

మన ప్రియతమ నాయకులు, ప్రాణ దాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రధమైన పరోపకారాలతో ప్రభావితులై భారతదేశములో గల మైసూర్ విశ్వ విద్యాలయపు ప్రొఫేసర్ కే. ఎస్ రామ క్రిష్ణారావు తమ పుస్తకము Muhammad The Prophet of Islam లో ఈ విధముగా వ్రాసిరి.

There Is Muhammad the buisnessman.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదర్శవంతమైన వ్యాపారకర్త.

Muhammad the statesman.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప రాజ్య తంత్రజ్ఞులు.

Muhammad the orator.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప వాగ్దాటి గల వక్త.

Muhammad the reformer.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సాయుధుడు.

. Muhammad the refuge of orphans.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప ఆపన్న హస్తులు.

Muhammad the protector of slaves.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం మానవ హక్కుల పరిరక్షకులు.

Muhammad the emancipator of women.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళ హక్కుల సంరక్షకులు.

Muhammad the judge.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప న్యాయమూర్తి.

Muhammad the saint.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తల నాయకుడు.

చివరిగా అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమనగా, అతడు మనలను హజ్రత్ ముహమ్మద్-ఏ- అరబి సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను మనస్ఫూర్తిగా ఆచరించే భాగ్యమును కల్పిస్తూ, వారి ఉపకారములను ప్రపంచ నలుమూలలో వ్యాపింపజేయు భాగ్యమును ప్రసాధించుగాకా! (ఆమీన్) .

## కుటుంబ జీవనం మరియు బాధ్యతలు, హక్కులు.

### ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఉపదేశాల ధారముగా.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన బోధన మనకు ప్రతి సమస్యలో మార్గదర్శనము చేయును. మనలోని ప్రతి ఒక్కరు ఈ బోధనను ఆచరించినచో ఒక చక్కటి సమాజము ఏర్పడవచ్చును. స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ముస్లింలు ఆచరిస్తూ ఉదాహరణగా నిలిచినచో నేడు ముస్లింలపై, ముస్లింల సాంప్రధాయముపై అభ్యంతరం వ్యక్త పరుస్తున్న ముస్లిమేతర ప్రపంచము వారి ఆదర్శనమును చూసి ఇస్లాం పట్ల ప్రభావితులయ్యే వారు. పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక ఆజ్ఞలు గలవు. కాని అల్లాహ్ ఆలా వాటన్నిటిని ఒక చోట ఒక వాక్యములో ఇట్లని సమకూర్చెను. لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ **(అల్ అహ్‌జాబ్:22)**

అనగా మీ కొరకు నిశ్చయముగా అల్లాహ్ ప్రవక్తలో ఒక మంచి ఉదాహరణ గలదు. కుటుంబము నుండి సమాజ సంబంధముల వరకు గల పవిత్ర ఖుర్ఆన్ సమస్త ఆదేశములను పాటించే విధముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము వ్యాపించి యుండెను. దురదృష్టవశాత్తు అధిక ముస్లింలు అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశాన్ని కేవలం చదువుతూ, ఈ ఆదేశాన్ని గౌరవిస్తూ ఉంటారు కాని ఆచరణ విషయంలో మాత్రం వెనుకడు వేస్తున్నారు. ప్రతి విషయములో ఈ ఉదాహరణను పాటించినప్పుడే స్వచ్ఛమైన విజయము లభించును. కొన్ని సార్లు మానవుడు పెద్ద పెద్ద విషయములలో మంచి ఉదాహరణలను చూపుచుండును. కాని బాహ్య రూపంలో చిన్నగా కనిపించే కొన్ని విషయములను అప్రధానమైనవిగా భావించుచు నిర్లక్ష్యము చేయును. కాని వాటికి భిన్నముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం మనకు ఈ విషయాలను గూర్చి తమ ఉపదేశముల ద్వారా, ఉదాహరణల ద్వారా ప్రత్యేక శ్రద్ధను చూపించిరి.

మనము మన జీవితములను శాంతియుతంగా మార్చుకోదలచినచో, అల్లాహ్ తఆలా శుభములను పొందగోరినచో మన యజమాని, విధేయతార్హులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సమస్యలో మన ముందుంచిన, అనంతరం ఈ కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు వాటిని స్పష్టముగా మనకు తెలిపి, వాటిని ఆచరించాలని సూచించిన సత్ప్రవర్తనలను మనము మన జీవిత భాగములుగా చేసుకోవలసిన అవసరమున్నది.

పురుషుల వివిధ స్థాయిల వలన వారిపై గల బాధ్యతల గురించి నేనిప్పుడు కొన్ని విషయములు చెప్పదలచితిని. ఇంటి యజమానిగా కూడ పురుషుని బాధ్యత గలదు. పురుషునికి భర్తగా కూడ బాధ్యత గలదు. ఒక తండ్రిగా కూడ పురుషుని బాధ్యత గలదు. కుమారునిగా కూడ పురుషుని బాధ్యత గలదు. ప్రతి పురుషుడు ఈ బాధ్యతలను అర్థము చేసుకొని వాటిని చెల్లించుటకు ప్రయత్నించినచో ఇదే సమాజము విస్తృత స్థాయిలో శాంతిని స్థాపించుటకు, సోదరభావమును స్థాపించుటకు మూలమగును. సంతాన సంస్కరణకు ఇవే కారణమై శాంతి, మానవ హక్కులను స్థాపించు సంతానము వ్యాపించుటకు కూడ దోహదపడును. కుటుంబ సుఖః శాంతులు వీటి ద్వారనే ఏర్పడును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ యజమానిగా బాధ్యతలు చేపట్టుచూ మొట్ట మొదట దైవ ఏకత్వ స్థాపన ప్రాముఖ్యతను తన భార్యా పిల్లలపై స్పష్టము చేసి దానిని ఆచరింపజేశారు. కాని ఈ పనిని కూడ బలవంతముగా కాక ప్రేమానురాగముతో చేయించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ సంస్కర్తగా ధర్మ శాసన స్థాపన కార్యములలో నిమగ్నమై యుండి కూడ ఒక యజమానిగా తమ కుటుంబనభ్యుల హక్కులు చెల్లించారు. అదికూడ ప్రేమానురాగము, మృదుత్వము, ఆప్యాయతతో ఈ హక్కు చెల్లించారు. దైవ ఏకత్వ స్థాపన, అల్లాహ్ తఆలా ఆరాధనే మీ బాధ్యత అని వారు (స) ఒక కుటుంబ యజమానిగా వారికిఅవగాహన కల్పించి వారి హక్కులను నెరవేర్చిరి. హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఇట్లు తెలిపారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి వేళలో నఫిల్ కొరకు నిద్రలేచేవారు. వేకువజామున నమాజ్ కంటే కొంచెం ముందు నఫిల్ చదవండి, ఆరాధించండి, అల్లాహ్ తఆలా హక్కు చెల్లించండని నీళ్ల చుక్కలు చల్లి మమ్ములను లేపేవారు. **(బుఖారి కితాబుల్ వితర్, బాబ్ అయిఖజ అన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం అహలహు బిల్ వితర్, హదీస్ 997)**

మరల వారు ఇంటి పనులు ఎలా చేసేవారో, స్త్రీల పనులలో ఏ విధముగా సహాయమందించేవారో వివరించుచు హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లు తెలిపారు. వారు గృహములో ఉన్నత వరకు కుటుంబ సభ్యులకు సహాయమందించే వారు, వారికి సేవలు చేసేవారు. ఇలా వారు నమాజ్ కోసం పిలుపు వచ్చు వరకు చేసేవారు. ఆ తరువాత వారు మస్జిద్‌కు వెళ్ళేవారు. **(సహీ బుఖారి, కితాబుల్ అజాన్ బాబ్ మన్ కానా ఫీ ఆజతి అహలుహు....హదీస్ 676)**

ఈ ఆదర్శమును మనము అలవర్చుకోవలెను. మనము అనుసరించవలెను.

హజ్రత్ ఆయిషా (ర) తమ కుటుంబ పనుల వివరాలు తెలుపుచూ ఇట్లు తెల్పిరి: వారు తమ దుస్తులను తామే కుట్టుకునేవారు. బూట్లు కుట్టుకునేవారు. గృహోపకరణాలను మరమ్మతు చేసుకునేవారు. **(ఉద్ధృతుల్ ఖారి, షరహ్ సహీ బుఖారి, కితాబుల్ మవాఖీతు స్వలాతు....హదీస్ 676, సంచిక 5, పుట 298)**

ఒక సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచర వర్గంనకు భర్త యొక్క బాధ్యతలను, వారి ప్రవర్తనలను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. మంచి ప్రవర్తనలు గల వ్యక్తే విశ్వాసులలో సంపూర్ణ విశ్వాసము గల వ్యక్తి. తమ భార్యలతో సత్ప్రవర్తనతో వ్యవహరించే వ్యక్తియే మీలో మంచి సద్గుణములు గలవాడగును. **(సునన్ తిర్మజీ అబువాబు రిజా, బాబ్ మా జాఆ ఫిల్ హఖ్కి అల్ మర్అతి అలా జౌజిఆ హదీస్ 1162)**

భర్త బాధ్యతలు, భార్యలతో మంచిగా వ్యవహరించుట గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. స్త్రీల అశ్లీల పనులు తప్ప మిగతా కఠినత్వములు, దుష్ప్రవర్తనలను భరించవలెను. పురుషుడై స్త్రీతో తగువులాడుట అతి నీచమైన చర్యగా మాకు అనిపిస్తుంది. అల్లాహ్ తాలా మనలను పురుషులుగా పుట్టించినాడు. వాస్తవానికి అతడు మనలను సంపూర్ణం చేశాడు. అందుకు కృతజ్ఞత ఏమిటనగా మనము ఎంతో మృదువుగా, సున్నితముగా భార్యలతో వ్యవహరించవలెను.

ఒకసారి ఒక మిత్రుడు తనభార్య పట్ల చాలా దురుసుగా ప్రవర్తిస్తూ, కఠిన పదజాలము ఉపయోగించిన విషయమును తెలుపగా హుజూర్ అలైహిస్సలాం చాలా కోపగ్రస్తులైరి. మన జమాఅత్ సభ్యులు ఆ విధముగా ప్రవర్తించకూడదని తెల్పిరి. మరల వ్రాయి వారు ఇలా తెల్పిరి: ఆ తరువాత హుజూర్ గారు చాలా సమయం వరకు మహిళలతో ఏ విధముగా వ్యవహరించవలెను అనే అంశమును గూర్చి చర్చించిరి. మరల ఇట్లు తెల్పిరి: ఈ విషయంలో నా నడవడిక ఎలా ఉన్నదనగా ఒకసారి నేను మా ఆవిడను గట్టిగా పిలిచాను. ఆ పిలుపులో విను వారికి ఏదో కోపముతో పిలిచినట్లుగా అనిపించునట్లు భావించాను, కాని వాస్తవానికి నేను ఎలాంటి కోపముతో పిలువలేదు. అయినా కూడ నేను అలా పిలిచినందుకు ఎక్కడ దేవుడు పాపముగా భావించునో అనే ఆలోచనతో చాలా సమయం వరకు ఇస్తిగ్ఫార్ పఠించితిని. ఎంతో వినయంతో, విధేయతతో రెండు రకాల నమాజ్ సల్పినాను. కొంత మొత్తం ధర్మము చేసినాను.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 1-2, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. పురుషులు సత్యవంతులు కానిచో స్త్రీ ఎలా పుణ్యస్తురాలగును?. ఆం ముందుగా పురుషులు సత్యవంతులైనచో స్త్రీలు కూడ పుణ్యస్తురాలగును. స్త్రీకి కేవలం మాటలతో కాకుండా ఆచరణతో ఉపదేశము చేసినచో మంచి ప్రభావము ఉండును. కేవలం మాటలకే పరిమితం కాకుడదు. కేవలం కఠినంగా వ్యవహరించడమే గాకుండా తమ కర్మల ద్వారా మీరు పుణ్యాత్ములని నిరూపించుకొండి. అంతేగాకా మీరు వేసే ప్రతి అడుగు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకై వేయుచున్నారని నిరూపించండి. ఆచరణాత్మకముగా చేయు ఉపదేశము మాత్రమే ప్రభావం చూపును. మహిళలు కాకుండా మరేవరు కేవలం మాటలతో చక్కదిద్దు కొందురు. ఒకవేళ పురుషులు తమలో ఏదేని లోపమును కల్గియున్నచో అందుకు అనుక్షణం మహిళలే సాక్ష్యము. దేవునితో భయపడని వ్యక్తితో స్త్రీ ఎలా భయపడుతుంది. అలాంటి మొళ్విల ఉపదేశములు, ఇలాంటి భర్తల ఉపన్యాసాలు ఏ మాత్రం ప్రభావం చూపవు. అన్ని వేళల ఆచరణతో కూడిన హితోపదేశమే ప్రభావం చూపును. పురుషులు రాత్రి వేళలో నిద్రనుండి మేలుకొని రోదిస్తూ దుఆలు చేసినచో, స్త్రీలు ఒకటి, రెండు రోజులు చూసి ఆ తరువాత ఎదో ఒకరోజు తప్పక ప్రభావితురాలగును. స్త్రీలలో ప్రభావితమయ్యే లక్షణం అధికముగా ఉంటుంది. వారిని చక్కదిద్దుటకు పాఠశాలల అవసరం ఎంతమాత్రము లేదు. పురుషుల ఆచరణయే వారి సంస్కరణకు సరిపడును. ..... అల్లాహ్ తాలా స్త్రీ

పురుషులను ఒకే స్వభావంగా పేర్కొన్నాడు. నా భర్త ఫలానా పాపము చేస్తాడని వాదించే విధముగా తమ లోపములను పట్టుకొనుటకు స్త్రీలకు అవకాశమిచ్చుట పురుషుల తప్పిదము. తమ లోపాలను ఎత్తి చూపే అవకాశమును ఎంత మాత్రము స్త్రీలకు కల్పించరాదు. పైగా స్త్రీలు ఎంత కష్టపడి వెతికినా ఆమెకు ఎటువంటి లోపము కనిపించనిచో ఆమెకు సన్మార్గ ఆలోచన కలిగి ఆమె ధర్మమును అర్థము చేసుకొనును."

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 207-208, ముద్రణ 1985, ఇంగ్లాండ్)**

మరల పురుషులకు శ్రద్ధ కలిగించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకను ఇట్లనిరి. "పురుషుడు తమ కుటుంబమునకు నాయకుడు. అతడే దుష్ప్రభావము వేసినచో ఇంకెంతగా దుష్ప్రభావము పడునో ఆలోచించవచ్చును. పురుషుడు తమ శక్తులను సందర్భానుసారము, సముచితమైన సమయములో వినియోగించవలెను. ఉదా॥ కోపము. కాని హద్దులు దాటినచో పిచ్చితనమునకు నాంది పలుకును. కోపానికి పిచ్చి తనానికి అతి దగ్గరి సామిప్యం గలదు. అతిగా కోపిగించుకునే వ్యక్తి నుండి వివేకము గుంజుకోబడును. వ్యతిరేకునితో కూడ కోపమునకు గురై సంభాషించకూడదు."

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 208)**

కుటుంబ సభ్యుల పట్లనే గాకా శత్రువులతో కూడ ఇలా కోపముతో సంభాషించరాదు. ఇది ప్రామాణికము. ఇంట్లో భార్యా, పిల్లలను కోపగించు కోకూడదు. వ్యతిరేకి అయినను అతనితో కూడ కోపముతో, వివేకరహితముగా మాట్లాడకూడదు. శత్రువుల నిందలను ఖండిచుటకు కూడ కోపముతో అసభ్యకరమైన పదజాలముతో మాట్లాడకూడదు.

స్త్రీల హక్కులు, వారితో వ్యవహరించవలసిన తీరు గురించి ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " స్త్రీల హక్కులను ఇస్లాం రక్షించిన విధముగా మరే ధర్మము రక్షించలేదు. క్లుప్తమైన అక్షరములలో وَلَهُنَّ مِثْلُ الَّذِي عَلَيْهِنَّ (అల్ బఖరా: 229) అనగా స్త్రీలపై పురుషుల హక్కులు యున్నట్లే పురుషులపై స్త్రీల హక్కులు గలవని చెప్పెను. కొందరి పరిస్థితి ఎంత దిగాజారి ఉంటుందనగా ఆ అమయకురాల్లను వారి కాలు క్రింది చెప్పుల వలే చూస్తుంటారు, అతి నీచమైన వెట్టిచాకరిని కూడ చేయిస్తారు, దూషించుతారు, చిన్న చూపు చూస్తారు, వారికి ముసుగును ఎంత ఖచ్చితముగా పాటింప జేయిస్తారనగా వారు అందులో శ్వాస ఆడక మరణించునట్లుగా పాటింపజేయిస్తారు. భార్య భర్తల అనుబంధము ఇద్దరు స్వచ్ఛమైన మిత్రుల వలె ఉండవలెను. మానవుని గుణగణాలను గూర్చి, దేవునితో వారికి గల అనుసంధానంను గూర్చి మొదటగా సాక్ష్యమిచ్చువారు భార్యలే. ఒకవేళ వారితోనే వారి ప్రవర్తన సరిగా లేకున్నచో మరి వారు అల్లాహ్‌తో ఎలా సంధి చేసుకోగలరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: **ఖైరుకుం ఖైరుకుం లి అహలిహి** మీలో ఉత్తములు ఎవరనగా,వారి కుటుంబీకులతో సత్ప్రవర్తనతో నడుచుకునే వారే ఉత్తములు. "

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 417-418)**

ఈ ప్రామాణికమును ప్రతి పురుషుడు అలవర్చుకోవాలి.

పురుషులు తండ్రిగా గల బాధ్యతను కూడ గ్రహించవలెను. పిల్లల సంస్కరణ బాధ్యత తల్లిదని మాత్రమే భావించకూడదు. నిస్సందేహముగా కొంత వయసు వచ్చే వరకు పిల్లల సమయం తల్లి వద్దనే గడుచును. అతి బాల్యములో తల్లుల శిక్షణ కీలక పాత్ర పోషించును. కాని దీని వలన పురుషులు తమ బాధ్యతలను విస్మరించరాదు. తండ్రులు కూడ పిల్లల శిక్షణలో తమ పాత్ర పోషించవలెను. ప్రత్యేకంగా కుమారులు 7, 8 సంవత్సరముల వయసుకు చేరినప్పుడు వారిపై తండ్రులు దృష్టి సారించవలసియుండును. లేనిచో ఈ పశ్చాత్య సాంప్రదాయాలతో పిల్లలు చెడిపోయే అవకాశము ఎక్కువ గలదు. పిల్లల ప్రవర్తనలు మంచిగా యుండుటకు తండ్రులు పిల్లలను గౌరవించవలసిన అవసరము యున్నట్లే వారు పరిసరాల దుష్ప్రభావములతో ప్రభావితం కాకుండా యుండుటకు పిల్లలపై గట్టి నిఘా వుంచడం కూడ ముఖ్యమే.

పిల్లల శిక్షణ కొరకు ఆచరణీయ శ్రద్ధ వహించుచు వారి కొరకు దుఆలు చేయు వైపు కూడ దృష్టి సారించుట తండ్రుల కర్తవ్యము. ఇది కూడ ముఖ్యమే.పిల్లలో అధికముగా భిడియము ఉన్నదని, నమ్మకం లేదని, అబద్ధము లాడుచున్నారని అనేక మంది తండ్రులు వాపోవుదురు. అలాంటి పరిస్థితులలో పిల్లలకు చేరువగా ఉండమని వారితో మిత్రుల వలే నడుచుకొవలెను. వారు అలా నడుచుకోవడం ద్వారా పిల్లలో గల భిడియం దూరమవడంను మనము చూస్తుంటాము. పిల్లలకు బయటి వాతవరణం పట్ల గల భయాందోళనలను దూరం చేయుటకు తండ్రులు తమ పిల్లలతో కొంత సమయం బయటి వాతరవణంలో గడుపవలెను.

తండ్రుల మరొక బాధ్యత ఏమిటనగా వారు పిల్లలకు ధార్మిక శిక్షణను నేర్పించవలెను. పిల్లల క్రమశిక్షణ కోసం తండ్రులు ఉదాహరణగా నిలుస్తూ వారి కోసం దుఆ చేయవలెను. క్రమ శిక్షణ యొక్క రుచికరమైన ఫలములు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే లభించును. అయినా కూడ మానవుడు తన ప్రయత్నమును తాను చేయవలెను.

పిల్లలకు క్రమ శిక్షణ నిచ్చుట, వారి కోసం దుఆ చేయుటను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. "మార్గదర్శనము, నిజమైన శిక్షణ అందించుట అల్లాహ్ తఆలా పని. నిరంతరం నిఘా పెట్టుట, ఒకే పనిపై హద్దులు దాటి పట్టు బట్టుట మనమే మార్గదర్శనమునకు యజమానులమని మనము మన ఇష్టానుసారము అతన్ని ఒక మార్గముపై తీసుకొని రాగలమని భావించుచున్నట్లు సూచించును. ఇదొక రకమైన అన్యారాధనయే. మన జమాఅత్ దీని నుండి దూరముండవలెను... మేము మా పిల్లల కొరకు దుఆ చేస్తాము. సూచనప్రాయంగా సూత్రములు, విద్యా ప్రమాణాలను పాటించుతాము. ఇంత కంటే ఎక్కువ కాదు. అనంతరం అల్లాహ్ తఆలానే పూర్తిగా నమ్మెదము. ఎవరిలో సత్కార్య బీజము యున్నదో వారు తగిన సమయములో సశ్యశ్యామలమగుదురు.

**( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 5, ఎడిషన్ 1985.)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సంతానము కొరకు కొంత ధనము వుంచాలని కొందరి ప్రజల అభిప్రాయము. ధనము వుంచాలనే ఆలోచన వారికి కలుగుచున్నది. కాని సంతానము దుష్కార్యులు కాకుండా సత్కార్యులు కావలెనని కలత లేనందుకు నాకు ఆశ్చర్యము కలుగుచున్నది. ఇందుకు ఎలాంటి ఆందోళన కలుగదు. అల్లాహ్ తఆలా స్వయముగా ఇట్లనెను. وَهُوَ يَتَوَلَّى الصّٰلِحِيْنَ **(అల్ ఆరాఫ్:197)** అతడు సజ్జనులకే సంరక్షకునిగా యుండును. దుష్టుడైనచో లక్షల రూ॥ అతని కొరకు విడిచినా పాపములలో నాశనం చేసి బిచ్చగాడగును. అతని కొరకు అనివార్యమైన ఇబ్బందులు, కష్టములలో పడిపోవును.

తమ పిల్లల శిక్షణ వైపు దృష్టి సారించుము, వారి కొరకు దుఆలు చేయుమని తండ్రికి ఇస్లాం ఆదేశమిచ్చినట్లే మీపై కూడ కొన్ని బాధ్యతలు గలవని ప్లిలలకు కూడ ఆదేశించును. మీరు యవ్వన దశకు చేరినచో మీపై కూడ కొన్ని హక్కులు గలవు. వాటిని మీరు చెల్లించవలెను. బంధుత్వముల ఈ హక్కులను పరస్పరం జోడించినప్పుడే శాంతియుత సమాజము ఏర్పడును. తల్లిదండ్రుల హక్కు చెల్లించుట ఎంత పెద్ద బాధ్యతతో, దానికి ఎంత ప్రాముఖ్యత గలదో అను విషయము అందరికి తెలిసియుండవలెను. ఒక బాలుడు యవ్వనమునకు చేరుకున్నప్పుడు తల్లిదండ్రుల హక్కులు ఎలా చెల్లించాలి అని తెలుపుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను ధర్మ యుద్ధమునకు వెళ్ళదలచితినని ఒక వ్యక్తి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై వేడుకొనెను. నీ తల్లిదండ్రులు బ్రతికియున్నారా అని అతన్ని వారడిగిరి. అతడు అవునని అనెను. వారివురి సేవలు చేయుము. ఇదే నీ ధర్మయుద్ధమని బదులిచ్చిరి.

ఒక అనుచరుడు ఇట్లు తెలిపెను. మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో యుండగా బనీ సల్మాకు చెందిన ఒక వ్యక్తి వచ్చి ఇట్లు అడిగెను. ఓ అల్లాహ్ ప్రవక్త! తల్లిదండ్రులు మృతి చెందిన తరువాత వారి కొరకు నేను చేయగల పుణ్యము ఏదైనా యున్నదా. ఎందుకు లేదని వారనిరి. మీరు వారి కొరకు దుఆలు చేయగలరు. వారి కొరకు క్షమాపణ యాచించగలరు. ఇతరులతో వారు చేసిన వాగ్దానములను పూర్తి చేయగలరు. వారి బంధు మిత్రులతో వారు తమ జీవితములో యుండిన విధముగా వారితో కలిసి యుండగలరు, మంచిగా వ్యవహరించగలరు. వారి మిత్రులతో మర్యాదగా వ్యవహరించగలరు.

ఒక పురుషునిగా తమపై గల విభిన్న బాధ్యతలన్నిటిని చెల్లించుటకు ప్రయత్నించవలెను. ప్రేమానురాగ వాతావరణము ఎల్లప్పుడు నిలిచేలా తమ గృహములను ఆదర్శవంతముగా చేసుకోవలెను. ఒక పురుషుడు భర్తగా కూడ యుండును, తండ్రిగా కూడ యుండును. కుమారునిగా కూడ యుండును. కనుక ఈ విధముగా తమ బాధ్యతలను అర్థము చేసుకోవలెను. పురుషునికి ఇంకా అనేక స్థాయిలు గలవు. కాని కుటుంబ ప్రాథమిక ఐక్యత ఏర్పడుటకు ఈ మూడు స్థాయిలనే వివరించాను. తద్వారా సమాజ శాంతికి ఇది ఆధారమగును. ఈ ప్రాథమిక స్థాయిలో శాంతి ఏర్పడినప్పుడు ఇందులో విస్తృత స్థాయిలో సౌందర్యము ఏర్పాటు చేయుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

(ఆమీన్).

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 26 JUN - 03 JUL 2025, Issue No 26 - 27.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(2వ పేజి తరువాత)**

మరల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయి, సామర్థ్యత, వినయం, విధేయతను గూర్చి మరియు అల్లాహ్ తాలా వరకు చేరుటకు వారిని అభిమానించాలనే దైవాదేశమును గూర్చి తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: "ఒకవేళ అనుగ్రహం లేనిచో మోక్షం లభించదని హదీసులో పేర్కొనడం జరిగినది. కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే మోక్షం లభిస్తుంది. ఇదే అంశంను గూర్చి మరో హదీసు ద్వారా తెలియు విషయం ఏమిటనగా, హజ్రత్ ఆయిషా (ర) గారు ఈ విధముగా ఉల్లేఖించిరి.: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: అల్లాహ్ తాలా అనుగ్రహం లేనిచో ఎవరికి మోక్షం లభించదు. హుజూర్ మీకు కూడ ఇదే పరిస్థితియా? అని అడుగగా, హుజూర్ (స) తలపై చేయి పెట్టి అవును అని సమాధానం ఇచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇట్లు తెల్పిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ వాక్యము అల్లాహ్ తాలా యొక్క సంరక్షుడనే తత్వం నుండి స్వీకరించిన సంపూర్ణ భక్తికి నిదర్శనం. మేము స్వయముగా అనుభవంతో తెల్పుచున్నాము. అనేక సార్లు పరిక్షించి చేసాము. కాదు కాదు మేము ఎల్లప్పుడు గ్రహించినది ఏమనగా, వినయ, విధేయతలు అత్యున్నత ప్రామాణికానికి చేరినప్పుడు మా ఆత్మ భక్తి శ్రద్ధలలో ప్రవహించుచూ, అలా సర్వోన్నతుడు, సర్వంను అనుగ్రహించు అల్లాహ్ సన్నిదికి చేరును. అప్పుడు ఒక కాంతి వంతమైన తేజస్సు ఆకాశం నుండి క్రిందికి వచ్చును. ఆ దృశ్యం చూపరులకు ఒక కాలువ పరిశుభ్రమైన మరో కాలువలో కలుస్తున్నట్లుగా గోచరించును. కావున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వినయ, విధేయతలు ఏఏ స్థానాలలో అత్యుంన్నత ప్రామాణికమునకు చేరినట్లు గోచరించునో ఆయా స్థానాలలో అంతే ప్రామాణికముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ ఆచరణల ద్వారా చూపించిన విధముగా, వారికి దైవదూతల సహాయ, సహకారములు, ప్రకాశవంతమైన ఉషస్సు వలే అందించబడును. చివరికి వారి (స) శుభముల, అనుగ్రహముల పరిధి ఎంత విశృత స్థాయికి చేరుననగా చిరకాలం వరకు వారి (స) ఉదాహరణగా, ప్రతిచాయగా కనిపిస్తూనే ఉండును. కావున ఈ కాలంలో వర్షించుచున్న అల్లాహ్ యొక్క అనుగ్రహము, శుభములు కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలన లభించును. మరల వారు (స) ఇట్లనిరి: వాస్తవమేమనగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహ్ అలైహి వసల్లం అనుసరణలో లీనము కానంత వరకు స్వచ్ఛమైన సత్కార్యమును, దైవానుగ్రహమును పొందువారు కాజాలరు. అంతేగాకా అత్యున్నత ప్రామాణికమునకు పరిశుద్ధ ఆత్మ చేరినప్పుడు లభించే అతని బహుమానాలు, శుభములు, విజ్ఞతను, వివేకమును, సత్య స్వప్పములను కూడ పొందలేరు. ఇందుకు నిదర్శనము పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ లభించును. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. **"ఖుల్ ఇన్‌కుంతుం తుహిబ్బునల్లాహ్ ఫల్లబిఊనీ యుహ్‌బిబుకుముల్లాహు"** ( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 203-204, ఎడిషన్ 1985) ఒకవేళ నీవు అల్లాహ్ తాలా ప్రేమను పొందగోరినచో , నన్ను అనుసరించుము. అప్పుడే అల్లాహ్ ప్రేమించును.

మరల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్ఆన్‌ను అవతరించడంలోగల ఆంతర్యమును తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"గతంలో అనేక సందర్భాలలో నేను మీముందు ప్రస్తావించాను, మరల నేడు కూడ మీ ముందు ప్రస్తావించడం వృధా కాదని భావిస్తున్నాను. ఆ అంశం ఏమనగా, అల్లాహ్ ప్రపంచములో ప్రవక్తలను పంపడంలో మరియు చివరికి ప్రపంచ మార్గదర్శనం కోసం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను, పవిత్ర ఖుర్ఆన్‌ను అంతరింప జేయడంలో గల ఉద్దేశమేమిటి?. ప్రతి వ్యక్తి ఏదో ఒక లక్ష్యమును దృష్టి యందుంచుకొని పనులు కొనసాగిస్తాడు. అలాంటప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు పవిత్ర ఖుర్ఆన్‌ను ఏ ఉద్దేశం, ఏ లక్ష్యము లేకుండా అవతరింప జేసాడనడం వారిని అగౌరవ పర్చడం మరియు కించపర్చడమే అవుతుంది. ఎందుకనగా అల్లాహ్ తాలా వైపు ఒక వృధా కార్యమును సూచించడం జరుగుతుంది. వ్యర్థ విషయమవుతుంది. ఇది అల్లాహ్ వైపు సూచించడం జరుగుతుంది. కాని వాస్తవానికి అల్లాహ్ తాలా పవిత్రుడు, సర్వశ్రేష్టుడు. కావున పవిత్ర ఖుర్ఆన్‌ను అవరింపజేయడం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పంపడం ద్వారా ప్రపంచమంతటికి కరుణామయుడుగా ఆదర్శవంతుడిగా నిలుపదలెచను. ఈ విషయంను గూర్చియే అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను: **వమా అర్సల్నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్**, (అన్బియా: 108) అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ అవతరణను గూర్చి తెల్పుచూ **హుదన్ లిల్ ముత్తకీన్** (బఖ్రా: 3) అని తెలిపెను. ఇవి ఎంత గొప్ప కార్యములనగా వీటికి ప్రపంచములో మరెక్కడా ఉదాహరణలు లభించవు.

**( మల్ఫూ జాత్ సంపుటి 1, పుట 340 ఎడిషన్ 1985)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బరాహీనే అహ్మదియ్యాలో గల ఒక సువార్త వాణిని గూర్చి ఇట్లు వివరించిరి: " సల్లూ అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ సయ్యద్ వుల్దే ఆదం వ ఖాతమున్నబియ్యీన్" అనగా ముహమ్మద్ మరియు ముహమ్మద్ వంశస్థులపై దురూద్ పంపుము. ఆదము సంతానానికి నాయకుడు, ప్రవక్తలందరి కన్న శ్రేష్టుడు సల్లల్లాహు అలైహి వసల్లం. మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: అన్ని స్థానాలు, అన్ని విశేషములు, అన్ని అనుగ్రహములు కేవలం వారి (స) వలనేనని, వారిని అభిమానించడం వలనే సాధ్యమని ఈ సువార్త వాణి తెలియ జేయుచున్నది. అల్లాహ్ తాలా ఎంతో పవిత్రుడు, ఈ సృష్టికి మూల కారకుడు, గౌరవ పూజ్యులైన వీరి (స)లో ఎన్ని ఉన్నత స్థాయిలు గలవో, ఎన్ని రకాల సామిప్యములు గలవో చూడండి. వారిని ప్రేమించే వారు దేవుని ప్రేమికులగుదురు. వారి (స) కి సేవ చేసుకొను వారు ప్రపంచ నాయకుడుగా ఎదుగుతారని తెల్పుచు ఇట్లు తెల్పిరి:

అనగా నా ప్రేమికుని వలే మరే ప్రేమికుడు లేడు. సూర్యునికి, చంద్రునికి కూడ ఆ విలువ లేదు. వారి (స) లాంటి రూపు రేఖలు గల వారు ఎక్కడ ఉండ గలరు. నా ప్రేమికుడు కల్గి ఉన్న వసంతము కన్న అందమైన తోట మరెక్కడ ఉ ండును. (బరాహీనే అహ్మదియ్య రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 597-598)

దురూద్‌ను ఏ సంకల్పముతో పంపవలనో తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి:

"అల్లాహ్ తాలా తన శుభములను సంపూర్ణముగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరింపజేయాలి, సంకల్పముతో దురూద్ పంపవలెను. వారి(స)ని ప్రపంచమంతటికి శుభముల మూలారంభముగా మార్చాలి. వారి (స) గౌరవంను, పేరు ప్రతిష్టలను ఈ ప్రపంచములోనే గాకుండా పరలోకములో కూడ బహిర్గతమొనర్చాలి. కష్టాలలో ఉన్నప్పుడు ఎంతటి ఏకాగ్రతతో మనము దుఆ చేయుదుమో, అంతే ఏకాగ్రతతో ఈ దుఆను మనస్పూర్తిగా పఠించాలి. ఏదేని కష్టము సంభవించినప్పుడు మానవుడు ఆవేధనతో చేసినట్లు గానే దురూద్ షరీఫ్ పఠించుచూ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయిని గూర్చి కూడ దుఆ చేయవలెను. అంతకన్న ఎక్కువ శ్రద్ధను చూపుచూ, ఏకాగ్రతను పాటించిచూ దుఆ చేయవలెను. ఫలితముగా నాకు పుణ్యము లభించును అనే ఆలోచనలు లేకుండా నిస్వార్ధముగా, కేవలం దైవ శుభములన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలై హి వసల్లం గారిపైనే అవతరించాలని, వారి వైభవం ఉభయ లోకాలలో మెరుస్తుండాలని దుఆ చేయాలి. "

**(మక్తూబాతే అహ్మద్ సంపుటి 1, పుట 523, ఎడిషన్ 2008)**

కావున శత్రువు ఏమైనా అనుకోవచ్చును. మాపై ఏ నిందలైనా మోపవచ్చును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ మా హృదయములో ఉ న్నది. వారు ఖాతమున్నబియ్యీన్ అనే భావము అందరి కన్న ఎక్కువగా మాకే తెలియును. మాకు ఈ విజ్ఞానమునంతయు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రసాదించినారు. శత్రువు చేయు ప్రతిఒక్క దాడి, దౌర్జన్యము తరువాత పూర్వము కన్న ఎన్నో రేట్లు మనము మన విశ్వాసంలో ముందంజ వేయువారమగుదుము గాకా!. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై గతము కన్న అధికముగా దురూద్ పంపు వారమగుదుము గాకా!. తద్వారా ముస్లింలకు వారి స్థాయిని గూర్చిన సరైన భావము అర్థమగును గాకా!. మార్గ భ్రష్టులైన ఈ ముస్లింలు కూడ సన్మారత్గము పొందుదురు గాకా!. ప్రపంచములో ఇస్లాం అందమైన బోధన వ్యాపించును గాకా!. (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz